Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

ఆనంద, మంగళగిరి

విజయనందన విలాసము

చిత్రాడ, 1919

Record no. 293

Ānanda, Maṅgaḷagiri

Vijayanandana vilāsamu

Citrāḍa, 1919

Record no. 293

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

ఆనంద, మంగళగిరి.

విజయనందన విలాసము / ఇది మంగళగిరి ఆనందకవి ప్రణీతము.- 1. కూర్పు.- చిత్రాడ : రామవిలాస ముద్రాక్షరశాల, 1919.

3, 126 p. ;20 cm.

Record no. 293

Ānanda, Maṅgaḷagiri.

Vijayanandana vilāsamu / idi Maṅgaḷagiri Ānandakavi praṇītamu.- 1. kūrpu.- Citrāḍa : Rāmavilāsa Mudrākṣaraśāla, 1919.

3, 126 p. ;20 cm.

Record no. 293

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB   Date filming began:

అముద్రితాంధ్రగ్రంథసర్వస్వము,

చతుర్థగ్రంథము 4.

చెలికాని లచ్చారావు,

సంపాదకుఁడు.

విజయనందన విలాసము.

ఇది

మంగళగిరి ఆనందకవి ప్రణీతము.

మొదటికూర్పు.

శ్రీ రామవిలాస ముద్రాక్షర శాలయందు

ముద్రితము.

చిత్రాడ.

1919.

వెల రు 0—10—0.

పీఠిక.

మంగళగిరి ఆనందకవి యను నతఁడీగ్రంథమును రచించెను. ఇతఁడు నియోగి బ్రాహ్మణుఁడు. తిమ్మయామాత్యుని పుత్రుఁడు. ఆత్రేయ గోత్రుఁడు. ఈతని కాలనిర్ణయమునుగూర్చి కీర్తిశేషులైన కం. వీరేశలింగముగారు తమ కవులచరిత్రమున నిట్లువ్రాసిరి. "బ్రాసుదారవారీ కావ్యము 17[illegible]0 సం॥ర ప్రాంతమున రచియింపఁబడిన ట్లు చెప్పిరికాని కవికృతిపతిపద్యములో నతఁడు కర్ణాటకపు నవాబగు మహమ్మదల్లీ చేతసత్కారమును బొందినట్లుఁ జెప్పియుండుటచేతను, యీమహమ్మదల్లీ 1749సం॥ రమునఁగాని సింహాసనమునకు వచ్చియుండకపోవుటచేతను, వేదాంతరసాయనము 1750 సం॥రమునకుఁ దరువాతనే రచియింపఁబడినదని నిశ్చయింపవలయును. ఈకవి కూచి మంచి తిమ్మకవి మొదలయినవారి కాలములోనే కృష్ణామండలమున నుండినవాఁడు. 443 వ పుట 1899 ముద్రణము వేదాంతరసాయనమునుబట్టి కవుల చరిత్రమునందిట్లు వ్రాయఁబడియున్ననుఁ బ్రస్తుతగ్రంథమగు నీవిజయనందనవిలాస కృతిపతియగు శ్రీ దాట్ల వేంకటకృష్ణనృపాలుఁడు గోదావరిమండలమునందలి ధర్మవరమునందు రమారమి 70, 80 సం॥రములకిందట జీవించియున్నట్లుఁ దద్వంశీయుల వలనఁ దెలియుచున్నం దువలనను, మాకుదొరకిన తాళపత్రగ్రంథము వ్రాసిన గుంటముక్కల జగ్గన్నగారు పైకృతిపతి పేరుగలవారికొఱకు వ్రాసియిచ్చినట్లుండుటచేతను, యీలేఖకుని కాలము గూడ 80 సం॥రములకు సరిపోవుటచేతను నీకవి 19 వ శతాబ్దము నందున్నవాఁడని తోఁచుచున్నది. కృతిభర్త యీపై దాట్ల వేంకటకృష్ణనృపాలుని ముత్తాతయయినచో 17 వశతాబ్దమునకు సరిపోవుచున్నది. అదియునుఁగాక యీతఁడు కృష్ణామండలము లోనివాఁడయినచో గోదావరిమండలమున నీకృతిపతికెట్లుఁ దనగ్రంథముఁ గృతియి చ్చెనో యయ్యదిగూడఁ దెలిసికొనవలసి యున్నది. కవి యాంధునికుఁడయినను గృహ నామమునుబట్టి యీతఁడు కృష్ణామండలము (ఇప్పటి లెక్కలననుసరించి గుంటూరు మండలము) వాఁడనుట న్యాయమని తోఁచుచున్నది. వేదాంతరసాయన వివరములు కవిచరిత్రవలననేఁ దెలియుచున్నను శ్రీవీరేశలింగము పంతులుగారీతని క్రైస్తవుఁడ నుట ప్రమాదమేమోయని సందియమొదవుచున్నది. చరిత్రము క్రైస్తవసంబంధమై

నైనను జరిత్రవ్రాసినమాత్రానఁ గవి క్రైస్తవమత మవలంబించినవాఁడనఁదగునా? పంతులుగారు విజయానందవిలాసమునుఁ జూచియుండలేదు. గద్యమున "శ్రీమద్భ్రమరీకరుణాకటాక్ష" అని యుండుటచేత నీతఁడు హైందవుఁడుగాఁ గన్పట్టుచున్నవాఁడు. మేము వేదాంతరసాయనపీఠికఁ జూడలేదు. పంతులుగారు కవులచరిత్రము నందువ్రాసిన వ్రాతలనుబట్టియైన నీతఁడు క్రైస్తవమతస్థుఁడైనట్టు నెక్కడను జెప్పఁబడి యుండలేదు. వేదాంతరసాయనమునందు గద్యములో "శ్రీమత్సర్వేశ్వర కరుణాకటాక్ష వీక్షాలబ్ధ సరస సాహితీ ధౌరేయ" అనుటఁబట్టియు నీతఁడు హిందూమతస్థుఁడే గాని క్రైస్తవమత ప్రవిష్టుఁడుగాఁడని స్పష్టీకృతమగుచున్నది. ఒకవేళ వాదముకొఱకు విజయానందవిలాస గద్యములో "శ్రీమద్భ్రమరీ కరుణాకటాక్ష" యని స్తుతించి వేదాంతరసాయన గద్యములో "శ్రీమత్సర్వేశ్వర కరుణాకటాక్ష" యని వివిధగతుల స్తుతించుటకుఁ గారణం బేమనియు నట్లు మారవచ్చునాయని సందియము పొడమవచ్చు. అయ్యది తా నుస్తుతించువారింబట్టి యుండవచ్చు. ఉ॥ శ్రీతిరుపతి వేంకటకవులు ఎడ్వర్డు పట్టాభిషేకనాటకమున "పాసఁగ నిన్నేసు దైవంబు బ్రోచుగాత" యన నిన్ను నేసుక్రీస్తు రక్షించుగాక యనియు నర్థమువచ్చునట్లు శ్లేషించియున్నారు. అంతమాత్రానఁ బరమతావలంబులనఁ జెల్లునా? అట్లే గథనుబట్టి స్తుతులు మారవచ్చును. కవియప్పటి మతస్థుఁడే. గ్రంథకర్త యెచ్చటను దాను క్రైస్తవుఁడనని వ్రాసికొనియుండలేదు. ఏ గ్రంథ మెప్పుడు వ్రాసెనో తెలిసికొనుటకు నేగ్రంథమునందును గవితన రెండవగ్రంథమును జేర్కొనియుండలేదు. ఈకవి వంశీయు లెవ్వ రున్నట్లుఁ దెలియుటలేదు. ఈతనికవిత్వము మృదు మధుర పదభూయిష్టమై సాంస్కృతిక సమానగుంభితమై చక్కని శైలిచే విరాజిల్లుచున్నది. ప్రబంధరచనాకౌశలముకంటె నీతనికిభాషాప్రపంచాభిజ్ఞత యెక్కుడుగ నున్నట్టుఁ గన్పట్టుచున్నది. శయ్యలు భావగుంభితమును, భాషాకౌశలమును దెలియఁజేయుచున్నవి. ఈతని కవితాశైలి దెలియుటకై యొకపద్య మిందు నుదాహరించుచున్నాఁడ.

"ఉ. బాలిక! కిస్ఫురచ్చికురపాళి కళాధరితాసితాంబు భృ
న్మాలిక! చంద్రనాదిక ఘనద్రుమశోభిత కేళికావనీ
పాళిఁ గమ్మ పూబొదలపజ్జఁ జరింతము రమ్మటంచు మ
త్తాళికచల్ నవాబ్జరుచిరాళికఁ దోడ్కొనిపోయి యంతటన్.

ఇందలికథ భారతకథ. అభిమన్యుని వివాహమయినప్పటికిఁ బ్రబంధమునందలి ఋతువర్ణనలు, నారదుఁడు శశిలేఖ రూపరేఖావిలాసాది గుణంబులు వర్ణించుటయు, సు

భద్రియలుకలు, పెండ్లిముచ్చటలు బహుసరసముగా యుక్తియుక్తముగాఁ దెలుపఁబడినవి. ఈతఁ డాధునికుఁడయినప్పటికి "ఇతఁడు లాక్షణికాగ్రగణ్యుఁడయిన ప్రబంధకవి" యని కవుల చరిత్రముగూడ నభిప్రాయ మొసఁగుచున్నది. ఈగ్రంథము రాపర్తి శ్రీ సాగిరాజు సుబ్బరాజుగారి ప్రోత్సాహంబున అవసరాల తిరుమలరావుగారిచే మా "యాంధ్రపరిశోధక మహామండలి"కి నీయఁబడినది. ఈగ్రంథమందుఁ గ్రిమిజగ్ధములయినచోటుల నక్షరంబులఁ బూరించియు వ్రాతప్రతులయందలి తప్పులసవరించియు ముద్రణమున కనువగునటు లొనర్చిన శతావధానులు శ్రీ ద్వివేది నారాయణశాస్త్రులుగారికిని పై యిరువురకును మాకృతజ్ఞతావందనంబు లర్పించుచున్నవారము.

చిత్రాడ.
26—11—1919.

ఇట్లు,
చెలికాని లచ్చారావు.
సంపాదకుఁడు, అముద్రితాంధ్రగ్రంథసర్వస్వము.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

విజయనందనవిలాసము.

(ప్రథమాశ్వాసము.)

శ్రీలలితాంగి యక్కున వసించినఁ దా జలధాంతరాళశం
పాలత విభ్రమంబుఁ దెలుపన్ గొలుపొందుమురారి నందగో
పాలసుతుండు బ్రోవుత నపారకృపారసపూరితేక్షణో
ద్వేలవిభూతి నెప్పుడును వేంకటకృష్ణనృపాల వర్యునిన్

ఉ. ఎన్న మురారిచన్గవపయి న్బవళింప సుమేరుశృంగపా
లిన్నలరొన్న మేఘముఁ బలెన్ మణిపంజరభాస్వరాననో
త్పన్న మనోభవాగమకథల్ విను మన్నపమూరి కేళికై
వెన్నుని మేలుకొల్పురమ వేంకటకృష్ణున కిచ్చు సంపదల్.

మ. అరుదాహారదహీంద్రమౌళిమణిపర్యస్తాత్మ తుమ్మాభృత్సుతా
సురుచి శ్రీజగదుద్భవస్థితి ముఖాస్తోక క్రియాచాతురీ
భరణుండై విలసిల్లు శంభుఁ డనుకంపాపూరితాలోకవి
స్ఫురణన్ వేంకటకృష్ణభూవరున కిచ్చున్ శాశ్వతైశ్వర్యముల్.

చ. వెలిదవు లంది పుణ్యజనవిద్విషదంఘ్రిజయై నలుంగడన్
వెలయఁ జరింపుచున్ గుటిలవృత్తిఁ జెలంగెడుగంగ సొంపునన్

దలపయిసంఘటించి సతిచన్నరజేసితి నంచు నీనితో
బలుమరు మేలమాడు సుమభవ్యకృపన్ గృతినాథుఁ బ్రోవుతన్.

చ. హిమగిరిశృంగమధ్యమున నెల్లపుడుం బ్రవహించు నిర్ఝరీ
సముదయమట్లనీ వలుదచన్నుల సందున హారజాలకం
బమరనటంచు డాయఁజని యల్లనభారతిఁ గౌఁగిలించు న
వ్యమలుఁడు పద్మజుండొసఁగు వెంకటకృష్ణునకున్ జిరాయువున్.

మ. తనగన్ముచ్చికురాననస్తనద్వగంతంబుల్ నిరీక్షించి కా
నినవాంభోధరచంద్రచక్రహరిణీనిర్మాణమున్ జేయ తే
వని నిచ్చల్ ధవు మేలమాడుశరవభ్రూకాంగి యాపల్కుజ
వ్వని శ్రీవెంకటకృష్ణభూరమణు వాగ్వైచిత్రి నిల్పుం గృపన్.

మ. శతకోటిన్ హరిఁ గెల్చి తద్విమలతేజఃకీర్తిపుంజంబు న
ద్భుతలీలంగొని తెచ్చి కైవడి సుధాపూరంబు వేఁడెచ్చి స
మ్మతిసర్పావళికిచ్చి లోకవినుతిన్ భాసిల్లు నాగారి భూ
రితరైశ్వర్యములిచ్చు వేంకటమహాకృష్ణ క్షమాజానికిన్.

మ. అలఘుశ్రీరఘురామ నామభజన వ్యాలీఢనిష్ఠాసమా
కలితస్వాంతులకున్ భవాబ్ధి కటిదఘ్నంబంచు సూచింప డా
పలికేలె త్తిద్వితీయహస్త మరచేఁబాటిల్లు నాతుంబటం
చులలిం దెల్పఁ జెలంగు కేసరితనూజుండిచ్చు నిష్టార్థముల్.

మ. హరికిన్నీశకు వంచనాసురత సౌఖ్యాంభోధి దేలింపఁ గ్రొ
వ్విరిపాన్పౌచు నిజోరువిస్ఫుటఫణావిర్భూత నిర్యత్న ర
త్నరుచి న్నెందెరఁ గా ఘటించు నుచితవ్యాపారశీలుండహీ
శ్వరుఁ డస్మత్కృతిభర్త కిచ్చుత మహీవాల్లభ్యముత్యాదృతిన్.

ఉ. తొండవుబోలె మైయొఱపుతోఁ గనుపట్టు వెడందపాపరా
పడగలమానికంపు జిగిబర్వఁ దలిర్చెడు ప్రొద్దుపాటయై
యడఁచి నితాంతవిఘ్నతిమిరావళి భక్తదృగంబుజద్యుతి
న్గడువెలయించు సిద్ధగణనాథు మరుద్గణనాథుఁ గొల్చెదన్.

శా. శ్రీరామాయణ భారతాహ్వయ కథాసృష్టిస్థిరప్రౌఢవా
చారంగ త్ప్రతిభానివార్యులఁ దపస్సంభూత తేజోరమా

దూరీభూతసహస్రసూర్యులఁ దలంతున్ సారె వల్మీకభూ
పారాశర్యుల సత్కవిత్వరచనా ప్రాగల్భ్య సంప్రాప్తికిన్.

చ. పనివడి యొజ్జనన్ బుడమిఁ బంచమవేదమునాఁ బ్రసిద్ధినొం
దిన యలభారతం బఖిలసద్గరిమంబున నాంధ్రభాష స
జ్జనహిత శబ్దలక్షణ రసస్ఫురితంబుగఁ గబ్బమొప్పఁ జే
సిన చిరకీర్తిసాంద్రుల భజించెద ముగ్వుర సత్కవీంద్రులన్

గీ. జల్లుపాల్లుల నొకపద్యమల్లఁగాని, తవిలి కృతిసెప్పఁగలఁడె కాకవి తృణాంకు
రములు గైకొని యొకకులాయము ఘటించుఁ,గాని గిజిగాఁడు మాఁకువు గట్టగలడె.

గీ. జగతిసంస్కృతమున కొన్ని ఛందములు దె, నుంగునకు నన్ని గల్గు నెంచంగ మఱియు
యతులుఁ బ్రాసము లెక్కువలట్టి తెనుఁగు, పాటిజేయని తెగులు మాన్పంగఁ దరమె.

వ. అని యిష్టదేవతా నమస్కృతియు సుకవి పురస్కృతియుఁ గుకవి తిరస్కృతియును గావించియున్నంత,

మ. సరసాధ్యాత్మకళాపరిశ్రమ సుధీజాలంబుతో బంధు సో
దర సామంతనృపాళితో సుహృదమాత్యశ్రేణితో వైణిక
ప్రకర వీణామృదుగాన వైఖరులతో వెల్గాన్వయాకల్పకం
బిరవొందన్ సభయందు వేంకటమహాకృష్ణప్రభుం డున్నతిన్.

వ. మఱియు నఖండకమలజాండపిచండ గుంభిత యశశ్శుభ్రాంభోరుహాపారస్ఫూర్తికరోరుదారుదయ కుధరాగ్రజాగ్రదప్రతిప ప్రతాపఖద్యోత నూతనప్రద్యోతమాన ప్రభాదారిత మదారితర శేకుణాక్షీణ వక్షోరుహాసక్తవిమల ముక్తాహార తారకాచికుర భారకాంతిధ్వాంత కాంతాలోక నోత్పలానన చంద్రిమం స్మితచంద్రికా విలాసభాసురుండును, కరుణామృత తరంగితాపాంగలీలాపరిపోషితాశేష భూసురుండును, సమగ్రితరానుగ్రహ రచితాగ్రహాగ్రప్రత్యగ్రహిరణ్మయమణిగణ భవనాంతరవిహరమాణ మహీగీర్వాణ సమాకల్పితానల్ప సవన కార్యాలోకనాహార్య ప్రమోదాయాత వివిధవిబుధాళీ ధురీణుండును, నవవద్య హృద్యాధ్యాత్మ విద్యాపారీణుండును, విశ్వవిశ్వంభరా ప్రజావ్రజ సంరక్షణాక్షీణ కృపాకటాక్షవీక్షణామృత ధారాపరిప్లుతారవిందవాసినీ క్రీడామందిరీకృత నయనారవిందసుందరుండును, నఖర్వదోర్గర్వాంధ సర్వపరిపంథి బృందాంభోధి మందరుండును, మందార మరందబిందుసందోహ మాధురీ సాధురీతి ధురీణభాషావిశేష దూషితాహీశ్వరుండును, జగజ్జేగీయమా

సమానితానల్పైశ్వర్యధుర్యతా మహేశ్వరుండును, సుకవినికర ప్రకటీకృత వి
శాంక గద్య పద్యాత్మక ప్రబంధాంతర కథాశ్రవణ కుతూహల తరంగితాంతరంగుం
డును, సభంగాంగ సౌకుమార్యాధరీభూత శుకతురంగుండును, సకలదిగంతర కల్పితా
పార ముకుందేందుధర మందిరామంద మందార చందన ముఖ్యద్రుమశోభిత వన
ప్రభృతి సప్త సంతానుండును, సదభ్రసుగణగణ పరిభావ్యమానుండును, నిఖిలవి
ద్వజ్జనాభినుతాగణ్య పుణ్యచారిత్రుండును, రంజిత ధనంజయగోత్ర పవిత్రుండును,
శ్రీమద్దాట్ల వంశపయఃపారావార పూర్ణిమాచంద్రుండును, నగు శ్రీవేంకటకృష్ణభూ
తలేంద్రుండు సిరులం బెంపొందుచు నొకనాఁడు

మ. నమభక్తావన కృత్యశానిరుపమాన శ్రీనగాధీశశో
భన కారుణ్యకటాక్షలబ్ధ కవితా ప్రావీణ్య సంశోభితా
నను నానందకృఁ డై సుధీజన మహానందాను సంధానవ
ర్తను రావించి సమంచితామృత రసప్రౌఢోక్తిఁ బల్కెన్నృపన్.

చ. సురుచిరనాయకోత్తమవిశుద్ధయశో మహిమాభివర్ణనా
స్ఫురణ జగత్ప్రసిద్ధి బొలుపుంగను సత్కవి భవ్యకావ్యమి
ద్ధర నవయౌవనాంగి బలితంపు చొకాటపు గుబ్బదోయితో
నరుదుగఁ గ్రీడ సల్పు నవహారలతావిభవంబు చాడ్పునన్.

మ. హరసద్గేహవనీ తటాకముఖ సమ్యక్సంతతుల్ గొన్ని వా
సరముల్ నిల్చినచోట బొల్పమరు విశ్వఖ్యాతిఁ గావ్యంబుచేఁ
బరగు న్వానికి విస్ఫుటప్రసవ శుంభద్వాసనా సంపదల్
మరుదంకూరముచే దిగంతరములన్ భాసిల్లు చందంబునన్.

చ. అనుపమబుద్ధిశాలురు మహాత్ములశేషకళావిదుల్ బురా
తనకవు లగ్రిమాను లజాతన్వికి నాథునికుల్ కనిష్ఠులా
ట సెనపు పెద్ద వారలయొ సన్ మది నాయమకట్టి వారిలోఁ
నిను గడుఁ గౌరవించు రమణీయకటాక్ష నిరీక్షణంబులన్.

క. కావున మృదుమధురోక్తి, ప్రవిఖ్యాతము భవదర్చితమగు శశిరే
ఖా వామా పరిణయకథ, నీవంకితముగ నొనర్పు నేర్పున మాకున్

వ. అని సబహుమానంబుగాఁ దాంబూల జాంబూనదాంబరాభరణాగ్రహారాది
సత్కారంబులొసంగిన నంతరంగంబునఁ దరంగితహర్షోత్కర్షుండనై కృతిపతివంశావ

తారం బభివర్ణించెద.

సీ. మలరాచ దొరగన్న యాలరుబోములమిన్న, మగనికిమప్పంపు మాళిసుమము
క్షముపుచల్లనగాఁగఁ గలిమిసెచ్చెలితోడఁ జెలిదివి గన్న గాదిలిసుతుండు
ననతూఁపు సిగలసాండ్ర మగలనేదు బల్మిఁ జెలంగు విటకాని మేనమామ
దోరంపు భాసవాల్ దొరలగూకలిదిర సెసఁగుక శామ్నతల బిడినవలంతి

గీ. రిక్కచాయలరేకి వీడు ముక్కువేల్పు, జోడురులకు దుతు త్రిభువనస్తోయ మాన
సరససౌభాగ్యలక్ష్మిప్రసన్నమూర్తి, యలఘుసన్మార్గవర్తి సుధాంశుఁ డలరు.

చ. అతనికిఁ గల్గె సౌమ్యుఁడు దయాబ్ధి పురూరవసుంసుపుట్టెఁద
త్సుతుఁడన నాయువాతనికిఁ దోచె నతండుగనెన్ సుధీజన
స్తుతసుగుణాభిరాము నహుషుం డనువాని యయాతిగాంచె వా
క్షితివరసార్వభౌముఁడు సుకీర్తి జగంబులఁ దేజరిల్లఁగన్.

వ. తత్సంతానక్రమంబున.

క. హరిసీమ కృష్ణధరణీ, వరపుంగవుఁ డొదవె నయ్యవారణకరుణా
వరుణాలయునకుఁ దేజో, నిరతిశయుఁడు కోటకేత నృపతి జనించెన్.

సీ. తననిరంతరదాన ధారాంబుధరవృష్టి సకలార్థినికర సస్యములు పెనుపఁ
దనభుజార్గళమహోదాత్త శౌర్యజ్యోతి సముదారిగర్వ సంతమసమణఁపఁ
దనసాంద్రవిభవ చంద్రజ్యోత్స్న సుహృదుత్పలసరోవరాళి నుల్లసిలఁజేయఁ
దనమహీరాజ్యపాలనశక్తి గాత్రంబు వితతదుర్నయలతా వితతిఁ దుంపఁ

గీ. బరగె నతిభీమసంగ్రామ పాణిభృత మహోగ్రకరవాల కుట్టనీయోజితారి
విజయలక్ష్మీసమాశ్లిష్ట భుజయుగళ విభాసితుఁడు కోటకేతన ప్రభువరుండు.

మ. సిరిచేతన్ ధరణాలకోటపురిలోఁ జెల్వొంది యీశార్చనా
చిరభక్తిన్ దగి ధాన్యవృష్టి గురిపించెన్ గాంచనామూల్యర
త్నరుచిస్ఫార విభూషణాది పదార్థశ్రేణి సర్వేసురో
త్కరముం బెంచెను కోటకేతన ధరాధ్యక్షుండ సామాన్యుఁడై.

మ. నిరతశ్రీకరు లమ్మహాన్వయమునం బెక్కండ్రు రాజుల్ జనిం
చిరి శ్రీరామసముల్ మహాత్ములు బుధక్షేమంకరుల్ తత్కులం
బిరవొంద న్మహిమందుఁ దోచెఁ గరుణాహృద్యాంతరంగుండు సం
గర గాండీవి సుకీర్తిశాలి కసవక్ష్మాపాలుఁ డుద్యద్రుచిన్

సీ. అనవద్య సుమనోమనోభీష్టదాయియై సురకార్యమెంతయుఁ దీరయఁడేని
కమనీయసత్పథ క్రమణనైపుణిఁ గల్గి తమిజన్మపద్మినీ దయితుఁడేని
మానితమగుర ధర్మధురీణతఁ జెలంగి యశరీరతాఖ్యాతి నందఁడేని
యభిరమ్యసర్వజ్ఞతా రూఢి రహికెక్కి విషమవీక్షణవృత్తి వెలయఁడేని
గీ. దానశోభాభిరూప్య విద్యావిశారద, దతలకించుక సరిపోల్పఁ దగుదురింద
కమలబాంధవ కందర్ప శమనరిపులు, కసవభూపాలమణికి వాక్ప్రథమఫణికి.

క. లోకమునదాట్లనగర, శ్రీకలితుండగుచు వినుతిఁ జెందినది మొదల్
నాకపసమ విభవుఁడు లల, నాకాంతుఁడు దాట్ల కసవనప్రభుఁ డయ్యెన్.

మ. కసవక్ష్మాపతి గాంచె నందనుల లోకఖ్యాతి తేజోరమా
హసితాజ్ఞాప్తుఁ బెదప్ప భూపతి జినప్పాభిఖ్య రాజేంద్రు ధా
త్రిపతీశున్ బెరుమాళ్ళ సజ్జనుతున్ గృష్ణక్షమాజానిసా
రసగర్భాస్యములట్లు లున్నలువురన్ రాజుల్ ప్రశంసింపఁగాన్.

క. కసవన మూఁడవతనయుఁడు, బిసరుహగర్భుండు బుద్ధి బెరుమాళ్ళవిభుం
డసమశరరూప సంప, ల్లసితుండన వెలసె రచ్చలం బుధులెన్నన్.

మ. రసికుం డప్పెరుమాళ్ళభూపతిసుతుల్ ప్రాంచత్ప్రభాధూత ప
ద్మసఖుల్ మువ్వురు వేంకటక్షితితలాధ్యక్షుండు నల్లాడ రా
జసురేంద్రుం డభిరామరామ చరణాబ్జధ్యాన నిర్మగ్నమా
నసుఁడౌ తిమ్మవిభుండు దోఁచిరి జనానందానుసంధానులై.

మ. విపులామర్త్యశులేంద్ర భోగమహిమావిర్భూతి కవ్వేంకటా
ఖ్యపతిగ్రామణి కెప్పుడప్పయన పోలల్లాడ భూజానిక
న్నవరగ్రామము తిమ్మరాజమనుజేంద్ర స్వామికెన్నంగ నె
ల్లపుడుం బందలపాక తావులయి మేలందెన్ శుభశ్రీంతోన్.

శా. అల్లాడక్షితిపాలుఁ డెన్నఁదగె నుగ్రారాతి సౌభాగ్యవి
ద్యుల్లావణ్య కళాశరత్సమయ దోర్దూశ్శౌర్య ధుర్యుండు సం
పల్లావణ్యవతీ మనోరమణ శుంభత్పాద పద్మార్చనో
త్ఫుల్లస్వాంతుఁ డనంగ నమ్మగుడిలోఁ బ్రోద్యద్యశస్సంపదన్.

ఉ. పాడికివైరి యుద్ధపరిపాటి కిరీటికి దంట తుంట వి
లాకడభిరూపసంపదఁ గళానిధికీర్తిగ భర్తసిహేళికిం

జోడు వితీర్ణిదేవ మణి మూర్తి సహస్ర ఫణాధరేంద్రుఁడ
ల్లాడన్నృపాలుఁ డాయనకిలన్ దులగాఁగలరే నృపాన్వయుల్.

సీ. తుల్యఁజెప్పవచ్చునే యలరాజు నలరాజు నీవితోనెమ్మని కీర్తితోడ
బ్రతిసేయవచ్చునే పవిహేతి రవిసూతి సిరులతో ధర్మవైఖరులతోడ
గడిసేయవచ్చునే కరివైరివరహరి శక్తితో బరమాను రక్తితోడ
సరిపల్కవచ్చునే సురవాజిగరభోజి గీర్తితో సత్కళాపూర్తితోడ
గీ. సుకవినముదాయ వాగభిస్తూయమాన, సుగుణరత్నాకరునకు నస్తోకభావి
జితవిభాకరునకు హితశ్రీకరునకుఁ, జెలఁగు నల్లాడ జనపాలశేఖరునకు.

మ. ప్రతిభాధుర్యున్ బెరుమాళ్ళ భూమిగమణున్ బ్రత్యర్థివిధ్వంసనో
ద్ధతుఁ బేరావనిభర్తఁ బద్మభవమేధాశాలి శ్రీతిర్మల
క్షితినాథాగ్రణిఁ గాంచె నందనుల సుశ్రీయుక్తులన్ వైభవో
న్నతి నల్లాడమహీశుఁ డీముగుర నానాసద్గుణోపేతులన్.

క. శ్రీకరుడందలి తార్తీ, యీకుడు చిరసుకృతి మేదినీశ్వరకుల చూ
డాకల్పకంబు సకల క, ళాకౌశలుఁ డనఁగఁ దిర్మల విభుండలరున్.

సీ. కమనీయగగన గంగాకైతవంబున నంగజాహితు నుత్తమాంగమెక్కి
ధవళవినూత్న ముక్తాహారమిషమున భారతీకుచపాళిఁ బరిఢవిల్లి
రమణీయచంద్ర సాంద్రజ్యోత్స్న కాదంబమున పద్మజాండంబు మొనయఁజాల్రి
ఘనసుధాబ్ధిచ్ఛలంబున ధారుణికిహారపరిభాసి మేఖలాభరణమయ్యె
గీ. ననుచఁ దనకీర్తిబుధులు రాజాధిరాజ రాజదాస్థానమంటప ప్రాంగణముల
బహువిధంబులఁ గొనియాడఁ బరగు ధాత్రి దాట్ల తిరుమలరాజ గోత్రావిభుండు.

మ. అనఘు శ్రీనిధి వేంకటాఖ్యవిభు సత్యాలాపసంశోభితే
వనరాజున్ ఘనుబెద్దిరాట్ప్రభుని భాస్వత్కీర్తియా పేరరా
జనృపోత్తంసు సమస్తసద్గుణగణాంచ ద్రాజగోపాల రా
జును శ్రీతిర్మలరాజుఁ గాంచె సుతులన్ సొంపొంద నీ యేవురన్.

క. వారిలలో మూడవవాఁడై రాజిలె పెద్దిరాజు ప్రాంచత్తారా
హీరాబ్జతుషారశర, ద్ధారాధర విమలకీర్తి ధౌరేయుండై.

క. ఆపెద్దిరాజు విశ్వవ, రాపాలన చతురతాప్తి రంజిలె సమదా
టోపాహిత భూపాలక, లాపాధిక తాపకర కళాకౌశలుఁడై.

సీ. వెలసె నేఘనమూర్తి విమలాబ్జసుగఘునీ డిండీరపాండురా ఖండకీర్తి
కొమరొప్పె నే సునీతిమహీంధ్రిపటి నివర్తళన పాటవభూరితరవిభూతి
పసనించె నేమేటి వసుధావహన భోగివణితగంభీర వచవధాటి
యొసగె నేశుభవిభావసుదీప్తి యమృతపాథోరాశి గాధనిస్తులక్రపాప్తి

గీ. యతఁడహితలోక దుస్తంత్రిత మదేభ, జాతశాతసృణీభూత నీతిజాగ్రి
దాగ్రిహవ్యగ్రి లోచనుఁడనఁగ నెగడె, జగతిశ్రీపెద్దిరాజ రాజన్యమౌళి.

క. భూతదయాదిక సుగుణ,వ్రాత సనాథునకుఁ బెద్దిరాజాఖ్య ధరి
త్రీతలనాథున కిల్లా,లై తగు వెంకాంబనూలి కది జభంగిన్.

చ. అతనికి వెంకమాం వనరుహాననకాననవింటిదంటకున్
బ్రతియగు సోయగంబుల గుమారులు పుట్టిరి పోషితాఖిలా
ర్యతతులు జగ్గరాజు శివరాముయ వేంకటరామరాజ భూ
పతియనఁబొల్చు ముప్వు రవపాయబలాఢ్యులు లోకమెన్నఁగాన్.

ఉ. వారల కగ్రజుండయి ప్రవర్తిలె జగ్గవిభుండు దత్ప్రతా
పారుణదీప్తి రేఁబగలయూరె వారి న్మణిమండలంబు విం
డారఁగ సాధుచక్రియుల సాహాత సమ్మద వాభఁదేలెదు
ర్వార విరోధిసంతమస వారము మారెఁగుభృగ్గుహావళుల్.

గీ. అనఘుఁడాజగ్గనృపతి కర్ధాంగలక్ష్మి, నరసమాసతి లసమాన నరసమాజ
మాననీయాంగ రూపసంపదల బొదలి, పతివిహిత కార్యధుర్యయై పరగజగతి.

చ. అతనికిఁజిన్నతమ్ముఁడు జయంతునితమ్ముఁడుదగ్రవిగ్రహో
ద్ధృతభుజశక్తియుక్తి హిమభూధరజాధిప కంతదామకా
యితఫణిమాళి మౌళి సమిదిద్ధవిరోధి మనోభయంకరా
యతయవిపూర్తి గీర్తిహారిణాంకుఁడు వేంకటరామరాజిలన్.

క. అనుపమలయసతి, సతియగు నకృశుయకృమల జన్మనంగనకైనయూ
నెకుజు మృదుభాషలమై, చకృదవంబునను రతియ సన్నుతిసేయన్.

క. వారియనుగన్న ఘనుండై రామాద్రిజన్మనోహరాకారకళా
దారిత భావజుఁడై యా, రౌరా శివరామభూతలాధిపుఁ డెసఁగెన్.

ఉ. ఆశతమన్యుఁ డయ్యమరులట్లనొనర్చెఁ బ్రజానుపాలనం
బాశివరామభూవిభుఁ డుదగ్రకరాగ్రనిశాతహేతిధా

రాశనిపాతదారితమదారి మహీధరవర్గుఁడై పయో
రాశిపరీత సర్వమహిరాజ్య రమాపరమానుషంగతిన్.

మ. అతనుద్వేషిజయాప్తి భూతఃయనిత్యానూనసంసక్తి నూ
ర్జితసన్మార్గవిహారనైపుణి ధరిత్రీమండలాధీశసం
తతులెన్నన్ శివరామరాజు తులితోద్యత్ప్రౌఢి రంజిల్లె నం
చితకీర్తిన్ శివరామరాజనృపతిశ్రేష్ఠుండు భూమండలిన్.

సీ. పర్వరాజ మహాసుపర్వరాజ సమాన సమధిక త్యాగ భోగములవాఁడు
కర్బురాళివిపక్ష కర్బురాగ సదృశకారుణ్య ధైర్యసంగతులవాఁడు
శారదాపదజాల శారదాపవిశాల చిరకీర్తిబుద్ధివైఖరులవాఁడు
చక్రిసాధనపుత్రి చక్రిమండలమిత్రి సమ తనూరూపతేజములవాఁడు
దలఁపసామాన్యుఁడే సమస్తక్షితీశ, మండలాస్థాన విద్వదాఖండ లాభి
నున్న తాత్మకథా సుధాసారభరిత, మహితదిక్పాళి శివరామమహితమౌళి.

మ. హరిసఖ్యాతిబలున్ నివాతకవచోద్యద్వైరిసంహారి భా
స్వరధర్మోత్కటశుభక్రియా కరుణదీక్షాశాలి సద్విగ్రహ
స్ఫురణామోదిత రాజశేఖరు జనుల్ భూషింతురమ్మానినీ
స్మరమూర్తిన్ విజయాంకుఁడంచు శివరామక్షోణిపాలున్ భువిన్.

గీ. అంబకహులతాశనశిఖాళినతను మన్యు, దశముఖవిరోధుల నడంచి విశదకీర్తి
ప్రబలె శివరామవిభులతో బ్రతికివచ్చు, జగతిశ్రీదాట్లశివరామ జనవిభుండు.

మ. అలఘుశ్రీశివరామరాజసతియై యార్యేందిరాశారదోత్పల
పత్రేక్షణ లెట్టు లట్టుల నిజప్రాణేశ్వరుం బాయక
జ్వలహాసాప్తి సుభద్రితచ్ఛగణ సేవాసువ్రితారూఢి వ
ర్తిలి యారా యన వన్నెఁదెచ్చెఁ దనపాతివ్రిత్య సంపత్తికిన్.

చ. అలశివరాముఁడాజి విజయాంకుఁడు దాబడసెన్ సుశీలయై
పొలుచుసుభద్రియం దలసుపుత్త్రిల వెంకటకృష్ణభూమి భృ
ద్విలసితదాసదేవమణి వెంకటరాజులు నాసుకీర్తి ధ
న్యుల భువనైకమాన్యుల నహోసమిదిద్ధ యశోభిమన్యులన్.

ఉ. అందతియగ్రజుండు సుగుణాఢ్యుఁడు వెంకటకృష్ణభూవరుం
డిందు ధరాబ్జకేశవుల నీడుగఁ జూడఁ దొకించుకేని ని

ష్పంధకశాయాశకృపల బ్రహ్మవిరోధ మరోంతరంబునం
గందును గుందుఁ బుణ్యజనఘస్మరవృత్తియు వారికొప్పుటన్.

మ. ఘనదోర్ధూరుదితప్రతాపహుత భుగ్జ్వాలావళిన్ వార్ధు లిం
కనిజోత్సర్జనవార్ధనీధరితముల్ గావించి కౌతూహలం
బెనయంజేసి ఘనాళి వేంకటమహా కృష్ణక్ష్మాజాని యా
ర్యనుతుల్ గైకొని మించె దాతలకునౌ రా! దాతయై భూస్థలిన్.

ఉ. కొండఅమంద రాగరసగుంభితమానసుఁడందు రెప్పుడున్
గొందఱు మందరాగధృతిగుంభితమానసుఁడందు రుర్వరన్
గొందఱుపారిజాతమగుఁ గోవిదమండలికండ్రు సారెఁబే
ర్కొందురపారిజాతుఁడని గొందఱు వెంకటకృష్ణభూవిభున్.

సీ. ఘనవాహ వేదండ కాండజాసనకాండ పాండురాంబుజకాండ భవ్యకీర్తి
స్వారాజతరువార సారసాప్తకుమార ధారాధరోదార దానశాలి
ఉడురాజ రాజరాజతనూజ నలరాజ బలవైరిజమనోజ లలితమూర్తి
బిసభుక్తరం గాంగిరస చక్రిపుంగవ గంగోత్తమాంగ రంగన్మనీష
డాయతాహవరిపు మనోజాయమాన చటులతరశౌర్య కదళీగజాయమాన
దోస్తరవగాహవిక్రమదుర్దముండు పృథివిఁ బెంపొందు వేంకటకృష్ణవిభుఁడు.

చ. విరతివహించి వన్నెలిడు వెంకటకృష్ణ నృపాలమౌళి వి
స్ఫురితయశంబు పంకరుహసూతి పడంతికి దేవదంతికిన్
గరకరితారకానికరకాంతికి మేల్మగరాలదొంతికిన్
బరువఁపుబొడ్డుమల్లియలబంతికి నాగగనస్రవంతికిన్.

సీ. అడఁచిరిపూగ్రసేనాత్మభూశక్తి బలాన్వితుఁడై విజయామరక్తి
నలరారుమహితనయవ్యక్తి దానపటిమ విబుధావనక్షమతఁ దనరి
భజనీయ మధురధర్మజనకత్వ నిరూఢి సత్యభామామనోజ్ఞతఁ జెలంగి
యరిదరస్ఫూర్తి గోభరణదీక్షాప్రౌఢి గోత్రోద్ధరణలీలఁ గొమరుమిగిలి
యనుపమద్వారవతిని మున్నవతరించి కీర్తిశోభాదయాగుణస్ఫూర్తిమించి
పుడమి దాట్లాన్వయంబున బొడమినాటి కృష్ణుడనఁబొల్చె వేంకటకృష్ణవిభుఁడు.

మ. అలరెన్ వెంకటకృష్ణభూధవుని కిల్లాలై మరుల్లోకపా
లలతాతన్విబలెన్ సిరిన్ బ్రబలి కల్యాణక్షమాభృద్ఘను

ర్గలనారీతి నశేషమంగళగుణాలంకారయై ధారుణీ
స్థలి రామాంబ పతివ్రతామణులలోఁ దామేటియై యెన్నఁగాన్.

ఉ. ఆరసికాగ్రగణ్యుఁ గొనియాడఁగ శక్యమె దాట్లవెంకట
క్ష్మారమణున్ సుధీహృదయ సంభ్రమరీతిఁ దదీయ భూతిత
ద్భూరిసునీతి బంధునృపతోషణనూతి తదుగ్రహేతి దు
ర్వారవిరోధికానన దవజ్వలనోజ్జ్వలహేతి బాపురే.

మ. అసమాస్త్రం దశరీరుఁడంబుధ మహార్యావాసి యంభోధిభం
గ సముత్పన్న మహాప్రభుండు విషభూతాకారానసుం డాసమీ
రసఖుం డాశ్రయభోజి వేంకటమహారాజేంద్ర నీదెవ్వ రి
వ్వసుధం రూప వితీర్ణి నిమ్నతల భాస్వద్వాగ్విచిస్ఫూర్తులన్.

సీ. రణభేరికా నిర్భర రవశ్రవణమాత్రి గిరిగుహల్ కేళిమందిరములయ్యె
నిశయఖడ్గధళధళ చ్ఛవినిరీక్షణమాత్రి మరుదశిపదము లుప్పరిగలయ్యె
ధ్వజినీపదోద్ధూత రజనుగన్గొనుమాత్రి యవనాంకురవ్రాత మశనమయ్యె
గడిమిఁ బాయకఁ గల్చి తొడరుమాత్రిన యచ్చరలపొందు కరతలామలకమయ్యె
బరభయంకరదోర్గర్వపటిమఁ దనరు ప్రబలగడీమన్నె భూపతి ప్రకరమునక
టందుశూరులు గొనియాడ నలరెజగతి, దాట్లవెంకట రాట్కుమారచంద్రవిభుఁడు.

సీ. ప్రోత్తుంగగిరిశృంగములచెల్వు సెలయేటివనరుహశ్రేణి లావణ్యలక్ష్మి
చంచలహరిణదృక్చాకచక్య ముదారసమదేభ హస్తచంక్రమణలీల
రమణీయమృదుతర ప్రతతివిలాసంబు కాంచనకళికా ప్రకాశమహిమ
లసమానకిసలయ విసరసౌభాగ్యంబు సురుచిర మేరు ప్రసూనమహిమ
లనుదినము భీషణాటవి నాత్మయోషి, దవయవభ్రాంతి సూచింప నతను తాప
కలనఁ దాల్తురు దాట్లవెంకటనృపాల, మణికి నని నోడినవిపక్షమనుజపతులు.

శా. రాజశ్రీనిధి దాట్ల వెంకటమహారాజేంద్రు బాహాసిచే
నాజిం బద్ధపరాళి రంభకుచకుంభాశ్లిష్టసౌఖ్యోన్నత
శ్రీ జెల్వొందఁగఁ జేసి ప్రాక్తనవిటశ్రేణిన్ బయల్ పుచ్చు వే
శ్యాజాతంబుల కూర్మిలోర మృగతృష్ణల్ గావె యూహింపఁగాన్.

సీ. అరయుఁడల్లవియ భీకరభటావలిచేతిపందిలె తుటుములక్రిందురుచులు
వివరింపఁ దవి యాశ్వికనికాయకరాగ్ర కరవాల చకచకస్ఫురితరోచు

లాలింపఁ డవియు సేనాధినాయకకార్ముక జ్యాలతాభీల ఘోరరవములు
పరికింపుఁ డవియు చెచ్చెర మహోదగ్రదుర్భర భూరిభేరీభాంకృతి నినదము
లనుదినన్యోన్యకాందిశీకానులాప, కలనగడిమన్నె దొరలు దవ్వులను తొలఁగి
కడిమిఁ బరఁతురు దాట్లవెంకటనృపాల, సంగరాటోపవన్మహా సైన్యమునకు.

సీ. నీహార వాఃఖ్యాత్రినీహార సురధునీ హారభూధరరోచు లపనయించి
తారకాహీర శతార కాశ పటీర తారకాధిపరుచుల్ దవుల కనిచి
సారసాహితసుధాసార సాగర పాండుసారసాం శుశ్రీలఁ జౌకళించి
గోరాజభవ మరుద్గోరాజ భవసుధా గోరాజగజభృంగుల్ కుందఁజేసి
యలరు మేదినియందాక యరుణధామ, సోములందాక యశదృశశ్యాతిమించి
సకలలోకైకవిహరణ చతురతాప్తి, దాట్లవెంకటరాట్కుమందానుకీర్తి.

గీ. దాట్లవెంకటరాట్కుమందానువిభుని తరుణిబుచ్చమకుఁ బతివ్రతాత్వగరిమ
నలయరుంధతి సాటియై యలరునేమొ తనవిహీనకళావాప్తి తలఁగనేని.

మ. ఘనుఁడవ్వెంకటరాజరాజమణి వేడ్కన్ గాంచె శ్రీబుచ్చమా
వనజాతేక్షణయందు నందనుల భాస్వత్కీర్తి నిర్ధూతచం
దనులన్ వెంకటపత్యధీశవర సీతారామభూకాంతులన్
సనయస్వాంతుల సాధురక్షణకళాసంక్రాంతులం దాంతులన్.

క. అతనిసుతాగ్రణి వెంకట, పతివిబుధావననిరూఢి భరితసుధర్మా
తతరతి బరభూభృన్మద, హృతి రాజపురందరుఁడన నెసఁగెధరిత్రిన్.

సీ. ఉరుతరాళికలోదనోజ్వలజ్వలనార్చి మేనుసోఁకనినాటి నూనశరుఁడు
ఘటజని స్ఫుటపాణిపుట సంభృతాపోశనక్రీడ కందనినాఁటిశరధి
యంధకగంధనిర్గంధనముష్టిబల్మికి లోఁబడనినాటి మేరుశిఖరి
వీరభద్ర పదప్రహార నిర్దళిత దంతసముత్కరుఁడుగాని నాటిసవిత
రూప గాంభీర్య ధీరతా రుచివిశేష, ములననుచుఁ దన్నుఁగొనియాడఁబడమినలరు
భూరివిశ్రాణనాంబు సంప్రుష్టశిష్ట తతి,మహీజాంతు వెంకటపతివిభుండు.

మ. అవియే సాటి సుకీర్తివిస్ఫురణతో నత్యంతధైర్యంబుతో
నవియే సాటి యజాండకర్పరసమగ్రోవార్య తేజంబుతో
నవియే సాటియటండ్రు దాట్లకులదుగ్ధాంభోధిచంద్రుండుధ
ర్మవిచారుండనఁబొల్చు వెంకటపతిక్ష్మావల్లభస్వామికిన్.

సీ. సురరాజగురు యుగంధరుల మెచ్చఁడొకింత ఘనతరనిజరాజకార్యసరణి
బలవైరిసుతకుమారులవేడ్కఁ గాఁగొనఁ డేపారుఁబటుభుజాటోపకలన
బలిదధీచుల నొక్కపరిఁ బ్రశంసింపఁడు బహుళవిశ్రాణనపాటవమున
నలరాజరాజనందనుల మాటవినండు భామామనోజ్ఞ సౌభాగ్యగరిమ
నాదికూర్మభుజంగకులాధిపతుల సరకుసేయఁడు భూభారభరణశక్తి
ననినుతింపంగ బుధజనం బలరు జగతి దాట్లవెంకటపతిమహీధర వరుండు.

గీ. అవనిగణపతిరాజవంశాబ్ధిచంద్రుఁ డనఁగవిలసిల్లు రామభద్రావనీశు
తనయ వెంకాంబఁ గూర్మినుద్వాహమయ్యె దాట్లవెంకటపతి ధరాతలవిభుండు.

మ. సుజనస్తవ్యుఁడు దాట్లవెంకటపతి క్షోణీతలాధీశ్వరా
నుజుఁడు గ్రాహవరంగరంగదరి సందోహచ్ఛిదాదక్షుఁడా
ప్తజనాభీష్టఫలప్రదాతయయి సీతారామధాత్రీశ్వరుం
డజశక్రోపమబుద్ధి సంపదురువిఖ్యాతిం దగెన్ భూస్థలిన్.

గీ. భూనుతసుకీర్తి జనకుఁడైబొల్చు పూసపాటి శ్రీతమ్మిరాట్సుతఁ బరమసాధ్వి
సీతమవరించె రాముఁడాసీతకరణి, రమ్యయశుఁడు సీతారామరాజవరుఁడు.

చ. పటుతరనీతిశాలియన భాసిలుతమ్ముఁడు తన్నుఁగొల్వ వెం
కటపతి భూతలాధిపుఁడు గాంచెఁదనూజులఁ గామయామినీ
విటతనుసౌకుమార్యనిధి వెంకటరాజనృపాలు శత్రురా
డ్విటపి కుఠారమూర్తిఁ జినవెంకటకృష్ణమహీశు నిర్వరన్.

క. వెంకటరాజు హరిత్సాం, కంకష పాండురయశో విలసితుఁడు గరుణా
సంకలితహృదయుఁడాజిని, రంకుశ బలశాలి యలరెనం దగ్రజుఁడై.

చ. అనుపమ దాట్లసత్కుల సుధాంబుధిఁదోఁచిన కల్పభూరుహం
బనఁదగుఁగానిచో మృదునఖాంకురనూనకు లంఘ్రిమూలకుల్
ఘనభుజశాఖలున్ గరతలచ్ఛదముల్ ననుబల్కుదేనియుల్
కవదురుకీర్తిసౌరభము గల్గునె వెంకటరాజమౌళికిన్.

సీ. కులగోత్రహరణ కౌశల శాలి గాఁడేనిఁ గువలయద్వేషంబుఁ దగులఁడేని
బహుభంగదశలఁ బ్రాల్పడి పరివర్తిలఁడేని బుధగురుద్వేషియై పొదలఁడేని
కుటిలానుగతి కుదురొకని క్రిందుపడఁడేని మధుపగుణోద్వృత్తి మలయఁడేని
శివధర్మభేదనోత్సేకంబుఁగొనఁడేని బహుధన్యతావాప్తి బరఁగఁడేని

మఖవదినవార్ధి శశిశేష మదనరామ గిరీశ లుదభోగదుర్విభృతి కీర్తివదన
సుభగతా సత్య సత్కళాస్ఫూర్తిఁ దనకు సరియనఁగమించె వెంకటస్వామివిభుండు.
ఉ. చెంగటికామధేను వరచేతివితీర్ణిమణీవతంస ము
త్సంగతలార్థ్యపేటి సరసంగల బంగరుగట్టు మందిర
ప్రాంగణకల్పభూమిరుహ మౌఁకటికల్పన సస్యరాశి ముం
గొంగుపసిండి దీనజనకోటికి వెంకటరాడ్విభుండిలన్.
గీ. దాట్లవెంకటరాట్కుమారుండానువిభుఁడు, కాకరలపూడి సత్కులాకల్పమైన
నరసరాజక్షితీశు నందన వరించె, నలవిరించి సరస్వతీలలనకరణి.
సీ. శ్రీరామపాద రాజీవ చింతనసుధారసపాన ముదితమానసుఁడనంగ
రహిమించె వెంకటరాజసుమందాను కమనీయసీంతాంబ గర్భసీమ
మతిశాలి వెంకటపతిని సీతారామరాజన్యమణి నరసరాజఘనుని
నారాయణాభిధాన నృపాలతిలకంబు నప్పలరాజాఖ్య నలరు మేటి
దనయులను గాంచె నియ్యేవురనుసుధాబ్ధి, కల్పతరుపంచకముఁ బోలెఁ గమలబాణ
సుందరుల ధైర్యవిహసితమందరుల న, మందకీర్తి గుంభితహరిత్కందరులను.
వ. అంత.
గీ. అధికధనధాన్య పుత్రపౌత్రాభివృద్ధిఁ, దనరువెంకటరాట్కుమందాను వసుమ
తీశునన్నగు వెంకటకృష్ణమహిపుఁ, డొప్పె శివరామరాజ భాగ్యోదయమున.
శా. శ్రీరామాంబికయందు నామహిధవశ్రేణీవతంసంబు శో
భాఢ్యవ్యాంగులఁ బుత్రిల న్బడసె నప్పలార్జ భూవల్లభున్
ధీరస్వాంతుని రామచంద్రవసుధాధీశోత్తమున్ సంగర
స్మేరంగ ద్విజయాంక వెంకటపతిస్వామినాథ చూడామణిన్.
వ. అందగ్రజుండు.
క. అప్పలభూపతి పూర్వక, తప్పలసితవిభవశాలి గురునిమ్నతచే
నప్పలరామముఁ బలుమగు, జెప్పలతాంతాయుధుండు చెలువముకలిమిన్.
ఉ. సాగరగభీరతా వినయ సాహస విక్రమ దాన కీర్తి తే
జోరుచిరత్వసంపదల సొంపున నిప్పటిరాజకుమారకుల్
గారిల సాటియవ్విబుధకల్పకవాటికిఁ దాల్మిపీటికిన్
జారివిరోధిశైల శతకోటికి నప్పలరాట్కిరీటికిన్.

సీ. తనమహైశత్వ మెంతయుఁ బొగడ్తకు దాటి విలసదార్యామోదవృత్తిసలుపఁ
దనయునస్ఫూర్తి సంతతమెన్నికకు మించి సన్మార్గగమనకౌశలముఁ దాల్పఁ
దనరాజవిఖ్యాతి వినుతికశక్యమై పరదరక్రోధవన పటిమఁ బూనఁ
దనధరాధిపతిత్వ మనిశస్తుతికి హెచ్చి ఘనరత్నకటకాది గరిమలూరయ
నతఁడు చెలువొందు సుకవిబృందాభినంద్య, నిజకథామందమకరంద నిర్ఝరప్ర
పూరితాఖండ కాండపంకేరుహుండు, రమ్యగుణహారి యప్పలరాజశౌరి.
ఉ. ఒక్కవిపక్షఖండమున నుక్కరినట్టి నగారి హేతి దే
యొక్కడయారె సంగరమహీస్థలిఁ బెక్కువిపక్షమండలిన్
వ్రక్కలుసేయ నిందుకయు వాడిదొలంగదు దాట్లవంశ స
మ్యక్కలశాబ్ధి శీతకరుఁడై తగు నప్పలరాజహేతికిన్.
సీ. నెరిమించు రిపులగుండియలకు గాలంబు మత్తారిసమితికి నెత్తిపిడుగు
వికటాభియాతిజాతికిఁ గాలసర్పంబు గనుసరిపగర మూకలకు మిత్తి
భీకరవైరిచమూకంఠపాశంబు దండిశాత్రవులకు దండుమారి
కఠినవిరోధిసంఘమునకు గరళంబు సమదాహితాళికి శమనదండ
మహహ గాంభీర్యశాలి దివ్యత్ప్రభాని, రాకరితహేళి యప్పలరాజమౌళి
చటులగాఢాసమాశుశుక్షణిసదృక్షు, తీక్ష్ణదుర్లక్ష్య కౌక్షేయతీవ్రధార.
క. శతమన్యువైభవుఁడు గణ, పతిరాడ్రఘునాథ భూమిపతి నందనయై
నుతిఁగను బంగారమతన, సతిగా నప్పలసమాఖ్య జగపతిగొనియెన్.
సీ. కనుసన్న మెలఁగు నేర్పునసి చెన్నగఁగాని ప్రాణేశు పేరెదఁ బాదుకొనదు
గురుగభీర రసానుగుణవృత్తిఁ దగఁగాని హృదయేశునాదల కెక్కఁజనదు
కనదవినాభావమునఁ బ్రవర్తిలఁగాని మగనిబాహులఁబెట్టి సగమొనర్ప
దతిమృదూక్తులెకాని పతిసమ్ముఖంబున బలుమారుబహువచః ప్రౌఢి నెరప
దౌర యప్పలభూవరార్ధాంగలక్ష్మి, యైన బంగరమాంగన కప్పతివ్ర
తామణికి దామరసమంది రామరాప, గాసతీ భారతీ మృగేక్షణలు సరియె.
వ. అతనియనుంగుదమ్ముఁడును సమగ్ర సమిద్రచనాదరుండు దనా
హితహరిశౌర్యసంగతుఁ డనంతగుణాధరి తాంబురాశినా
క్షితిఁ దగురామచంద్ర నృపశేఖరుఁడర్మిలి మందపాటివం
శతిలకుఁ డప్పలాఖ్యతనుజ న్వరియించెను సీతమాంగనన్.

క. అతనియనుజుండు వేంకట, పతిన్నృప మార్తాండుఁడనఁగఁ బ్రబలెనహో య
ద్భుతశోభాపటలాంధీ, కృతసంయుగరంగ ధీరరిపుకాశికుఁడై.

శా. శూరాగ్రేసరుఁడైన వేంకటపతి క్షోణీతలాధీశ్వరుం
డౌరా! వీరవిరోధిఖండనచణుండై మీఱ సౌరాంగనల్
బారుల్ దీరుదు రంతరిక్షసరణిన్ బ్రాంచన్నవీనాధిపో
దారాలింగన సంగమ ప్రథిత సౌఖ్యాయత్త చిత్తాబ్జలై.

సీ. తనప్రాపుఁగోరివచ్చిన సుధీజనముఁ దార్కొను లేమితమిఁ బాపు ప్రొద్దుపొడుపు
తనకల్మిదండ జేరిన దీనజనరాజి మదినిబ్బరపు నొప్పిమాన్పు వెజ్జు
తనదయాదృష్టిఁ జూసినవారి నెవ్వగ తీవ గమిఁ దునిమెడు వాఁడిసురియ
దనప్రేమననుసరించిన బుధావళిపేదరికపు టేనుఁగవంచు మెకము జేడు
ధళిర! యిటువంటి మేటి యీజలనిధాన వలయితాఖండధారుణీస్థలినృపాల
తిలకములలోన వాఁడెవ్వఁడగలఁ డెయనఁగఁ, బ్రబలె శ్రీ దాట్లవెంకటపతివిభుండు.

మ. హరిశౌర్యుండగు దాట్లవేంకటపతి క్ష్మాధీశబాహాసి శ
క్తి రణక్షోణిభయంకరాకృతి రిపుశ్రీవాంతరాసృగ్ఝరీ
తరసాస్వాదనవృత్తిమత్తిలి మహోద్యద్భూత భేతాళని
ర్భరహస్తాంచలతాళసంగతి నటించున్ బెక్కుచందంబులన్.

సీ. మకమధువ్రతసేవ బొదలుకల్పకశాఖ రతిమనోహరుఁ డనంగతఁ దనర్చు
విసముపుక్కిటఁబూని బుసకొట్టునహిరాజు తమిజన్నపద్మిని దవులునినుఁడు
భువనజాతవిరోధి పూర్ణిమాసితరశ్మి బహుభంగదశలఁజేట్పడు బయోధి
యాశ్రయాశనమైత్రి నలరునంబరనాతి కులగోత్రదమనుండు కులిశహేతి
సజ్జనవితీర్ణి వరరూపసరసవదన, పృథురుచిసుకీర్తి గాఢగాంభీర్యనిబిడ
బలవిరళిల నెవ్వారు ప్రతి ధరిత్రి, దాట్ల వెంకటపతికి నుదారమతికి.

ఉ. గణపతి రాజవంశఘన కంధిసుధాకరుఁడైన నర్సరా
ణ్మణితనయన్ బ్రభూతనయ నవ్యసమస్తగుణాలవాల స
త్ప్రణుతసుశీల నచ్చమఁ గరగ్రహమూన్చి విరోధిభూమిభృ
త్తృణశిఖి దాట్లవేంకటపతి ప్రభుఁడ ద్విజకోటికై వడిన్.

మ. అనఘశ్రీనిధి దాట్లవేంకటపతి క్ష్మాధీశ్వరుండాత్మనం
దనుఁగా వేంకటరాజసోదరు గతత్రాసోదయున్ సజ్జనా

వను శ్రీవేంకటకృష్ణునాగమవిధివ్యాదిష్టవృత్తిం గొనెం
ధనధాన్యాంశుక భూప్రదానముల విద్వద్విప్రసంఘంబు దన్పుచున్.

చినవేంకటకృష్ణనరా, వనజాక్షీరమణుఁ డొప్పె వర్ణితదోర్ఘా
ఘనశౌర్య దావపావక, జనితశిఖా దగ్ధవైరి జనకాననుఁడై.

ఉ. వేంకటకృష్ణభూవరుని విశ్రుతకీర్తికి సాటిఁబూన వా
క్శంకర పంకజాహితులు జాలక యోడఁగఁబోలుఁగానిచో
నంకిలిదాల్చి వారలనయంబు శిరోజ శిరోధికాంశు వ
క్షాంకరుచిచ్ఛలంబున సమగ్రత రాపయశంబుఁ గాంతురే.

చ. రతిపతియే శుభాకృతిఁ బురందరుఁడే చిరభూతిఁ గర్ణుఁడే
వితరణశాలి దాట్లచినవేంకటకృష్ణనృపాలు నెన్నఁ జో
రతిపతి యే శుభాకృతి పురందరుఁడే చిరభూతి కర్ణుఁడే
వితరణశాలి యంచుఁ బృథివీస్థలి నెంచు సుధీసమూహముల్.

మ. జలజారాతిమదిన్ గ్రసించె జలముగ్గాలంబు మెండైన శం
డలలోఁ డాగెఁ దృణంబునోరఁ గరచెన్ జంభారిగోరత్నమా
కులపాటుంగొనెఁ గల్పభూరుహము లోకుల్ మెచ్చ శ్రీదాట్ల స
త్కులుఁడౌ వేంకటకృష్ణుదాతృతకుఁ జేతోభీతి వాటిల్లఁగన్.

మ. వెలసెన్ వేంకటకృష్ణభూపతి భుజావిర్భూత శౌర్యోజ్వల
జ్జ్వలనార్చిం బ్రభవించు వైరిపురభస్మం బూని యాత్మీయని
ర్మలసత్కీర్తికి సాటిరాఁ బెనఁగుఁ దారాభర్తవక్షంబునం
గలదుర్వారకళంకకాళిమ దొలంగ న్వాస్నెఁగావింపుచున్.

ఉ. శ్రీకరపూసపాటికుల సింధుసుధానిధి రామచంద్ర ధా
త్రీకమనాత్మజాత యువతీమణి సద్గుణరాశి నుత్తమ
శ్లోక వరించె భద్రమను శోభివచఃకలనాని రస్తద
ర్వీకరమాళి దాట్లచినవెంకటకృష్ణ నృపాలుఁ డర్మిలిన్.

క. చినవెంకటకృష్ణక్షితి, జనపతి భద్రాంబయందు సౌందర్యరమా
వనజాంబకు వెంకటపతి, మనుజేంద్రుం గనియె సుజనమాన్యున్ ధన్యున్.

గీ. తమ్ములిరువురుఁ దను సంతతమ్ము నుచిత, భక్తి సహితమ్ము గాఁ గొల్వఁ బరమభోగ
భాగ్యములమించి సజ్జనప్రణుతిగాంచి, పుడమిఁబోలుపొందె నప్పలభూవిభుండు.

మ. విభవేంద్రశ్రీఁ బ్రభవించి రప్పలమహాలక్ష్మీజాని కయ్యిందిరా
నిభ బంగారమకిష్వ రాత్మజులు సన్మిత్రప్రతీకాశ కీ
ర్తిభరుల్ వెంకటకృష్ణ వెంకటధరాధీశుల్ సుధాంభోధిఁ గౌ
స్తుభచింతామణులట్టులన్ సహజతేజోదాన ధౌరేయులై.

క. వెంకటకృష్ణక్షితిప వ్రు, గాంచుఁడు విలసిల్లె గువలయావన సునిరా
తంక కళాస్ఫూర్తి విభ, యంకర సంచారకళలయందగ్రజుఁడై.

సీ. భుజవిక్రమకు మాభూతికీర్తులకీవి పంచాస్య గోరాజ పటిమఁదాల్చు
నీతిదాతృత్వ సూనృత ధైర్యములకల్మి కాలకంధర ధర్మశీలఁగాంచుఁ
బటులనూబలక శాపప్రజ్ఞా కృతులబ్రహ్మ మరువీశ్వరాత్మ భూగరిమలారయు
వచనగభీరతా రుచిదయామహిమ లమృతాబ్ధిగురుధామసమతఁ బూను
నౌర యితఁడనవెలసె దిగంగనారు, ణాంశుకీభూత తురగకురాగ్ర దళిత
రాజితాహిత భూపాబ్జరాగ పాంసు, పాళి వెంకటకృష్ణభూపాలమౌళి.

చ. అలఘుతరాంబకానలశిఖాభిహతిన్ సమదాతనుద్విష
జ్జ్వలదవలేప జృంభణము వాపిసమంచితగోత్ర ధర్మకౌ
శలఘ్నతిగ్మో యహీనగుణసంపద రాజవతంసుఁడోయనన్
వెలసెఁబో గడ్తు దాట్లకుల వెంకటకృష్ణ నృపాలుఁడుర్వరన్.

సీ. పెనురాయిపెలుచ మూపునమోచుకొని క్రుంగబడి యప్పళనునుంగు బమగుఁ దెగడి
కలితమదాసన్న గండాప్తిఁ దమయొడల్ దారెరుంగని మహోద్ధతులనొరగి
పావవిస్ఫురణ చొప్పడియున్న భోఁగ దవలనికరోరాత్ముల చనువుగోని
వినినగానకకన్న పినకకోరల విసంబెడలఁజిమ్మ కుమాని నీసడించి
ప్రమద మిగారాత్త రత్నగర్భాపురంధ్రి, మానితైశ్వర్యనిధి నప్రమత్తసరస
హృదయ మృదుభాషణాస్పద వచనకలన, దాట్ల వెంకటకృష్ణభూధవునిజేర.

ఉ. లాలిత దాట్లసత్కుల కళానిధి వెంకటకృష్ణ భూవరో
ద్వేల యశస్సుమగ్రరుచి విశ్రుతభూతి నిరూఢదోర్బల
శ్రీలసమాన మేధలానరించు మెఱుంగులు గాంగభంగ రిం
ఛోళికి నంశుమాలికిఁ ద్రిశూలికి గాలికిఁ దమ్మిచూలికిన్.

సీ. ఏమేటిసంపత్తి ధీమదార్యారామ సంతానమునకు వసంతసమయ
మేధీరుభుజయష్టి సాధుకీరకలాపమునకు మంజులఫలస్ఫురిత శాఖి

యేధన్యదాన మహీన దీనార్థి హృత్ప్రమదాబ్ధికిఁ గళానిధానబింబ
మేపుణ్యచారిత్ర మెంతే కవీందిందిరములకు మధురమరందలహరి
నతఁడు చెలువొందు నగధీరుఁ డరివిదారుఁ, డభినవాకారుఁ డనవరతాన్నదాన
శూరుఁ డధ్యాత్మవిద్యా విచారనిరతి, శాలి వెంకటకృష్ణ భూపాలమౌళి.

చ. విమలయశుండు దాట్లకులవెంకటకృష్ణుని శౌర్యవహ్నికిన్
సమధికపాణిఖడ్గకులిశంబునకు న్మదవైరిలోకరా
జ్యములతిమాత్ర నిస్తులతరాజ్యములయ్యె దురాగ్రహోన్నమ
తుఱమతి నృపాలగోత్రములు గోత్రములయ్యె జనుల్ నుతింపఁగాన్.

సీ. అతనుశాత్రవగర్వహరణదీక్షామూర్తి నలరారుట మహేశుఁడగుట యరుదె
యసమానవనిధాన సమృద్ధివెలయుట రాజరాజఖ్యాతిఁ బ్రబలుటరుదె
యకూర్ర నరరక్షణాసక్తి నెసగుట పురుషోత్తమస్ఫూర్తి నొరయుటరుదె
పరచక్రవర్ధనప్రౌఢి దిపించుట భాస్వత్సమాఖ్యచేఁ బరగుటరుదె
యనుచుఁ గవిబుధులెన్నఁ జెన్నలరి దిగ్వ, ధూకచకుచాగ్ర భూషిత శ్రీకరైక
కీర్తిముక్తాఫలుండు రక్షితవనీప, కాళివెంకట కృష్ణభూపాలమౌళి.

చ. విరహితశక్తి శాత్రవులు వెంకటకృష్ణున కాజినోడి భూ
ధరములకెక్కియు న్భయముఁదాల్తురు దారలకంధరామనో
హరతఁగటీతటీగరిమ నారురుచుల్ బొమలందమెంచి త
ద్వరజయశంఖచక్ర కరవాలశరాసన శంకితాత్ములై.

చ. విలసితమూర్తి దాట్లకుల వెంకటకృష్ణ విభుండు మర్త్యమా
తృలకుసిరుల్ ఘటించి కృపతో జలమృత్పల లత్వగ్స్థిదా
తలఁదల వంపజేసినని తజ్ఞులు సారెకు వేయునోళ్ళఁదా
రిలఁగొని యాడఁగావిని కవీశ్వరులైరి కవీశ్వరుల్ భళీ.
స్థిరతరసుకీర్తిశాలి కల్దిండివంశ, వరుఁడు వెంకటరామభూవరుని సాధ్వి
సుగుణసీతమకుజనించె సుందరాంబ, వార్ధిఁబొడమిన మందారవల్లిబోలె.

శా. శ్రీమద్వెంకటకృష్ణభూపతి వరించెన్ వేడ్కనాసుందరాం
బామత్తద్విపరాజయాన రఘురామక్ష్మావిభుం డుర్విజా
రామారత్నముభంగి శంకరుఁడుశర్వాణింబలెం దాతనా
ణీమానేక్షణకీర్తి లోకమభినందింపన్ సితుల్ మెచ్చఁగాన్.

క. పతివిహితకార్యకరణశోభనగుణావలంబ విలసిల్లె శ్రీసుందరాంబ ధరిఁ
పుట్టినింటికిఁగండముల్ మెట్టినింటి, కవనిఁ జెలితనమునుగౌరి నపహసించి.

సీ. సజ్జనస్థితియోగ్య సౌభాగ్యలక్ష్మీధురంధరతాస్థితి రతియకాదె
మహనీయతరసుధామధురవాక్య విశేషరచనావిభూతి భారతియకాదె
యాత్మనాయకసపర్యాభక్తి భావనోచితమనోగతి నరుంధతియుకాదె
హితబంధుజనమనస్స్పృహణీయశాశ్వత సంపదున్నతిరమా సతియకాదె
యనుచుఁ గొనియాడ నెగడె రాజాధిరాజ, దాట్లవెంకటకృష్ణ భూనవుని సాధ్వి
బుధజనసురద్రువల్లి సుభూమితల్లి, సురచిరగుణావలంబ శ్రీసుందరాంబ.

గీ. సుందరాంబయందు సుతనులక్ష్మీనరసాంబసుతుని నప్పలాఖ్యమతియు
సీతమాంబధూటి జెందె వెంకటకృష్ణ రాజపుంగవుండు దేజరిల్లు

ఉ. అనయశాలి తమ్ముఁడుగుణార్జవరమ్యుఁడు బంధులోక స
న్మాననఘనుండు భోగశతమన్యుఁడు ధన్యుఁ డుదారరూప లీ
లానిధి కీర్తిఁద్విశకశాంధి వెంకటరాజమేదినీ
జాని కవీశ్వరుల్ పొగడఁజాలరు వాక్కున నమ్మహాత్మునిన్.

సీ. తనతనూసుకుమారత మనోజ రాజరాజకుమార రాజి రాజసము దెల్పఁ
దనమహోన్నత శతార హరికిశోర మయూరగమన గౌరవము జూపఁ
దననిరంతరదాతృత ఘనాఘనసుమాఘవనవనీకామధుఘ్నత నింపఁ
దనసముజ్వలసమాఖ్య నవారవిందచందన శరత్కాందకుందరుచి దాల్పఁ
దనమనోవార్య గాంభీర్యధైర్యపటిమ, లమృతకూలంకషాధిప శమనదమన
శైలలీలాపరిస్ఫూర్తి నోలి నెరపఁ, దనరె వెంకటరాట్కుమారుండాను విభుఁడు.

సీ. తనువెల్ల విషపుంజమని పయోనిధి రోసి తృణమండయని రెల్లుఁదోలఁగనడఁచి
గతిలేనివాఁడని క్షితిధరాగ్రిణిఁబల్కి కుడిజికుక్కనని సంకుసాబగు దెగడి
పాపజాతియటంచు ఫణిరాజు నిరసించి ముసలియంచు హలాంకుఁ గసరివైచి
బహుభాషిణియటంచు భారతినెగ్గాడి గుహనీగునని హరిణోదమునెంచి
యఖిలబుధలోకనుతిపాత్రమై యఖండ,పద్మగర్భాండభాండ సంభరిత విమల
తరసుధారాశినాఁబొల్పుఁ జిరసుకీర్తి, గలసుకృతి వెంకటకుమాతలవిభుండు.

ఉ. భూనుతకీర్తి కాకరలపూడి కులాంబుధిచంద్రుఁ డార్యర
క్షానిపుణుం డహీనగుణసాగరుఁ డచ్యుతరాము నందనన్

జానికమన్ దయావినయశాలిని వెంకటరాజమేదినీ
జానిపరిగ్రహించె సిరి శౌరివిధంబున నార్యులెన్నఁగాన్.

అప్పల క్షితీశ్వరాచ్యుతరామరా, జులనుఁ గాంచె సకల సుజననుతుల
విభవకీర్తి శాలి వెంకటరాట్కుమారం, డానువిభుఁడు తనదు దారవలన.

హృద్యానవద్యసురేంద్ర సాంద్రవిభవవైభవాకరము శ్రీధర్మవరము
సకలవేదపురాణ శాస్త్రప్రవీణవిద్వజ్జనోత్కరము శ్రీధర్మవరము
సమరబాహాటోప శాత్రవభూపచేతస్తాపకరము శ్రీధర్మవరము.
ఫలపుష్పపల్లవ పాదపశోభితోద్యానబంధురము శ్రీధర్మవరము
నిరుపమాగార గోపురావరణ హర్మ్య, నిర్మితామూల్య కల్యాణ నిఖిలరత్న
కాంతిసంతాన పరివృతాశాంతరము స, దాసుజన మనోహరము శ్రీధర్మవరము.

శా. తనకాధర్మవరాఖ్యపట్టణ రమాతన్వంగి సాక్షాత్కరిం
చి నిజార్చా పరతంత్రియై మెలఁగె నాఁ జెన్నొందె శ్రీసుందరాం
బ నవీనానుపమానభోగములఁ దేర్పం దాఁ జనస్రంబు నిం
పెనయన్ శాశ్వతభూతి వెంకటమహాకృష్ణప్రభుం డచ్చటన్.

మ. అనువొందన్ రతిసుందరీ నయన పద్మామోద సంపాదనా
తనలీలాన్వితుఁడై మహోగ్రరిపుజాతస్పర్థియై లోకవ
ర్ధనకారి ప్రతిభాధురీణ సుమనోధర్మాత్ముఁడై బాంధవా
ర్యనుతిన్ వెంకటకృష్ణభూపతి మహీరాజన్య కందర్పుఁడై.

ఒకగోత్రధర్మ ముత్సుకతాప్తిఁ బూను నేరుపుఁగన్నఁ దని పౌరుషమదెంత
యొకనరునెట్టకేలకు ద్రోచివేచి రంజిలుచుండుసతని దాక్షిణ్యమెంత
యొకపంక్తిగఱు వాజి నౌడుచు బల్మి వహించి దీపించునతని యాటోపమెంత
యొకతరి నొసఁగివిల్వ కొఁగిగర్విలుచుఁ గొండలనీఁగు నతనిదానంబదెంత
యనుమనగుభవ హరిరామ ఘనులనిఖిల, గోత్రనేత్రకన్మూర్తి జాతుక్కసరక్షు
బహుళరిపుపంక్తి గళహృతి బహువితీర్ణి, నెసఁగు శ్రీదాట్ల వెంకటకృష్ణవిభుఁడు.

శా. పటుదాతృత్వ గభీరతా వినయ సంపద్విక్రమ శ్రీలనో
కట మందారసరస్వదాంగిరస పాకద్వేషి పాదాబ్జినీ
విటులీడౌదురుగాక యన్యులెనయే వెయ్యేల శ్రీదాట్ల వెం
కటకృష్ణక్షితిపాలమౌళి కరిలోకగ్రావ దంభోళికిన్.

సీ. తనయురంబునఁ బాదుకొనినరంగైడలంగ రేరాయఁడాననశ్రీవహించెఁ
దనమూర్తి మధుపాప్తతజనించు సడిబాయ వెలిదమ్ములు కటాక్షవిభవమూనెఁ
దనపంకజత్వ నిందానష్ఫూర్తి కొలగఁగ వలయురి గళగౌరవమున మెలఁగెఁ
దనసన్నిహితగండ దశలరట్టుమగరాజిత హిమాద్రిలుపచాకృతిఁ గనర్చెఁ
బారదముఁ బాఱఁదరమికర్యాగరజము నదనలఁ బికోహనుకల్పుఁ జైదరఁజిమ్మ
యొసగుశ్రీడాట్లవెంకటకృష్ణ భూవర, మణిశిఖానుణిసత్కీర్తిమానవతికి.

ఉ. సుశ్రీయుస్సుకుమారగాత్రుఁ డురుతేజోమిత్రుఁ డాశాతటీ
విశ్రాంతస్థిరకీర్తిసంతుఁడతి సంవిన్నిర్మల స్వాంతుఁడౌ
రా? శ్రీమంతులకెల్ల మేటియనఁగా రాజన్మహారాజరా
జశ్రీ వెంకటకృష్ణభూరమణుఁ డాచంద్రార్క మింపొందెడున్.

— షష్ఠ్యంతములు —

క. ఏతాదృశగుణమణికి న, రాతిద్విపసృణికి బంధురాజిముఖసరో
జాతనభోమణి కపఘన, జాలమహాబలవిధూత సావీరణికిన్.

క. లలనాస్మితునకు సంగర, తలనానాహితవనీవిదళన నాతిదవ
జ్వలనార్చిస్తుల నాగ్రహ, కలనాద్భుతవదనునకు జగద్విత్తునకున్.

క. అజభామాహిమధామా, భుజభామానిత సుకీర్తిభూషితునకు నూ
రిజనాదృతశుభమతికి ర, విజనాకద్రుమవితీర్ణి విభవోన్నతికిన్.

క. కరుణామరందలహరీ, భరణకటాక్షారవింద భాసితవదనా
గ్రిరసోదంచితవాక్యమ, ధురతాపరిహాసిత వాగ్వధూ రమణునకున్.

క. భీమాహితసమరధృతి, శ్రీమతికి మనోజ్ఞరూపజిత రతిపతికిన్
శ్రీమద్వెంకటకృష్ణ క్ష్మామండలపతికిఁ బుష్ట సజ్జనతతికిన్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన విజయనందనవిలాసంబను మ
హాప్రబంధంబునకుఁ గథాప్రారంభం బెట్టిదనిన.

—(o)—

— కథాప్రారంభము —

చ. స్థిరఁదగ నేలు ధర్మనిరతిన్ జనమేజయు భూతలేంద్రుఁడ
క్షరిపురి రాజధానిగను గౌరవవంశసుధాకరుండనం
బరగియరుల్ దలంక ఘనమార్గ పరిభ్రమశైలవృత్తి మే
దుర సుమనః కదంబ పరితోషణకారికళా కలాపుఁడై

చ. అతఁడరి భీమవిక్రమ సమగ్రిత జీవనరాశి వేష్టిత
క్షితి భరణప్రవీణుఁడయి చెల్వువహింపఁగ నిట్లుగొల్వునం
దతులతపోమహత్వనిధి యర్యమతేజుఁడు శాంతవర్ణనా
న్వితుఁడగు పైలనామక మునిప్రవరుండొక నాఁడువచ్చినన్.

క. భూరితరభారతకథా, పారంగతు సుగుణసాంద్రుఁ బైలమునీంద్రుం
జేరిజనమేజయుఁడు నయ, మారఁగఁ బ్రణమిల్లి భక్తి నాతనికనియెన్.

మ. అనఘా! చా సకలశ్రుతిస్మృతి, పురార్థంబుల న్నక్రము
ఖ్యానలింపాముల భూరిసంభ్రమ రసాకారాంతాత్ముంజేసి యొ
య్యన నస్మద్బహుజన్మసంచితము పుణ్యం బెట్టిదో మీరలిం
పునఁ జొచ్చేటికి నేగుదెంచితిరి సంపూర్ణానురాగంబునన్.

క. మీరాక సకల శోభన, కారణమిష్టార్థ సిద్ధిఁ గాంచితిని విప
ద్భారంబెడఁ ద్రోచితి వి, స్ఫార శ్రీసుగుణసాంద్ర పైలమునీంద్రా.

క. ఘనుఁడగు వైశంపాయన, మునివరునన శేషధర్మములు వింటిని నా
విననియదిగలదొకటి దా, నిననాకెఱింగింపవలయు నేరుపుమెఱయన్.

ఉ. పుణ్యకథాప్రసంగము లపూర్వములైనవి తెల్పువాక్యమై
పుణ్యము నీక గల్గునని బుద్ధినెఱుంగుదు విష్టపత్రయీ
గణ్యుఁడు సీరిపుత్రి బలఘస్మరగుప్తాత్రిన కుగ్రశాత్రవా
రణ్యదవాయితాకృతికి రాణిగఁజేయు చరిత్రిచెప్పుమా.

వ. అనిన జనవల్లభున కత్యంత మాధురీధురీణవచనంబుల నమ్మునివల్లభుం డిట్లనియె

క. విను సావధానమతివై, ఘనవాహనుపట్టిపట్టి కళ్యాణకథన్
విన నదిశ్రవణంబులక, త్యనుపమితాక్షీణ సంభ్రమాపాదియగున్.

ఉ. వెన్నునియాజ్ఞ ద్వారవతి విశ్రుతమద్యకవాటగోపురా
భ్యున్నతసాలసౌధముల భూరిమనోహర నూత్నరత్నదీప్తి

న్నలువొందవాకపురి దీనికిఁ దీటెయనంగ బుద్ధిసం
పన్నత విశ్వకర్మ యసమానచమత్కృతిఁ జేసెఁ బేర్కొనన్.

సీ. ప్రాకారగోపుర బలభిన్మణిద్యుతుల్ కారుమొగులచాయఁ గడకుఁ ద్రోయు
మందిరకురువింద మణిబృందదీధితుల్ జగలుమానికము దేజమ్ముఁ గ్రమ్ము
గుహ్యగారుత్మత గురుకాంతి సంతతి ప్రొద్దుబాబాడాలు పొలుపు దెగడు
సౌధహీరకలాప సమధికరోచులు పండువెన్నెలనిగ్గుఁ బారఁజిమ్ము
సౌధశిఖరాగ్రవిరచిత, చర్మకలశతటవి కీలితవిమలముక్తాకదంబ
రుచిర మాభూతతారకా, నిచయ మన్నగరి విభవ మెన్నఁదరమె వాగ్వరునకైన.

చ. పురహరి నీలసౌధములు బొల్చుతదంతర ఖేలదైణదృ
గ్వరచరణాబ్జనూపురరవ స్తనితభ్రుకుటీంద్రచాపకా
యరుచితటిత్కచాగ్ర నవహారఘనోపల ఖండలీ నిరం
తరగతి ఘర్మబిందుజల ధారలచేస్తనయిత్నులో యనన్.

ఉ. తేటగు నిల్వుటద్దముల తేజమునందగు సాలభంజికల్
చాటిలు నిద్దపుంగరుడ పచ్చల కంబము లాయతోజ్జ్వల
స్ఫాటికవేదికల్ చలువ చప్పరముల్ మణిమంటపంబు లె
చ్చోటను జూచినన్ నగరిసొంపు గణింప విధాత రూపునే

క. పురసౌధ కవాటతట, స్ఫురదురు మణిబింబ దంభమున వానాది
గ్వరనికరము దౌవారిక, గరిమన్విలసిల్లు దేవగణము నుతింపన్.

ఉ. భుక్తికిముక్తికి న్నెలవు పోల్పగ నిందుజనింతమంచు నా
సక్తిసుధాంధసు ల్సకలజంతుమిషంబున దోపఁజూచి సు
వ్యక్తినథోజగన్నిలయు లన్నగరీపరిఘాంతరాళ వా
ర్వ్యక్తిఁ జరింపుదుండ్రు హృదయోదిత సంభ్రమజృంభమాణులై.

శా. హారామ్ముల్మణి గోపురాగ్రముల నేపారిద్దున్ నిలింపుల్నితాం
తారామస్ఫుట సూనగుచ్ఛమకరందాసారశైవాలినీ
తీరాంభస్సరసీవిహారముల నెంతేనిర్గతశ్రాంతి నా
యారన్నిల్చి సుఖింప్రుచుం డ్రనుదినం బుత్సాహయుక్తాత్ములై.

చ. జిలుగుపసిండి ప్రాతపనిఁ జెన్నగు మేడలఁ జంద్రకాంత మం
డలరుచి మద్దవాకుముల డగ్గరిసారెకుఁ దొంగిజూచు క

న్యలము ఖలత్రికోడ మనువాపగ దమ్ముఁ గానిచోధరా
స్థలినవి యేలతాల్చునయశంబు మిళిందఘృణిచ్ఛలంబునన్.

చ. నగరిప్రవైభవోన్నతిఁ గనంబడు నప్పుటభేదనంబునన్
మృగనయన ల్గడంగి విపరీత పరీతముల న్ద్రివిష్టపా
ధ్యగణిత కాంచనస్థగిత హర్మ్యతలాంతిక సూర్యకాంతుల
న్నొగిలి చరింప్రుచుందు రనూనసుధాంశుశిలాలయంబులన్.

ఉ. ఉన్నతసౌధ హీరకుదలుజ్జ్వలసాల వినీలకాంతులు
ద్యన్నిలయాబ్జరాగ ఘృణులంబరవీథిఁ దగన్సుధాంధసు
ల్సన్నుతదేవ సింధుజలజాతహితప్రభ వా సరస్వతు
ల్సన్నుగ నిందుఁ గూడెనని బల్మరుగ్రుంకిడఁ జూతురాదృతిన్.

చ. పురిఁ బుషితాహి భుక్ప్రకరముల్మణి కాంచనసౌధగోపురో
పరివెలయన్నిశాశ్వగళ బద్ధభుజంగము జాలభీతిలోఁ
గెరలునటంచు భానుఁడిరగ్రివలఁ బోవఁగ నాటనుండియు
న్నరణిప్రసిద్ధిగాంచె నయనద్వయసౌజ్ఞజనుల్ గణింపఁగన్.

బలభేది వీటిసతులకు, గలిగినజవ్వనము సోయగము దిగిచిపురీ
లలనల నమర్చిశతధృతి, యలరెఁదనఁ జనులు చమత్కృతియాకాలియున్.

సోమునికళలో మెఱుఁగిడు, కాముని యలరంప గములో కాంచనశోభా
శ్రీమెఱయు ప్రతిమలో యనఁ, గామినులన్నగరి బెంపుగాంతురు వెలుచన్

నానావిధ ఫలపల్లవ సూనలతాపుష్పహారశోభితనికటో
ద్యాననికుంజముల నిజాధీశులతో మెలగుదురు పురీందునిభాస్యల్

మ. పరగన్నాల్గుమొగంబులన్ విధిత్రయీపారాయణాసక్తిఁ జె
న్నారయుంగాయది యంతసేప నిపురప్రోద్యన్మహీలోకని
ర్జరులేకానన పంకజాభ్యసిత శశ్వద్వేద వేదాంగత
త్త్వరహస్యార్థ సమగ్రులై సిరులశేవంబొల్తురెల్లప్పుడున్.

మ. అరినిర్భేదనశక్తి సత్పథచరత్వారూఢి లోకైక సు
స్థిరసోమాబ్జసమాఖ్య ధూరిసుమన శ్శ్రేణీ మనోహారకృ
ద్వర సంపూర్ణకళాప్తత స్తవలయోత్సాహప్రధానంబు నం
బురరాజంబున రాజమండలము పొల్పుంగాంచు నత్యున్నతిన్.

మ. నవసంఖ్యాకములౌ నిధానములతో నల్వొంది తామిట్టి శ్రీ
తువిధిన్ మాన్యతఁగ జేడటంచు ద్రవిణస్వామి న్నగంజాలిపె
కఱవుసంఖ్యల్ గలవిత్తమొక్కొక్కరు తా రార్జించి మిత్రావళిన్
భువి శ్రీమంతులఁజేయు చుందురతివిస్ఫూర్తిన్ గిరాటుల్ విభున్

చ. పితృపతికొక్కఁడున్న పురభేదికి నొక్కఁడె వృషంబు రేవతీ
పతిపతికొక్కఁడె నాగలి పసన్ బరికింపఁగ నట్టివార లే
గతిగృషి జేసిభూమిప్రజఁగావఁగ నేర్తురటంచు తత్పుర
స్థితపదజాల్ హసింపుదు రనీర్ష్యవి నిశ్చలవైభవోన్నతిన్

సీ. దివిఁబాసి గ్రహరాజి భువికేగు దెంచెనా విపణివీథుల రత్నవితతు లమరు
నురుకీర్తివలగంధ గిరివీడి వచ్చెనా యులదు కోటల గొప్ప మొలక లమరు
తటిదుత్కరము సచేతనరీతిబోచెనా నభవయః ప్రమదాజనంబుఁ దనరు
బలవైరి పెక్కురూపులు దాల్చి పొల్చెనా నాకమనీయ రాజవర్గంబు లొప్పు
భువనభయంకరి యనంతభూరితనువు, లెత్తి విలసిల్లెనా మహోదాత్తబాహు
శౌర్యధౌరేయ సద్భట సంఘమొనరు, రమణ బెంపొందు నమ్మహారాజధాని.

గీ. హరివలగ్నలు మీనకటాక్షసరణు, లళికచలు కార్ముక భ్రూవిలతాభిరామ
లును ఘటస్తనలుగుటఁ జేకొఁనగఁ దత్పురంబు వెలయాండ్రు సౌభాగ్యరాసులై

సీ. పసగుబ్బుఁ నీవండ నొసగదే చెలి వెలయీక నాదండ నీకేలగల్గు
ననబోఁడి వలువ గప్పినవి పూబంతులా యౌవనవతి పిన్నియును చేనంటవలదు
రొలనాగ యీతమ్మి నేనాసఁ దావులానెద మున్న యొకడు కొన్నదిసరసుఁడ
చెలిపలు దొరగుల చేనమ్మ చూచెదు కల్వలా కొనలేనికాంక్షు యేల
కెలది కాంచనమాలిక వలెనటన్న, బుధషరత్నంబునకుఁ దక్క నొరులకమ్మ
ననివిటులతోడ నర్మోక్తులాడికొనుచు, ననుదినము పువ్వులమ్ముద్రు రతివలచట

సీ. కరపాళి పుష్కర సరిదంబువులు గ్రోలునన్న చోనున్నతులెన్న నేల
యతిదీర్ఘదంత సంహతిఁ గొండలు బెగల్చునన బల్మికల్మిఁ జేకొనఁగనేల
జలధుల రొంపిగాఁగలఁ పఁజాలునటన్న రోషవిస్ఫురణవాక్ప్రౌఢి నేల
పుడమిబాతాళంబు బ్రుంగదొక్కునన నంగ భూరిమదోద్వృత్తిఁ బొగడనేల
యనుదు జనులాడ నైరావతాద్యశేష, హరిదిభంబులఁ దమసాటిఁ బొరయనీక
నగరివీథుల ఘంటికానాదమెసఁగ, సంచరించు మహోద్దామ సామజములు.

క. ఇరునినప్పలఁ బడదోలియు ననితదీయ, హరులనిరసించి పవనునికంటె నధిక
జవమున గమింపులతత్వంఁ దశ్వముల జూచి, దేవతాశ్వంబు వెలవెలబోవుగాదె.
ఆనగరంబునకధిపతి, యై నెగడున్ హరి మనోభయానకసం
యన్యానాసురసేనా ధర, దానామ్బుత శక్రబిరుద దర్పోద్ధతుఁడై.
లలితారుణ హాలాహల శిరోధఘనశిరోగృహ మేను లేమేటి ప్రేక్షణంబు
లతులితశ్రుతిశిరో వ్యాహారసరణిమే యుత్తమోత్తమునిపేరోలగంబు
బహుళవిశ్వంభరా భరనిర్వహణభోగి యేదయాగుణశాలి మృదులశయ్య
యభివర్ణనీయసు ధార్ణోనిధాన కన్యక యేమహాత్ము మోహఁపు పురంధ్రి
యతఁడు దగుఁగఁ సభౌమ మురాద్యశేష, యామినీచరసమవర్తి యక్షినుతాంఘ్రి
తామరసుఁ డాశ్యభక్తభయమయార్తి, త్రిభువనఖ్యాతకీర్తి శ్రీకృష్ణమూర్తి.
ఆకృష్ణుఁడు, నిజహితకా, ర్యాకలనమెలఁగ నిచ్ఛలామోదరస
ప్రాకృతమానసుఁడై యు, ల్లోకముదనుఁ బొగడఁగాఁ బఱుఁడిం పొందున్.
మనికులకామినియల, కాముని సతి వగపు సోయగము జవ్వనమున్
మెఱయఁ బొగడికఁగని, శ్రీయించున్ మించుబోలె రేవతియనఁగాన్.
రేవతియందధిక, శ్రీరమ్యశరీరఁ బుణ్యశీల గుణలతాం
తారామ సీరి యొక్కరు, మారిక శశిరేఖ లోకమాన్యం గనియెన్.
కనియాతఁడు తదుత్సవాప్తి నఖిలక్ష్మా నిర్జరానీకమున్
ధనధాన్యాంశుకభూషణాదిక పదార్థశ్రీలనత్యంతమున్
తనివొందింపుచు దన్ముఖోదిత శుభోదర్కోక్తిఁ జెన్నొందమిం
చెనగా రాతిప్రకీర్తి నటనవైచిత్రిస్ఫుగద్గీతముల్.
బాలిక చకోరవదనంబుల, కేలికయై చంద్రరేఖ చాటికెదుగు మవిద్యా
నాళికపాళిక మదనుని, వాలిక పూముకిసనిగడి వన్నియకెక్కెన్.
ఇంత.
అపమానోన్నత సౌధఖేలనసరోజాక్షీ ముఖవ్రాతల
వ్యసురదుష్ప్రపనవోన్నమధ్య భ్రమరమాలానీక జీమూతన్న
త్యసమజృంభితపోషితాహి రిపుసాంద్రీబార్య సంఘాతమా
నసవాంఛాఫలదాన విస్ఫురణమిందిప్రస్తమొప్పున్ భువిన్.
పుడమివాల్గంటికేపుడు భేదనము మనోహరగకాంచితహార తరళమయ్యో
సకలవిద్వత్సుస్వాపత్సంఘాతమున శేఖరమల్లి యీపులరతనమయ్యో

హల్లసన్మాధవీ సుపల్లవాజాతి కేళిపట్టణో త్తంసము పవనమయ్యె
ననవద్యహృద్య విద్యానటీమణికి నగరశిఖారత్నంబు ఖురళియయ్యె
సర్వభువనభయానక స్థానదటుల, దోర్దండగౌరవగాహ విక్రమద్యోతమాన
వైరిగిరికోటికేవిఁడు వజ్రమయ్యె, ననగనప్పురికెలఁగు లోకాభివినుతి.

మ. అమితశ్రీ నిరతానమజ్జలధిమధ్యాఖర్వసర్వంసహా
ప్రమదాధీశకులాను బింబనిరుదంబ ద్యోతమానాబ్జరా
గమణీచిత్రితనూత్న పాద కటకాకల్పాభిరాముండు దా
రమనీషానిధి ధర్మజుం డలపురిన్ రంజిల్లు సత్యస్థుఁడై.

వ. ఇట్లఖిలజనమనోహరుండును విద్యావిక్రమ వివేక వినయ వితరణ సంపద్ద్యో
తమాన మానసుండునగు నప్పాండవాగ్రజుం డఖండ బలతేజోభిరాములగు భీమపా
ర్థాదిసహోదరులం గూడికొని సుఖంబనుభవింపుచున్నయెడ నొకనాఁ డర్ఘ
కసర్వమణిమంటప వృతనిజాంతఃపురంబునం గనకాసనంబుననున్న సమయ
డాయవచ్చి యానందకందళిత హృదయారవిందయై నిజసుందరీరత్నంబగు
ప్రభద్రోచిత సవినయ యుక్తభాషణంబుల నిట్లనియె

గీ. మనుజలోకనాథ మానితకరుణాస, నాథ యింద్రపుత్రి నళినమిత్రి
తేజ దీనకల్పభూజ నాకొక్కతలంపుఁగలదు చిత్తగింపవలయు.

మ. తలిదండ్రుల్ మణిభూషణప్రభృతి సత్కారంబులం బంప న
ర్మిలి నేనిందులకేగుదెంచి భవదంఘ్రిద్వంద్వసేవారతి
న్నెలువొందం బహువాసరంబులరిగె న్నేఁడేగి పిత్రాదిబం
ధులనేమంబు లెఱింగి వేగఁజనుదెంతున్ మీరలంపందగున్.

ఉ. జలధిపారభూమి ధరజాతల మైగల సోయగంపుడాల్
కెడఁగుఁద్రుణీకరించి హాలభృత్కులకామిని గర్భశుక్తికిం
బొడమె చౌకాటపున్ గొమిరముత్తియమన్ శుభవార్త వింటిన
ప్పుడు మదిలోన సంతసముపొంగె శశింగనువార్ధిచాడ్పునన్.

గీ. అనినహారికుమారుఁడనియె సుభద్రకు, నీవు పుట్టింటికేగి సకల
జనులు వినఁగ నడుగు శౌభద్రునకు నీదు, పట్టినొసఁగుమనుచు బలునిగూర్చి.

ఉ. అని పురుహూతసూతి సతి నాత్మజునొక్క పసిండితేరిపై
నునిచి నిజాప్తభృత్యజనయుక్తముగాఁ బనుపన్ లతాంగిలో

చనకుతుకంబొనర్చు గిరిసానుదరీకటక ప్రదేశ మూ
త్రసవనమండలాంతర పథంబున దా జనియె న్మహోన్నతిన్.
ధనిశాతోదరి గాంచె మోహిల సముదంచద్వార్ధిఖేయోరుభం
గనితాంతోదకశీకరా, మలినముక్తారంగవల్లీ శుభా
ననానామణి మంటపాయతన హర్మ్యద్వారకన్ శౌరిసో
నహోద్యాంబురుహార్చనాపరజనాపద్వారకన్ ద్వారకన్.
నగణితవైభవోన్నతిరయంబు మెయిన్ జనుదెంచు నా సుభ
ద్రగుణసముద్రి జూచి దవుదవ్వులఁ జారులు వేగవచ్చి భ
వ్యగుణదయావివేక నయవర్తనులన్ బలరామకృష్ణులన్
దగఁబొడఁగాంచి పల్కిరి సుధామధురోక్తులఁ గేలుమోడ్పుచున్.
వెను జూడన్ బతిపంపలోఁ దొలకుకూర్మిన్ బుత్త్రుంగూడి భ
ద్రమయస్యందన మెక్కి యాప్తపరివార శ్రేణితోడ్తో ససం
భ్రమమై కేవలనేగుదేరఁగ సుభద్రాదేవివచ్చెన్ దటి
త్కమనీయాకృతి బెంపుసొంపెసఁగ సాక్షాల్లక్ష్మి చందంబునన్.

క. హావినిప్రమోదరసకల, హావినివేశితమనంబునం దగువారిన్
రావించిపనిచి రబ్బల, దేవాద్యుతులామె దోడితేర రయమునన్.

ఉ. వెనుపన్వారురు దెంచి సప్రణయ వాక్ప్రౌఢిన్ బ్రియంబూన్చితో
డ్కొని దేతేరఁగ నాత్మనందనునితో గుంపై మురారాతిప
ట్టణవాసుల్ నిజరూపలక్ష్మి గొనియాడన్ ధర్మహర్మ్యాంతికం
బున దేరొయ్యన డిగ్గిలోనికరుగన్ మోదంబు దీపింపఁగాన్.
అంత సుభద్రరాకఁగని యాప్తులతో నెదురేగుదెంచి య
న్యాంతరమందిరంబునకు నాయమఁదోడ్కొని తల్లిదండ్రుల
ద్యంతమునందుననంజని తదాత్మజుతో నటనూనసౌరభ
ప్రాంతమనోజ్ఞ గేహమున గౌరవలీల వసింపఁజేయుచున్.
లిదండ్రులన్నలాప్తులు, బలుదెరఁగులఁ గారవింపఁ బ్రతివాసరమ
య్యాలితకుంతల బహుసౌఖ్యో, జ్జ్వలమానసయయ్యె సుతుఁకు వర్ధిలుచుండన్.
అంత నొక్కనాఁడు
శ్రీగోపాలుఁడు గామపాలుఁడు మణీసింహాసనాగ్రస్థితిం
యోగిధ్యేయచరిత్రులిద్దఱొకచో నుత్సాహభావోద్యమ

శ్రీగన్పట్టఁ దదీయపార్శ్వమున వాసిన్ దేవకీరోహిణీ
నాగాగాతివలగ్న లిద్వరొక నూత్నస్వర్ణపీఠిం దగన్.
అత్తిత్తి దోడితెచ్చి నొకయంగన నాశశిరేఖసద్గుణా
యత్త శుభాంకరూపరుచిరాంగి మెఱుంగులప్రోవుజాలువా
చిత్తరుబొమ్మ జిత్తజునిచే కరవాలను గమ్మతావిపూ
గుత్తి యమూల్యరత్నములకుప్ప యనందగు నామె వేడుకన్.

ఉ. వచ్చినదాయరాదిగిచి వర్ణితరూప మనోహరాంగి సం
పచ్చపలేక్షణాసదృశ భాగ్యవతిం శశిరేఖ గౌఁగిటన్
గ్రుచ్చి నిజాంకమధ్యమున గూర్చి తలోదరులిర్వురాత్మలో
నొచ్చరు లేనికూర్మి నయనోత్పలపూరిత సమ్మదాశ్రులై.

క. రోహిణియును దేవకియును, నాహాలికేశవులఁ జూచి యనుగతహృదయో
త్సాహమునబల్కిరి చెలి, నాహార్యవిక్రమ విహారి కభిమన్యునకున్

క. పరిణయమొనరించుటయది, కరముచితము శుభము వీటఁగలబంధు సుహృ
త్పరివార హృదయసమ్మద, కరము జగత్ప్రియ వినుతికారణము గదా.

చ. అనవినిమందహాస రుచిరాననుఁడై నరకారి సీరిఁగ
న్గొని మనతల్లులాడు పలుకుల్ హితాస్పదము లుమ్మదంబు బ
ర్వనవినయంబుతోడ నవివింటె సుహృద్బుధ బాంధవాది స
జ్జననికరప్రియంబదియొనర్పఁ దలంచిన నెన్నిభంగులన్.

చ. అనిహరితోడ శౌరియిటులాడఁ దదుక్తులనాలకించి చెం
తనొక తెమంజుభాషయను తన్వి రయంబున డాయబోయి శో
భన గుణభద్రయైతగ సుభద్రకు దెల్ప శ్రుతిప్రియంబుగా
వినితలయూచి యాసతి నవీన ముదప్రచరీ కృతాత్మయై.

క. ఆమంజుభాషకును, క్తామయ హారాది హూవిధ మణీభూషా
హేమాంశుకముల గుతుక శ్రీమెఱయఁగఁ జేసి యాదరించి ప్రియమునన్.

సీ. కలికి యొకర్తె కెంగ్రోవిల నిలువుటద్దము జూప పసిడిబాగాలొకర్తె పణఁతియొసఁగ
గపురంపు సురటి యొకర్తె సరోజముఖి వీవఁ గరుచందనమొకర్తె యతివ దేగ
నలరుపెత్తులమొత్తములయోర్తు వహింప మగువయొకర్తె తెయాకుమడుపులాని
భామయొకర్తె బట్టుపన్నీరుకలశంబు ముత్యాలగొడుగొకర్తె ముదితదాల్ప

కమ్రగంధియొకర్తె బరాబరులుసేయ, దరుణయొకర్తె తెగొడుగు నెత్తి కావిరాగ
రాజసంబున సౌకుమార్యంబు మీఱ, రమణి ప్రాసాదసోపానరాజి డిగ్గి.

పంచచామరము—సురాధినాయకాత్మజోక్తసూక్తులన్ని దెల్పినం
మురారిసీరి యాలకించి మోదమూని బంధుమి
త్రరాజి మెచ్చ నాతలంపు దారుతీర్తురో మదిం
గరంబు పేర్మి జేతురో జగంబువారునవ్వఁగన్

ని సందియంబున

మ. సరసంపున్ నడసొంపుగన్న యడుగుల్ సౌవర్ణరత్నాంకనూ
పురయుగ్మారవ కైతవంబున గృహప్రోద్యన్మరాళీపరం
పరఁ గేరన్ బిగిగుబ్బవ్రేగున జలింపన్ గౌనుశంపారుచుల్
గురియన్ కన్ను సుభద్ర సాంద్రపులకాలోలాంతరంగంబునన్.

మ. అరుదేరంగని సోదరిన్ సుగుణమాన్యన్ రూపరేఖామనో
హరసౌజన్యనిధిన్ బలాచ్యుతులనూనానందభావంబునన్
సరసన్ వజ్రమయోన్నతాసనమునన్ సంధింపశ్యామాకులా
భరణంబొప్పె సితాంబుజోపరిపరిభ్రాజన్మరాళీప్రభన్

గీ. అంతమధుకైటభారి ప్రియంబుదొలుక, రోహిణీ దేవకీపురంధ్రుల వరాంక
తలముననటించు పూరెమ్మ తళుకుపసిఁడి, సోయగపుబొమ్మ శశిరేఖ డాయబిలచి

గీ. కరముకనికరమున మురవైరి, తనుబిల్వఁ ద్వరితగమన లీలవరుణచరణ
నలినకటక ఝుణఝుణత్కార కోలాహ, లమున శౌరి సమ్ముఖముననిలిచె.

మ. నిలువంజూచి కరమ్ములం దిగిచి సాంద్రీభూతహర్షంబులోఁ
దలనూపన్ మధుకైటభాంతకుఁడు నాతల్లీ? వసూటిమత
ల్లి? లతాతన్వి యటంచు నంకమున నోలింజేర్ప నచ్చాల ని|
లదీప్తిన్ దగెనంబు భృన్నికటవిద్యున్మాలిక నోఁపలుడెన్.

అల్లన సోదరీ ప్రియవయస్య ముదంబున నెత్తికొన్న మే
నల్లునిఁ గేలరాఁ దిగిచి యంకతలంబున జేర్చికూర్మి సం
ధిల్ల శిరంబు మూరుకొని నిద్దఁపుకూకటిదువ్వి మేన రం
జిల్లు సువర్ణభూషణ విశేషముల న్సవరించుచుండగన్.

క. మురహరునియంకయుగళి, న్గరమొప్పు సుభద్రకొమరు గన్నియయును రూ
పరులను దొగలను గూర్చిరి, సరవిన్ హర్షంబు చంద్రచంద్రికలక్రియన్.

క. ఇల శశిరేఖాశోభ, దుల్ల చతురాస్యుఁడు శుభాంకరూపరుచుల దు
ల్యులుగా సృజించినాతని లలితకరంబురహా కౌశలము బొగడదగున్

వ. అని యుభయపార్శ్వంబుల కూర్చున్న యయ్యదుపుర నుపలక్షించుచు పృథుమహా
భాషావిశేషంబున నన్నతో నన్నగధరుం డిట్లనియె.

ఉ. పాండవు లుర్వరానలయ భారమురంధర తాపప్రవీణు లు
ద్దండ భుజప్రతాప మథితద్విష దుత్కరుడండు లోనసా
ఖండలనందనుండతఁడు గాదిలిపుత్త్రుఁ డితండు దత్సమా
నుండగుఁ గాన నీతని కనూనకృప న్శశిరేఖ నీదగున్.

చ. అనిన జనార్దనుంగని హలాయుధుఁ డిట్లను నీమనోనసం
బునకుచితంబయొద్ది యది పూనియొనర్పఁగ నాకు భద్రమా
మనలకనుంగుదోడు గుణమాన్య సుభద్ర దదీయనూతిఁ జే
రకొనఁదగువాని కీసకియఁ గూర్చుట జూడఁగ మేలుగాదొకో.

గీ. హలధరుండిట్లు పలుక ప్రియైక సరస, వచనవిస్ఫురణకు గైరవప్రియోద
యావసరమునఁ బొంగు సుదాబ్ధివీచిపగిది ముదమునఁ బొంగి సుభద్ర పలికె.

ఉ. చెట్టతనంపు వైరుల నశింపఁగఁ జేయు సుధీజనాళిఁ జే
పట్టి సమస్తసంపదల భాసిలఁజేయ మహీతలంబునన్
బుట్టిన పుణ్యమూర్తులకు భూరిగుణాఢ్యులరై జెలంగు మీ
కిట్టి మహానుభావులకు నేను సహోదరిగాఁగ నోచితిన్.

ఉ. శ్రీవిభవాభిరాములయి చెన్నగు నగ్రజులార వాక్పరం
ధీవరు నేభజింతుఁ గులదీపకులౌ సుతులెన్న నాకు ధా
త్రీవనితాకృతుల్ దెగడు దివ్యతనూసు భగత్వకాంతిరే
ఖావిధులం గరంబలరు కన్యల మీ కుదయింపఁ జేయఁగాన్.

ఉ. యున్నగ నాకుఁ గల్గె నలుమోముల వేల్పుకృపం దనూజుఁడు
ద్యన్నలినాంబక ప్రతిముఁ డవ్వల నారతివంటి రూపసం
పన్నిధి నీకుఁ గల్గె బలభద్రకుమారిక యోర్తు దాని నే
మన్ననఁ గేలఁ గూర్తు నభిమన్యున కందు వచించితి సభన్.

గీ. తమ్ముఁడును బంధుగణము కాంతాజనంబు, వినఁగఁ బల్కిన పల్కది యనుపమాన
మానసావాలజనిత సమ్మదలతావి, తానసంపదకును దోహదంబుగాదె.

వ. అదియునుంగాక భవదీయ కరుణాకటాక్షవీక్షాలబ్ధప్రభావుం డగు పురందరనం
దనుం డిచ్చుటకె నన్నునుపనప్పుడు

చ. తెలియఁగ రోహిణీతరుణి దేవకియున్ మొదలైన ముఖ్యకాం
తలు హితబంధుసజ్జనగణంబు వినంగ సభక్తి రామకృ
ష్ణులఁ గని పల్కె మామకతనూజ నకాశశిరేఖ నిచ్చి ని
శ్చలకృపతోఁ గరగ్రహము సల్పుట యొప్పిద మెన్ని భంగులన్.

ఉ. పర్వతభేదనాదిక సుపర్వకృతస్తుతి మోదితాత్మకుల్
సర్వవసుంధరావలయ సాధుజనావనదీక్షు భూరిదో
ర్గర్వవిరోధిశిక్షు నభిరమ్యులు మీ కొరలీడె సంతతా
ఖర్వభవత్కృపాకలనఁ గాదె మమున్ సిరులూనియుండుటల్.

వ. అని తన మాటలుగా మీతోను నెఱింగింపు మనిన విన్నవించితి మఱియును

గీ. ప్రమద మెసఁగ సకలబంధులు జూడ మీ, తోడవియ్యమంది తుహినధామ
రేఖఁ బోలిన శశిరేఖ కోడలుగాఁగ, నాత్మఁ గోరుదాన ననవరతము.

గీ. అనిసుభద్ర యిట్టు లసదృశశైలీష, కుసుమపేశలోక్తి నెకసమెసఁగఁ
బలుకఁ గాఁ బ్రలంబభంజను డక్కంజ, నయనముఖ్యులపుడు వినఁగఁ బలికె.

మ. బలభిత్సూనుని సవ్యసాచిని నిజప్రాణేశుగాఁ గొన్న గా
దిలి తోఁబుట్టువవీవు మాకగుటఁ బ్రీతిన్ మత్కుమారిన్ భవ
త్కులచూడామణి నీతనూభవున కిత్తుం దేవతల్ మెచ్చ రం
జిలు ముక్తామయహారవల్లిఁ దరళశ్రీఁ గూర్చు చందంబునన్.

చ. అనుటయు సంతసిల్లి విజయాంగన బల్కెఁ బ్రలంబవైరిఁ గ
న్గొని శుభకీర్తి సత్యవచనుండవు గావున నమ్మియుండుదా
ననని మురారినుండొడఁ గనందగు నాశశిరేఖ మౌళి మూ
రొకొని ప్రమదాశ్రుకందళి నిరుద్ధవిలోచన పంకజాతయై.

సీ. మెఱుఁగారుకప్పు పెన్నెఱి గొజ్జఁగిసరుల్ కమ్మ నెత్తావులు గ్రుమ్మరింప
నపరంజిరవల తోరపుకమ్మపంజుల తళుకులేఁ జెక్కుల గలయఁ బ్రాఁక
గోనబు నెమ్మొగము గ్రమ్మిన చౌకాటపు ముంగురులరంగు చీకట్ల నలవరింప

సోపుసంపాదించు సోఁగకన్నులు నల్లగలువరేకులచాయఁ దొలఁగఁదోయఁ
గవఁగొనఁగనిజకట్టివరకవ చెడఁగు, గలచనుంగవవేగఁ గౌనుడీవ
గడగడవడఁకఁ బ్రమదంబు గడలుకొనఁగ, వాలియభ్యంతరావాసమునకుఁ జనిరి.

మ. చని నిచ్చల్ తలిదండ్రులగ్రజులు హర్షస్ఫూర్తి మన్నింప నం
దనుఁడుం దాను హృదిష్టభోజనపదార్థ స్వర్ణభూషాంబరా
శన శయ్యా సుమమాల్య చందన ముఖానందవస్తు సౌఖ్యంబులన్
దినరాజిన్ ద్యుతికాలమట్లు గడపె స్నిగ్ధానుమోదంబునన్.

వ. అంత నొక్కశుభవాసరంబున దేవకీవసుదేవ యశోదా నందాదులు రామకృష్ణా దిసహోదరులు యదు వృష్ణి భోజాంధక ప్రభృతిబంధులును దక్షిణ సుహృద మాత్య పురోహితాది విద్వజ్జనంబు వేరువేర సగౌరవంబుగా నానారత్న విచిత్ర భూషణాంబర సుగంధానులేపన కర్పూరతాంబూల మధురఫల కుసుమకుంకుమ హరిద్రాదిసత్కారంబుల నాసుభద్ర నానందంబునొందించిన నచ్చంచలాక్షి సవి నయభాషణంబుల సముచితంబుగా నందఱ వీడ్కొని తనయుండునుం దానును మణిఖ చితస్యందనంబున నారోహణంబుసేసి పరివారంబిరుగెలంకుల నడువ

మ. అమలస్ఫాటికకాంతిమద్విపుల హర్మ్యద్వీప శృంగార హ
రిమనోజ్ఞాలయ దీప్తవీచికలఁ బౌరగ్రాహపాఠీనము
ఖ్యమహాజంతుకదంబ సమ్మిళిత రంగద్వారకాపట్టణో
త్తమదుగ్ధాంబుధి వేడ్క వెల్వడి సుభద్రాలక్ష్మిసూనంబునన్.

ఉ. ద్వారవతీపురం బిటుల యంగన వీడ్కొని సూనసౌరభో
దారవనప్రదేశముల నద్రిశిఖాకటకప్రదేశవి
స్తారభయంకరాటవుల సారతరాంబుజలాశయంబులన్
సూరెల నూళ్ళబల్లియలు జూచుచుఁ బోవఁగఁబోవ నొక్కచోన్.

గీ. వనరుహదళాయతేక్షణ యనఘసర్వ, జనకదంబక సుఖరమాస్పదము భువన
మాననీయంబు గవ్యూతిమానమైన, సుందరారామ మొక్కటి జూచె నెదుట.

మ. కనినారంగ సువర్ణసాల కదళీ ఖర్జూర మాకంద చం
దన ముఖ్యద్రుమ ఫలప్రసూనదళసంతాన ప్రహృష్టద్విజ
స్వనసంక్రాంతము బద్ధకైరవ సరస్సౌరభ్యసంబంధి శో
భన మందానిల కాంత మివ్వనిఁ గణింపం శక్యమె వ్వారికిన్.

క. ఈవనము శుకాదిశకుం, తావనము సుధారసోపమాంచిత సరసీ
జీవనము సకలమునిసం, సేవన మఖిలాధ్వగాళిజీవనముగదా.

చ. అనుపమపల్లవైకగణికావృతముం గురువిందసాలశో
భనకరమున్ శ్రుతిప్రియకభాషిత సద్ద్విజముం దశాన్వితం
బు నగు వనంబు చూడ్కికిఁ బ్రమోదముఁ గూర్చె నానవీయ ప
త్తనమునఁ దెల్పియిట్టి దెచటం గలదే యని సన్నుతింపుదున్.

చ. జలనిధిమేఖలాకలయ సర్వనృపాల జయేందిరాళికిం
తల పరివారయుక్తముగఁ దాను పృథాసుతమైత్రిఁ గోరి ని
శ్చలమతిఁ జేరెనో యనఁ బ్రసమ్మదలీల జనుల్ భజింపఁగాఁ
గెలకుల వచ్చు నాత్మపురికిన్ విజయాంగన సత్వరంబుగాన్.

ఉ. వచ్చి మణీహిరణ్మయనివాసముఁ జొచ్చి సుతుండుఁ దాను వి
వస్వచ్ఛనిఁ గాంచి గేల్మొగిచి ద్వారకకేగినభద్రవార్త లో
మెచ్చొదవంగఁ జెప్పి యొలమిం బితృసహోదరబంధులాదిగా
నచ్చటఁగల్గుసజ్జనుల నందఱ సేమముఁ దెల్పి వెండియున్.

వ. అభ్యంతరమందిరంబున నయ్యంబుజాక్షి సకలోపభోగంబు లనుభవించుచుండె నే తద్వాతెఱఁ గుంతీధర్మజప్రముఖులు విని పరమానందకందళితాంతఃకరణులై యుం డి రయ్యర్జునుండు సఖులసుహృదమాత్య బంధు విద్వజ్జనసమ్మతంబుగ నొక్కశుభ వాసరంబున భువనమాన్యసౌజన్యు నయ్యభిమన్యు విద్యాభ్యాసంబు సేయించిన నతండు

చ. విని కఱచెన్ షడంగయుతవేదము సర్వపురాణశాస్త్రముల్
ఘనమహిమాస్త్రశస్త్ర ధృతలక్ష్యవిభేదనముం గదాదిసా
ధనసమరప్రవీణతయు దంతితురంగరథాదిరోహణం
బును మెఱుఁగలుగునవిద్యలు సముజ్జ్వలబుద్ధి విశుద్ధచిత్తుఁడై.

ఉ. నేర్చి సమస్తవిద్యలిటు నిచ్చలుఁ గ్రీడికి నాసుభద్రకుం
గూర్చిన రాజబంధుహితకోటికి సంతసమావహిల్ల స
ప్తార్చిసదగ్రతేజుఁడు బలాంతకపౌత్రుఁడు నొప్పె సంతతా
ర్యార్చితశుభాంక రూప నవయౌవన సంపద నంతకంతకున్.

సీ. అబ్ధివేలాపరీతాఖిలోర్వీభార ధౌరేయ భూరి దోర్దారుదాఢ
లతికాస్త్ర నిస్త్రింశశతధార ధారాభిహత శత్రురాజపర్వతకలాపు
లకలంకకీర్తిమౌక్తిక వరసద్గుంభి ఆశావధూకైశికాభిరాము
లక్రాంతవిక్రాణనాసార పుషిత విశ్వంభరామర్త్య భూజప్రకాండు
లసదృశప్రాజ్య సామ్రాజ్య హసితశక్రు, లసమబాణోపమానసర్వాంగసౌకు
మార్య తారుణ్య లావణ్య మాననీయు, లింపెసగుచుండ్రు పాండవు లేవురెలమి.

ఉ. వారలలోనఁ బెద్ద గుణవంతుఁడు శాంతుఁడు నిత్యసత్యభా
షారతుఁ డర్కతేజుఁడు వసంతసమాగమఫుల్లమల్లికా
శ్రీరమణీయకీర్తినిధి సింహపరాక్రముఁ డాశ్రితావనో
దారదయాధురంధరుఁడు ధర్మతనూభవుఁ డొప్పు నున్నతిన్.

సీ. వ్రాయించె నేరాజు వర్ణితజయశుభాక్షరపంక్తి దిక్తటస్తంభరాశి
రూపార్చె నేరాజు క్రూరకోపదవాగ్ని వీరశాత్రవ వంశ విపినవాటి
నిండించె నేరాజు నిరుపమకీర్తి కర్పూరంబు బ్రహ్మాండ భూరిపేటి
మాయించె నేరాజు మహిత దానారుణఘృణి దీననిబిడదారిద్ర్యతమము
రమ్యచరణాంబుజముల కారాతి గలుగ, నెరపె నేరాజు భూమిభృన్నికరమకుట
మణిగణనిరంతర శ్రీల మహిఁ జెలంగు, నతఁడుసుగుణాంబునిధి పాండవాగ్రజుండు

క. ఆపాండుసూనుఁ డఖిల, క్ష్మాపాలురచేత నుపదగా ధనమణిభూ
షాపటదంతితురంగక, లాపములం గొనియె దోర్బలస్ఫురణ మెయిన్

చ. అరిఁగొనియిట్లు రాజనివహంబు లొసంగఁగ రాజసూయ మ
ధ్వరమఖమాచరింపనగు వాంఛదలిర్ప సుయోధనాది భూ
వరతతికేశవాది యదువర్గము సర్వసుహృత్సుధీ పరం
పరఁదగువారలం బిలువఁబంపె నతండు సగౌరవంబుగన్.

ఉ. వారలు గాంచనాభరణవస్త్రములాదిగఁ గల్గువస్తుసం
భారధురీణులై చరథమత్తగజాశ్వములెక్కి దిక్తటీ
వారముశంఖకాహళరవంబులు బోరుకలంగ దు
ర్వారచమూసమేతముగ వచ్చిరి వేడుకఁ దత్క్షణంబునన్

ఉ. వచ్చినరాజబంధుబుధవర్గములం దగుచోట్ల నిల్ప వి
వ్వచ్ఛుని భీమునిం గవలవారిననుంగులఁ బంపి యచ్యుతుం

గ్రచ్చణి నాత్మమందిరములన్ విడియించె హృదిష్టభుక్తిమై
మెప్పడరించి తాను హరి మించిన వేడ్కఁ బసిండి గద్దెలన్.

వ. ఆసీనులై యన్యోన్యప్రణయపూర్వకమధురభాషణంబులఁ గొంతప్రొద్దు గడపి వా
సుదేవునింగని పాండవాగ్రజుండు రాజసూయం బనునొక్కమహాధ్వరంబు విధ్యు
క్తక్రమంబుగా భవదీయానుమతంబు నాచరింపం బూనియున్నవాఁడ గర్తవ్యంబే
ని దత్తద్వస్తుసంభారంబులకధ్యక్షుండవై యయ్యైప్రయోజనంబులం దగువారల ని
యమించి యింద్రాదిసర్వసుపర్వబృందంబున కుత్సవంబుగా నమ్మహాసవనంబుఁ జే
యింపుమనిన నానందకందళితహృదయారవిందుండై యమ్ముకుందుండిట్లనియె.

ఉ. మానితబాహువిక్రముఁడు మారుతసూతి మహాస్త్రశస్త్రవి
ద్యానిపుణుండు క్రీడిగవలద్భుత శౌర్యసమగ్రులౌ త్వదీ
యానుజు లిట్టివారలు సహాయులు గాఁదగునీకుఁ దక్కన
న్యూనత రాజసూయ మొకభూవరమాత్రుఁడు సల్పనోపునే.

క. నావిని ధర్మజుఁడు త్రిలోకీ, వినుతచరిత్ర తావకీనకటాక్ష
శ్రీవలనగాదె మచ్చే, తోవాంఛలు సఫలమగుట దుర్గమభంగిన్.

చ. అని వినయోచితోక్తుల మురాంతకుదేల్చి పృథాతనూజుఁ డ
వ్వనజదళాక్షుతో సభకు వచ్చి యమాత్యపురోహితాది స
జ్జనులను జూచి యధ్వరము సల్పుట కొక్కముహూర్తవాసరం
బనువుగ దెల్పుడన్న విని యాసభికుల్ శ్రుతిశాస్త్రపద్ధతిన్

సీ. మదిసెంచి యొకశుభైకదినంబుఁ దెల్ప నాఁడధ్వరతంత్రిసమార్హ వేది
కా శాలికా పశుకాండ యూపారణి స్రుక్స్రువ ఋత్విక్పురోహితాది
యాజికనికరంబు నాయితం బొనరించి శ్రుత్యుక్తవిధి రాజసూయ మఖము
సల్పి సవత్సగోశతకోటి బహుధనభూదానముల సర్వభూసురులకు
సంతసముగూర్చి యవభృథస్నానకలిత నిర్మలతఁ దత్తదుజ్జ్వలాశీర్మహోక్తి
యుతముగా నౌదలలశుభాక్షతములూని ద్రౌపదియుఁ దానుఁ బొల్చె నారాజసుతుఁడు

చ. ఘనమతి రాజసూయము జగద్విదితంబుగ నిట్లొనర్చి య
య్యనఘుఁడు భూమిపాలుర సమంచిత కాంచనభూషణాంబరా
ద్యనుపమవస్తుసత్కృతుల నందఱఁ దేల్చి సగౌరవంబుగా
ననిచిన వారలాత్మనిలయంబుల కేగిరి సంతసంబునన్.

గీ. కుంతిపెద్దకొడుకుఁ గూరిమిఁ గన్గొని, శౌరిపలుకు రాజసంఘమునకు
సలుపరాని యట్టిజన్నంబుఁ జేసి సు, స్థిరయశంబుఁ గంటి ధరణి యందు.

క. అనిపలుకు లెరగుల ధర్మజుఁ గొనియాడి యతం డనుజ్ఞఁ గొని ప్రీతిమెయిం
దన మిత్రబంధుయుతముగఁ, జనియెం ద్వారకకుఁ బాండుసంభవు లనుపన్.

వ. అంత సుయోధనుండు.

సీ. మాణిక్యఖచిత హర్మ్యకవాట కుడ్యగేహముల నింద్రప్రస్థ మలరుటయును
మనుజనాయకులు సామజరథ్యరథవధూ పరిభృతుల నుపదగాఁ బట్టుటయును
దివిభువన స్తవనీయ విభవసంభృత మయదత్తమణిసభ దనరుటయును
వరసాన్నదానాది సత్కారముల భూతధాత్రి సురావళిఁ దనుపుటయును
రాజసూయాధ్వరావసరమున ధర్మ, రాజసుతు మందిర మశేష రత్న ధాన్య
ధనవసన భూషణాది పదార్థ, సమితి, కిరవగుట జూచి యాత్మ సహింపలేక.

క. శకునియు దుశ్శాసనుఁడును, సకలబలంబులును గొలువ సగర్వముగ వీ
టికరిగి ధర్మజుఁ డనుపఁగ, వికలాత్ముఁడగుచు దుర్వివేక స్ఫురణన్.

గీ. కరిపురికిఁ బోయి ధృతరాష్ట్రుఁ గాంచి పాండవాగ్రజుని రాజసూయ మహాధ్వరోత్స
వక్రియముఁ దెల్పి కౌరవ వసుమతీశుఁ డలశకున్యాదిమిత్రులఁ గలసి పలికె.

ఉ. పాండుని యగ్రనందనుఁడు పార్థివము న్సిరిగల్గి భూమి భృ
త్కాండము లెల్లవస్తువులు గానుకలిచ్చి వినమ్రవృత్తి నొం
డొండ భజింపఁగాఁ బుడమి నొల్లకు సప్పఁగరానియట్టి యు
ద్దండ మఖంబొనర్చి ప్రమదస్థితి నుండుట మీరుగంటిరే.

ఉ. ఆతని వైభవంబుఁ గని యప్పటినుండియుఁ జిత్తవృత్తి యం
తే తలపింపరానికాత నొక్కనియున్నది మత్ప్రభుత్వ వి
ఖ్యాతి తదీయలక్ష్మికి శతాంశముఁ బోలదు మీరు నాయెడన్
బ్రీతి మనస్కులౌట వినుపించితి మీకుఁ దగంగ నెంతయున్.

చ. అనవిని సౌబలుం డను విషాశనభుక్తిని లక్కయింటి చి
చ్చున నడవిన్ హిడింబముఖశూర నిశాటులచేత నేమిట
న్దనువులువీడ కిట్టిసిరిఁ దాల్చి పృథాసుతు లుంట నాకునం
బనవరతంబు నీహృదయ మట్టులు సమ్మతిసంగ్రహించెకున్.

క. అరిని జెట్టిదపువ్వగ, దీరఁగనొకయుపమ వెదకితిం జూదమున
న్మీరిన వారల సిరిగొని, కారడవి వసింపఁ బనుపఁగాఁదగు బలుచన్.

మ. ఇదివక్రాత్మటియొంకపాయమున భూయిష్ఠకుమారాజ్య సం
పద చెంపొందినవారి లచ్చిగొన వేధంగుర్విచారింపఁగా
దు దృఢస్వాంతుఁడవై కడంగి కపట ద్యూతక్రియ న్మ్భరి భూ
భృదరణ్యంబుల కంపి పాండవుల నీ విధాత్రియేలందగున్.

చ. అనవినిసంతసిల్లి హృదయంబునఁ గౌరవరాజు పాండునం
దనులఁ దదాప్తుల న్సముచితంబుగ రానియమించి కుంభజా
ది నిఖిలసాధులోకము మదిన్వెఱగందగఁ జూదపున్నెపం
బునఁగొనియె న్పృథాతనయ భూమిసిమేత సమస్తసంపదన్.

ఉ. అప్పుడు ద్రోణభీష్మకృపు లాదిగఁ గల్గిన సభ్యులాత్మల
న్నొప్పిరిగొన్న ఖేదమున మోముల విన్నదనంబుఁ దోపనే
చొప్పువలంచి కైతవపుజూదమున న్సిరిగొంటి రిట్టి పెం
పొప్పదు పాండుపుత్రుల నయోజ్జ్వలులంచు వచించి రాసభన్.

గీ. శకుని దుర్బోధ కౌరవక్ష్మావిభుండు, మాయజూదంబువలన సమస్తరాజ్య
లక్ష్మిగొన నిట్లు దుఃఖావలత్వయుక్త, హృదయుఁడై యంత పాండవాగ్రసరుండు

క. తమ్ములు ద్రౌపదియును దుః, ఖమ్మున వెనువెంటనడువఁ గనుగవ నిండం
గ్రమ్మినజల మొత్తుచు డెం, దమ్మున నడ రూని ధర్మతనయుఁడు సనియెన్.

వ. మఱియు నత్యంతశోకపరితప్తమానసుండై ధౌమ్యుండు దోడనడువఁ గరినగరం
బు వెడలి యేరికిం జేరరాని యొక్కఘోరారణ్యంబున నిలచి రంత.

ఉ. అచ్చటసింహ ఖడ్గ శరభాదిక వైపినజంతుసంతతుల్
దచ్చికడల్ ప్రతిధ్వనులుదాత్తతరంబు మదంబు పెంపుసొం
పచ్చుపడంగఁ జేయురొద లాత్మపురీమురజారవంబులై
మెచ్చొదవించుఁగాని బొడమింపగలేవు భయంబు వారికిన్.

ఉ. ఈదృశభీమకానన మహీ స్థలకంతల కొర్చిపాండుపృ
థ్వీదయితాత్మజుల్ నిలిచి విశ్రితపర్ణకుటీరవాటి నై
పాదజనం బొసంగు సరసంపు ఫలంబులుఁ గాయగూరలు
న్సాదరలీల బుచ్చికొని యన్నముగా భుజియించుచుండి రెప్పుడున్.

ఉ. విశ్రుతభోగరాజ్య పదవీచ్యుత పాండుతనూజు లిట్లు దృ
ష్ట శ్రుతపూర్వకష్టపురశ స్వనభూమి దురంతశోకభా
రాశ్రయులై చరించుటయు నమ్మురవైరి యెఱింగి యక్కటా
యాశ్రమసీమ నెట్లు బాసి సుఖియింతురొ వారిల యెన్నినాళ్ళకున్.

వ. అనిచింతించి దారకుంబిలచి పాండవు లరణ్యంబున నున్నవారు వారలం జూడఁబో
వునది యరదంబాయితంబు జేసి సత్వరంబుగాఁ దెమ్మనవుడు నతండు శైబ్యసుగ్రీ
వ మేఘపుష్పబలాహకంబుల నమర్చి గరుడధ్వజంబెత్తి రథంబుఁ దెచ్చి సమ్ముఖం
బున నిల్పిన నమ్మహానుభావుండు రథారోహణంబు జేసి పరిమితపరివారుఁడై నిజపురంబు
నిర్గమించి ద్వైతవనంబునకుం జనుటయు.

ఉ. ద్వైతవనీ మునీశ్వరులు దవ్వులఁ గన్గొని రత్నకాంచన
స్ఫీత శతాంగమధ్యమున శిష్టజనావను లోకరక్షణ
ఖ్యాతయశోవిహారి దనుజారి వెసం జని తెల్ప ధర్మజుం
డాతతభక్తి సోదరుల నంప మురారికి సమ్ముఖంబుగన్.

శా. చేరన్వచ్చిన భీమపార్థుల దృఢాశ్లేషంబునం దేల్చి యెం
తే రాజీవ శరోమాకృతులు మాద్రీనందనుల్ మ్రొక్కఁగా
గారామొప్పఁగ రంబులం దిగిచి యక్కుం జేర్చుకుం డంతలో
ధీరాగ్రేసరు ధర్మజుం గదియ నేతెంచెం బ్రమోదంబునన్.

గీ. కదిసి యభివాదనమొనర్పఁగా యుధిష్ఠిరుఁడు కరాంబుజముల నెత్తి కడుఁ బ్రియంబు
దొరల ఋషులతో నొకకుశాస్తరణవేది నునిచి కుశలమారసిన నయ్యనఘుఁ డనియె.

మ. సకలోర్వీ పరిపాలనోత్సవ దశా సంపూర్తి శోభిల్లు తా
వక చిత్తాబ్జము దాత్తసింహశరభ వ్యాఘ్రాది నానామృగ
ప్రకరాభీలవనీనివాస కృశతా ప్రాప్తిం బ్రవర్తించె నె
న్నికొన నాప్రిం సుయోధనప్రబల దుర్నీతి ప్రభావంబునన్.

మ. సరసీజేక్షణుఁ డిట్లు ధర్మసుతు నాశ్వాసించి పర్ణాలయాం
తరవాసినియైన ద్రౌపదిని గానంబోవ సంప్రీతి వే
గిర మయ్యింతి కుశాసనోపరిజగత్క్షేమంకరోద్యద్దయా
పరమూర్తి న్వసియింపఁ జేసి కుశల ప్రశ్నోక్తులం దేల్చినన్.

గీ. త్రిభువనానందసంధాన విభవశాలి, యగణితానంత కళ్యాణ సుగుణపాళి
వివిధమునిబృంద హృదయారవింద హేళి, శూరకులమౌళి పాంచాలిఁ జూచిపలికె.

చ. కరము ప్రియంపుటింతు లుడిగంబులు సల్పగ మేల్పసిండియు
ప్పరిగె లతాంతపుంబఱపుపైఁ బవళించి యుపాంతరత్నసం
జరశుకశారికల్ మృదువచస్సరణిన్ వెలయింపఁగా నిరం
తరము సుఖించు నీ విటఁ గనందగితె యియ్యుటజస్థలంబునన్.

గీ. కూఁగలోరెమ్మగను గుడిచి మొరప నేల, గఱకు దర్భపూరిపఱపుమీఁద
మేను చేర్చనయ్యె మానినీమణి కౌర, వాధినాథు దుర్నయంబుకతన.

చ. అనుచు మురారిఁ జూచి ద్రుపదాత్మతనూభవ రూపకీర్తి శో
భనగుణ విక్రమోన్నతులు పాండుతనూభవు లిట్టివార ల
య్యనుపమ రాజ్యభోగము సమస్తము వైరులపాలు జేసి యె
ల్లనరులు నవ్వ నీయిడుమం బడనోచిరిగా జనార్దనా.

క. భువనత్రయరక్షా గా, రవశాలివి నీవ మిగులఁ బ్రాపని తమలో
వివరింపుచునుండెడు పాం, డవులకు నిటువంటి సంకటపుపా టొదవెన్.

క. అనుటయు హరి యను వినుమం, గన దైవము చేత నాకకా దంబురుహా
సనపురహరు లోపరుదా, నినడఁ పనను భూతిపలన నీకుఁ గదుగా.

ఉ. ద్వాదశవత్సరంబులు దివంబులు రాత్రులు పాండుపుత్రుల
న్మేదురభక్తిఁ గొల్చి మది నిండిన యుద్ధురసక్థకోర్చి ధా
త్రీదయితాంగనల్ నిను నుతింపఁగ వన్నియకెక్కు మమ్మ శా
తోదరి? యంచుఁ బల్కె శమనోద్భవుఁ డాసి యనంతరంబునన్.

చ. దనుజవిరోధి పల్కె వనితాజనతామణియౌ సుభద్ర త
త్తనయుఁ జగత్ప్రశస్తనయు ధర్మజ! నీరజినీవరాన్వయా

జ్ఞ? సెనరుబూని నీవు పనుపంబను బన్నగఁగూర్మిఁ జూడఁగా
ననయముఁ గోరుచుండ్రి హృదయాబ్జమునం దలిదంతురెంతయున్.

వ. అనుటయు ధర్మనందనుండు

క. ఆపదలఁ జెరచి సాంద్రిద, యాపరమతి వగుచు మముఁ గృతార్థులజేయన్
జూపట్టువేల్ప వీవసు, మా? పురుషోత్తమ! త్రిలోకమాన్యచరిత్రా.

శా. నీచిత్తంబునకెద్దియిష్ట మది చింతింపంగఁ గర్తవ్యమై
తోచుం మాకని యాసుభద్ర గుణవంతుండైన సౌభద్రునిన్
వేచకాయుఘు మ్రోలనిల్పఁగ దయానిర్ణిద్రభావుండతం
డాచామీకర రత్నకీలితశతాంగారూఢులం జేయుచున్.

ఉ. ఉల్లముపల్లవింపఁగ సహోదరుఁడాత్మరథంబుమీఁద మే
నల్లునిఁ దోఁడబుట్టువుఁ బ్రియంబుమెయిన్ వసియింపఁజేసి యి
ల్లిల్లబుషుల్ బృథాతనయు లెంతయు దవ్వనుపంగ రా దయా
వెల్లి తదృష్టిఁ గన్గొనుచు వీడ్కొని వారి రథాధిరూఢుఁడై.
ఉ. చారుసువర్ణరత్నమయ సౌధశిరోగృహకుడ్యమండిర
ద్వారకవాట గోపురవితానములన్ విలసిల్లుచుండు నా
ద్వారకకేగి శౌరి మును దాను శతాంగముడిగ్గుచో సుభ
ద్రారమణిం దదాత్మజుని గ్రక్కునడించి ముదంబెలర్పఁగన్.
వ. తోడికొని యభ్యంతరావాసంబున కరిగి కుమారసహితంబుగా నమ్ముద్దియఁ దల్లి
దండ్రులయొద్ద నునిచి యప్పుండరీకాక్షుం డుచితకార్యంబులం బ్రవర్తిలుచుండె.
క. నావినిజన మేజయథా, తీవరుఁడప్పైలమాని మృదుమధురవచః
శ్రీవినుతి సల్పి మునివర, యావలికథ నాకుఁజెప్పుమని యడుగుటయున్
మ. అతిదీనార్థినికాయలోచన చకోరాత్రేయ! సర్వంకష
ప్రతిభాధికకృతకార్తికేయ! సమరప్రత్యర్థి నిర్భేదనో
ద్ధత కాక్షేయ! సుధీజనావన దయాధౌరేయ! లోకైకశా
శ్వత సామ్రాజ్య రమావిజృంభణ నిరస్తస్వఃపురీనాయకా.

క. పంకజదళనయనా! మీ, నాంక! దురవలేపవిలుఠద్దరి హృదయశిలా
టంక! విజయేందిరా సమ, లంకృత నిజదోర్విటంకలాలిత మూర్తీ.

పంచచామరము — ధరామరావనా! బలాహృతద్విషన్మహో వసుం
ధరా! మరాళవాహధీసనాథ! శ్రీయశో నిరు
ద్ధరామరాజరాజితాద్రిధామ! సన్మనోనిబ
ద్ధరామరాజదంఘ్రి సంతత ప్రచింతనాదృతీ.

గద్య — ఇతి శ్రీ భ్రమరీమల్లికార్జున కరుణాకటాక్ష వీక్షాలబ్ధ సరస
సాహితీధౌరేయ యాత్రేయగోత్ర పవిత్ర మంగళగిరి నరస
యామాత్యపౌత్ర తిమ్మయామాత్య పుత్ర సుజనవిధేయ
ఆనందనామధేయ ప్రణీతంబైన విజయనందన
విలాసంబను మహాప్రబంధంబు నందుఁ
ప్రథమాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.

—0—

శుభమస్తు.

అవిఘ్నమస్తు

విజయనందనవిలాసము.

(ద్వితీయాశ్వాసము.)

—(౧)—

శ్రీమద్వేంకటకృష్ణ ధ, రామహిళారమణ ! రిపువిరామ ! జయశ్రీ
ధామ గుణస్తోమ దయా, స్థేమ కళాధామ మతులిత చిరతరకీర్తీ.

గీ. అవధరింపుము జనమేజయక్ష్మాధి, వల్లభోత్తమునకుఁ బలుకెఁ సల్లలితమ
రందకందళమాధురీరసధురీణ, మృదుసూక్తులఁ బైలమునీశ్వరుండు,

వ. అంత

ఉ. తుమ్మెదచాలు డాలువలఁ ద్రోయుకురుల్ బలుదమ్మిరేకులన్
జిమ్ముకటాక్షముల్ బసిఁడినిగ్గుల గ్గొనరించుమేను గుం
దమ్ములఁగేరుబల్వరుస తెమ్ములదాయి నదల్చుమోమునం
దమ్మనుగల్గు నర్జుననందనుఁ డయ్యభిమన్యుఁ డొప్పఁగన్.

ఉ. క్రేవలనుండి చూచి శశిరేఖ చెలుల్ జగదేకరూపల
క్ష్మీవిభవాభిరాముఁ డనఁ జెన్నగు నీతనికే సుమాముదం
బావహిలన్ సుతున్ బరిణయం బొనరింతుఁ డటంచు సీరి మి
త్రావళితోడఁ బల్కె ననయంబు సుధామయభాషణోచితిన్.

ఉ. ఆలతకూన నాయలికులాలక నామృగరాజమధ్య నా
లోలకురంగశాబకవిలోచన నాకలకంఠి నాకటి
న్మాలిక నారథాంగకుచమండల నాచిగురాకుబోఁడి నా
బాలిక నివ్వధూకుసుమబాణున కీయఁదగున్ బ్రియంబునన్.

మ. అనిపల్మారు సుధారసోక్తుల మనోహర్షంబు సంధిల్ల ని
ట్లనువాదింపుచు నున్నచో నహరహం బప్పలుకులాలించి య
ర్జునసూనుండు బలాత్మజాతయును మెచ్చుల్ బూని మోహంబు పెం
పున నన్యోన్యనిరీక్షణోత్సవసముత్ఫుల్లాననాంభోజులై.

సీ. పనిలేనిదైన గల్పనఁ జేసికొని సుభద్రాప్రసూనును చెంతలకు నేగు
నేగి తటాలున నెమ్మైనఁ దోరయు సిగ్గున దలవాంచి కన్గొనలఁ జూచు
జూచి రాకొమరుని సొబగి భ్రమసి మాటిమాటికి వలపు నెమ్మదిని నిలుపు
నిలిపి యవ్వరరూపనిధితోడ నెన్నఁడు గూడిక్రీడింపగల్గు ననితలఁచు
దలఁచి మనమున నతని సౌందర్యభాస్వ, దభినవాకృతి నచ్చొత్తినటులవకకెఁ
గొని కుమారీశిరోమణి కుసుమబాణ, బాణపీడితయగుచు మాత్రిప్పాటుఁ గాంచు.

క. కన్యాశిరోమణియు నభి, మన్యుం డనవరత మిట్లు మానససంభూ
తాన్యోన్య మోహవిభ్రమ, సన్యస్తవివేకధైర్య చాతుర్యములన్.

వ. అంత

సీ. నిలయపంజరకీర కలరవంబులెసంగ వెలఁదిపలుకులటంచు వీనులొగ్గు
గమనీయమణిపుత్రికలచెల్వ మీక్షించి యతివసోయగ మిట్టిదనుచు నెంచు
నబలానుబింబభాగ్యములనోచిన సముజ్జ్వలదర్పణశ్రీల సరసమెలయు
ననబోఁడి నడచిన నవ్యలాక్షారాగ చరణాంకగృహమధ్య సరణిఁ దిరుగు
నంకమున నిల్పి సుభ్రూశుభాంగరూప, నితంబఫలకంబుఁ గన్గొనుఁ జిత్తజాత
శాతశరజాతవేదనా స్వస్థహృదయుఁ, డగుచు నార్జునందనుఁ డనుదినంబు.

చ. కుసుమసువంటకంబుఁ గనగోర డొకించుక మానశయ్య దా
ల్పఁడు మణిభూషణచ్ఛటనలందఁడు మైఁ బుగంబుఁ జాదుక్రొ
మ్ముడి సవరింపఁ డాప్తులకు ముచ్చట జెప్పఁ డతండు నెమ్మదిన్
ముడిగొను బాలికానుగతమోహతి మోముకుశీకృతాత్ముఁడై.

చ. రమణివిలాసరూపరుచిరత్వనిరీక్షణమోహవిభ్రమో
ద్యమము నిజాంతరంగమున నగ్గలమౌట సహింపకేగె భూ

రమణసుతుండు పొన్పుడిగి రమ్యలతా ఫలపుష్పమంజుల
ప్రమదవనాంతరాళ పరిభాసినికుంజ కుటీరవాటికిన్.

చ. చనియట శీతలానిల వశచ్యుతసూన రజఃప్రదీప్త సూ
తన శశికాంత వేదిఁ బరితాపభరంబున మేనుసేర్చి యొ
య్యన సురసాలసాలనికరాప్తవనప్రియ కీరశారికా
నినదము లాత్మకుమ్మలిక నింపఁగ నచ్చటుఁ బాసిదిగ్గనన్.

ఉ. లేచి నిడూర్పుగాడుపు లళిప్రకరంబు నదల్ప నొక్కెడన్
బూచికరంబు గమ్మవలపుల్ వెదచల్లునికుంజపుంజము
ల్చూచి యొకింతడాయుచు విలోలత రంగదనంగశస్త్రికా
లాచయముల్ గదా యివితలంప నటంచు నతండు వేడుకన్

మ. కళికల్ లేఁదలిరాకుజొంపములు జొక్కంబైనకప్రింపుతే
ప్పలుబూగుత్తులఁటులున్ లతికలు న్పద్మావళుల్ భృంగముల్
నలినాక్షీతనురూపసంపదలఁ గన్పట్ట న్నిరీక్షించి య
బ్బలభిత్పౌత్రుఁ డనూనమోహపరితాపం బూనుచుండెండంబునన్.

వ. ఇవ్విధంబున మధుర మరంద ఫల కుసుమ కిసలయ లతావిసర పరిభ్రాజితోద్యాన
శుక పిక శారికా కలకలారవంబులఁ గులుకుచు నుత్ఫుల్ల కమల కల్హార సౌరభోల్లస
త్కాసార సలలిత తరంగడోలికా మాలికాందోళిత కాదంబ శాబక కదంబంబుల
లాలించు జోలపాటల యొఱపునెఱపు రంగదభంగ భృంగీసంగీత ప్రసంగంబులఁ
గలుగుచు నితాంతకంతు శరసంతాపితాంతరంగుండగుచు నుపవనంబున సౌభద్రిం
డు విహరింపుచుండునంత.

చ. అలఘుత రాజ్యనాత్మజుని యౌవనరూపవిలాస లక్ష్మి చూ
డుఁడల కమితానురాగ మొనఁగూర్పఁగ జూచుకతంబునన్మది
గళవళమొంది చిత్తజుని కాకల కోర్వఁగ లేక రేబగ
ల్చిలుకలకొల్కి తల్లడిలు సెజ్జపయిం జెలులూరడింపఁగన్.

సీ. చివురాకుపెదవి వాచవికైన దరికిడాయఁగనీదు మధురోపహారములను
గ్రొఁగంటనైన వీక్షింప దాసన్నసంఫుల్లకైరవ నవాంభోజములను
మఱచియైనను గేలమన్నింప దభిరామ వాసనాన్విత పుష్పవల్లరులను
నెట్టకేలకునైన నెదనలందదు సారఘనసారసాంకవ గంధములను

బలుకరింప దొకప్పుడు పంజరాంత,రాళ శారికాకీరపరంపరలను
గుసుమ శరచాప షట్పదీ గుణరవంబు, సారిదినంతత వీనులు సోకికలికి.

ఉ. వంకరుహాంబకుండు మదిఁబాయక లోవెతబెట్ట నాత్మప
ర్యంక లతాంత కోరకము లాతనిఁ గ్రొమ్మెరుగారు దూపులై
కింకలఁ బెట్టఁగా వెలిసఖీమణు లివ్విడనాడి యక్కడం
గాంక ముఖీశిరోమణి నిజాయతనంబుఁ దొరంగిచెచ్చెరన్.

చ. బలితపుగబ్బిగుబ్బగవ భారము సైపక కౌనుదీవ సం
చలతవహింపఁ బెన్నెఱులు జారఁ గటీతట బద్ధమేఖలాం
చల మణికింకిణీ చరణ సారసనూపుర విస్ఫుటారవం
బు లెసఁగఁ గేళికావిపినభూమికి వచ్చె విరాళిఁదూలుచున్.

చ. ఘనశశికాంత వేదికలఁ గప్రపుఁ గమ్మరజంపుగుంపు నిం
డిన సుమనోమరందతటినీతటుల న్జెలువంపుగాడ్పుతో
నెనసినవాంబుశీకరము లెల్లెడఁ జల్లుసరిత్తటంబుల
న్నన విలుకాని వంతలఁ బెనంగి లతాంగి చరింపుచుండఁగన్.

ఉ. సారసువర్ణరత్నమయసౌధములో విరిపాన్పుమీద శృం
గారవతీ శిరోమణిని గానక తత్తరమంది బిత్తరుల్
మారశిలీముఖ వ్యధఁ గుమారిక సైఁపకయొంటిఁ గేళికాం
తారనికుంజ పుంజసదనంబుల కేగెనొకో తలంపఁగన్.

క. అని మదినెంచుచు నిలువక, యనుపమితా రామసీమ కవ్వనజాక్షుల్
చని శశిరేఖాన్వేషణ, జనితాత్యంతానురాగ సంరంభమునన్.

సీ. కలకంఠకుల కంఠకలనాద కలనాదరణ యోగ్యసురసాలరాజి పజ్జ
నవభృంగరవ సంగత విశాల లవలీలతాకుంజసదన సంతతుల సరస
సుకదంబకకదంబ సుమగుచ్ఛకలితాచ్ఛ ఘృణికాంతయుతవితర్దికలమీద
బిసజాతవిస రాతతసరోనికర మానిత ప్రాంత కదళికాతరుల నడుమ
మంజుతరగోస్తనీ కాయమాన మండ, లాంతరాకల్పిత సుశీతలాంబుయంత్ర
పార్శ్వనిర్మిత సుమతల్పభాగములను, సరసిజాననఁగానక యరసి...

మ. తొగనెత్తావికొలంకునీటిచలువల్ తోడ్తోఁబయింగ్రమ్మఁ గ
ట్టఁగిపూదేనియ యేటి కాలువదరిన్ జాబిల్లిరానిద్దపు

జిగిదళుకొత్త వితర్దిఁ దెమ్మెరలు మైనిండింపఁ గర్పూర ధూ
ళిఁ గరంబూనిన పుత్తళులం బొదలు నాళీకాక్షి వీక్షింపుచున్.

క. చేరఁజని ప్రియవయస్యలు, గూరిమిఁ దళుకొత్తఁ గుసుమకోమలిని సుధా
సారమధుర మృదువాచా, పారీణత నూరడించి పలికిరి నెమ్మిన్.

చ. సగసిజగంధి మమ్ము నిమిషం బెడఁబాయని దాన వొంటి నే
తెఁవునవాటతోఁట కరుదెంచితివమ్మ మరందవారి ని
ర్ఝరు లెటులీదితమ్మ ఘనసారపు తిప్పల నీపదాబ్జ మే
కరణిఁ జరించెనమ్మ కొరగాములు సెల్లునటమ్మ యింతికిన్.

ఉ. ఇమ్మహి లేఁతజవ్వనపు టెంతులు కాంతులఁ గోరరమ్మ చి
త్తమ్మునఁ దాల్మి వీడి పరితాపము లిట్లు వహింప నీకునా
యమ్మగునమ్మ యింతవల పొరడి పుత్తుగటమ్మ నెమ్మదిన్
దిమ్మరి మాగుబారి కిటు తెంపువహింతు రటమ్మ కోమలీ.

ఉ. చందనగంధి! కుందనపుచాయల సోయగముల్ హసించు నీ
యందపు మేనిసొంపు మదనాంబకవహ్ని శిఖాచయంబునం
గందగదమ్మ నెమ్మొగముకై వడి జాబిలిఁగన్న తెమ్మిమా
టిక్రిం దలపించెనమ్మ ప్రకటింపకుమమ్మ కడిందిచైదముల్

చ. బలుశిఖి నెమ్మి చిల్క ప్రతిపక్షి సమీరుఁడు చిమ్మరేఁడు గో
యిల నెరినిప్పుకల్ గురియు దృష్టిభుజంగమవేణిబింబమం
జులమగు మోవి బుష్పసమశోభితనూలత బాణిపల్లవం
బుల విలసిల్లు నీవిపుడు ముద్దియ రాఁదగునే వనోర్వికిన్.

చ. అనుచు ముఖాబ్జ మెత్తి నయనాశ్రుకణంబుల నొత్తి యున్నత
స్తనయుగమధ్య హారమణిజాలముఁ జక్కఁఘటించి నీప్రియుం
డనవరతంబు గూరిమి బయల్పడ మిక్కిలి గారవింపఁగా
నెనసెదవమ్మ సంపదల నింతుల నందఱికంటె మేటివై.

ఉ. బాలిక! విస్ఫురచ్చికురపాళిక శాధరితాసితాంబుభృ
న్మాలిక! చందనాదికఘనద్రుమశోభితకేళికావనీ
పాళికఁ గమ్మపూఁబొదలపజ్జఁ జరింతమురమ్మటంచు మ
త్తాళికచల్ నవాబ్జరుచిరాళికఁ దోడ్కొనిపోయి యంతటన్

చ. అసదృశగంధబంధురతరానిలనిర్గతఫుల్లమల్లికా
కుసుమపరాగశోభిత నికుంజములన్ సురభిత్వసంప దు
ల్లసితసరోజకైరవకలాప సమేతసరోవరంబులన్
బ్రసవమరంద నిర్ఝరులపజ్జఁ జరింపఁగఁ గౌతుకంబునన్.

సీ. కొదమతుమ్మెదపిండు చెదిరినల్లడవారె నలినేక్షణలు హేమనాసలగుటఁ
బగవెత్తిరా చిల్క పరిమూలలకు నేగె ముదితలు సాంకవామోదలగుటఁ
దరలిరాయంచ ముత్తములు మానసమొందెఁ జెలువలు నీలాభ్ర చికురలగుట
మదరథాంగకులంబు చదలు దారికిఁ బోయెనబలలు చంద్రికాహాసలగుటఁ
దత్తరంబున నిజరజోవృత్తి మాసి, పొదలు నెత్తావి గొజ్జఁగిపొదలు దూరెఁ
జారుమలయాచలమరు తిక్కోరకంబు, లలఘుఁబోఁడులు భుజగరోమాళులగుట.

సీ. పొగడగుబ్బలతోడఁ బొత్తుసేయఁగఁజాలు ఫలజాలముల నేల దులిచెదమ్మ
కలికి లేగోళ్ళతోఁ జెలిమి బూనఁగడంగు కోరకంబుల నేల గోసెదమ్మ
యడుగుచాయలతోడఁ గడునెయ్యమునమించుఁ జిగురుటాకుల నేల చిదిమెదమ్మ
మధురోష్ఠరుచులతో మైత్రిఁ దాల్చి మెలంగు నలరుదేనియ నేల చిలికెదమ్మ
సరసబాహులతోడ నేస్తమున వెలయు, ఫలలతాసంతతుల నేల గలచెదమ్మ
యనుచు నన్యోన్యచతురవాక్యప్రసంగ, సంగతుల బోఁట్లు వనకేళి సలిపి రపుడు.

చ. జలరుహగంధి నేఁచు నళిశాబకకోకిల కీరమండలం
బుల మదమత్సరాగ్రహ సముజ్జ్వలతల్ సడలించురీతి ను
త్పలదళనేత్రియోర్తు సుమపల్లవపక్వఫలప్రకాండముం
జెలువఁగలంచ గోరఁ జిదిమె న్నలుదిక్కులనైచెఁ జెచ్చరన్.

శా. కేలంగైకొని పూవుగుత్తు లొకపంకేజాక్షి లీలాగతిన్
బాలారత్నము నోర్తు వైవ నెద నంటందాకి వ్రాలెన్వెసన్
మూర్ఛిలన్ దత్కుచరీతి కోడి చరణాంభోజంబులం బెక్కుచం
చాలం దామచయంబు వేఁడుగతి నంతర్భృంగ నాదార్భటిన్.

క. ఈరీతిఁ బలు తెఱంగుల, నారీతిలకంబులిట్లు నాతికి శృంగా
రారామక్రీడాకల, నారతిచేఁ గాలయాపనము సేసి యటన్.

సీ. నాళీకనాళాగ్రనాళీకవద్భూరి డోలీకృతోర్మిరింఛోళి సహిత
మంగీకృతాంభోజభృంగీకృతాభంగ సంగీతమాధురీసంగతంబు

శీతానిలకిశోర ధూతాంబుజ పరాగజాతావృతాష్ట దిగ్జాలకంబు
తీరామ్రకదళీ ఖర్జూరామలక ముఖ్య సారాగసుమహారి సౌరభంబు
చారుతరశీతలాంభః ప్రపూరమప్సర, తౌనిరాకృతసురగో సుధారసంబు
గాంచకోకౌఘ కలకలారవ వికీర్ణ, మగునొకానొక కాసార మరసి చెలులు.

గీ. అనిమిషామోదకర భువనైకభూతి, మంగళకరాబ్జరేఖాసమగ్రతయుఁ జ
నాభినుత రాజహంస రథాంగయుక్తి, గలిగి హరుఁడన్నమించు నాకొలనుడాగి.

చ. వెలిజిగికట్టుపుట్టములు విప్పి సరిత్తటి నిల్పి పావడల్
పులినకటిప్రదేశములఁ బూని జతల్గొని యల్లనల్లనన్
గొలనికిడిగ్గి రక్కుసుమకోమలు లంఘ్రిసరోజయానకా
శలము దప్రిపన్ ఘటింపఁ జెలుచం దదుపాంతమరాళజాతికిన్.

శా. ఈరీతిన్ సలిలాకరాంతరమునం దింతుల్ ప్రవేశించి యొం
తేరాజీవముల న్గలంచి తొగలం జెండాడి శైవలవ
ల్లీరాజిన్ జెకలించి మత్తమధుపాళిం దోలి చంచన్మరా
ళీరత్నంబుల బెట్టనిల్చి జలకేళీలోలతన్ గ్రాలఁగన్.

చ అప్పుడొకబోఁటి కాంచనమయంబగు కొమ్మున నీరునించి యొ
క్కపొలతిమీదఁ జిమ్మ నది గ్రక్కునదోయిట మోముగ్రమ్మ చోఁ
జపలమృగాక్షి కేల్గవపసన్ దగి జాబిలిమున్న గొన్న ని
ద్దపుకుచు లిమ్మటంచు నొగిదమ్ములు దామరికత్తెనోయనన్.

ఉ. ఆయమృతాంశు బింబముఖు లందఱునీరము జల్లులాడినల్
చాయలఁదక్కుచాగ్రఘనసారమృగీమద కుంకుమద్రవ
శ్రీయుతమైసరంబు విలసిల్లెఁ బరస్పరమైత్రిగూడ గం
గాయమునా సరస్వతులకై వడి లోచనకౌతుకంబుగన్.

చ. అతులసరోవరోభయతటామల నూతనపత్రికోరక
ప్రతతినవాంబుజా కరశరత్ప్రమదా నికరానుబింబ సం
తతులెసఁగెన్ బరిస్ఫురితతత్తనురూప నిరీక్షణోత్సవా
గతఫణిలోకయౌవతముకైవడిఁ జూపరికద్భుతంబుగన్.

చ. జలకములాడి యిట్లు జలజాతముఖుల్ జలజాకరోపరి
స్థలికరుదెంచి చేలములు దాల్చి నెఱుల్తడియొత్తి కప్రపుం

కలప మలంది కన్గవలఁ గాటుకఁదీర్చి మృగీమదంబునం
దిలకము లూని ఫాలముల దీప్తవిభూషణ భూషితాంగలై.

సీ. అలకలు వడి దూర్చె నరుణోష్ఠియొకతె యం బరమిచ్చె నొకకొమ్మ యంబరవలగ్న
కూర్చెఁ గంచుకమొకర్తు కుండలిరోమాళి కమ్మపూసలు ద్దెఁ గొమ్మయొకతె
కజ్జలకచయోర్తు కాటుకనలరించెఁ బరిమళంబిడెనొకర్తు పద్మగంధి
గుణరత్ననిధియొర్తు మణిభూషలునిచె వీవనవీచెనొకర్తు పావనచరిత్రి
చంద్రముఖియొర్తు నెమ్మోవ జంద్రమలఁదె, బూనె నద్దముముకుర కపోలయొకతె
యొకర్తు లతకూన తెలనాకులొసఁగెఁ గూర్మి, జననుతనయాకు రేవతీతనయకప్పుడు.

శా. శాణోల్లీఢమనోజరాజ నిశితాస్త్రశ్రేణులో నాఁబ్రాగు
శ్రోణుల్ రత్నవిచిత్రభూషణసమారూఢ స్వదేహద్యుతుల్
రాణింపన్ ఫలపుష్పకోరకరసప్రాలంబ నానాతరు
శ్రేణీచ్ఛాయల సంచరింపుచు మనస్సేమానురాగంబునన్.

చ. సొలపు వహించి నిల్చి రొకచో మలయాగమరుత్కిశోరసం
చలితతమాలసాల ఘనసారపటీర కదంబనింబమం
జులవనవాటి కాంతరవిశుద్ధసుధాకర కాంతకేళికా
నిలయసమీపభూత ధరణీరుహమూల సువర్ణవేదికన్.

గీ. నిలిచి యచ్చోట వెండిగిన్నియలమున్న, నించియుంచిన సుమవారుణీరసంబుఁ
దరళమృగశాబకాక్షులు ద్రావితావి, యంతకంతకుఁ దన్మనంబావహిల్ల.

ఉ. చానలలోన నొక్కయెలజవ్వని దిగ్గనలేచి కొప్పుమ్మడిం
బూనికమ్మ గ్రొవ్విరుల పుప్పొడిరాల బయోధరోద్ధతిం
గానువడంక హారలతికల్ చెదరన్ జరణాబ్జనూపుర
ధ్వానముతో నటించెఁ గనుదమ్ములు చెందొవచెల్వుఁ దాల్పఁగన్.

సీ. తొలుమొగుల్ తెగనుండి తొరఁగుముక్తాపరంపరలు నాలతలకొప్పవ్విరులు రాలం
గుసుమచాపుమదేభ కుంభోచ్ఛలత్కేతు శాటినాఁ బాలిండ్ల పైఁట చెదరఁ
జెంపమిమ్మరేకులఁ జెవరుతేట్లన సోఁగకనుదోయి నాడెక్క నల్లపులఁ బాఱ
నుడురాజువలనఁ బెల్లుబుకు వెన్నెలపోల్కి నానుమొగంబున రత్నవవ్వు వోలఁకఁ
బృథుపయోధరభార సంభృతిఁగలంగు, చదలనాకౌను దివసంచలనమొందఁ
గరపదాంగద ఝణఝణత్కారమొలయ, మగువయొకతె నటించె మదముకతన.

చ. వెలఁదులు గొందఱాసవపు విస్మృతిఁ బాణి సరోజవల్లకీ
లలితరవంబు పొత్తున మెలంగని గీతికశారహాస్యముల్
సలిపి రనేకభంగుల విశాలనికుంజకుటీరవాటికో
చ్ఛలదళినీకదంబ సరసస్వన రంగదుపాంగసంగతిన్.

ఉ. ఆతలి రాకుబోఁడు లిటు లాసవహీనమదప్రభూతని
ర్హేతుకహాసవాగ్వికృతి నృత్తకళాదివికారభూరిచే
ష్టాతురతన్ బ్రివర్తిలి తమంతనలోఁ దెలివూని సీరిక
వ్యాతిలకంబుఁ గన్గొని ప్రియంబున బల్కిరి మంజుభాషలన్.

ఉ. మానవతీ! సుధామధురమంజువచోరచనైకచాతురిన్
వీనుల కింపుసొంపు నొదవించు భవత్ప్రియకీరమిచ్చటం
గానము నిన్నఁ బాసి త్రుటికాలము దా నొకచోటికేఁగదా
యీవనికాద్రిశాఖలపయిం గనుపింపది దేమివింతయో.

క. సురద్రావియాటపాటల, సరసవిపంచీనినాదసంరంభములం
గరమలరఁగ మనమిట మదిఁ గెరలి వనీభూజశుకసఖిత్వము కలిమిన్.

ఉ. వేఱొకపుష్పవాటి కతివేగమునం జనబోలు నిత్వనినన్
కాఱియ బూనిరిత్త వెదకంబని లేదిటు రమ్ము పోదమా
యారడి చిల్కలన్ గలసి యంతటనింతటనుండు దవ్వులం
బాఱదు కూర్మి నీవు వెనుపంబొడవైనది గాన నావుడున్.

గీ. దినదినము నావలన ఫలం బెనసి వృద్ధి నలరి నేనెంత మాటాడ నంత మాట
మగుడ నాడ నదల్ప నేనెగిరిపడుచు, నఱిగె వనశుకరాజి నెయ్యమునఁ బొదలి.

ఉ. ఆనగరాని యీస్మరశరానలవేదనఁ గుందు నాకునో
మానినులార? యా చిలుకమాటలు నూదులువోలె నెంతయున్
వీనులు గాడిపాఱు వనవీథులయందు విపక్షవృత్తిలో
నూని మెలంగు దాని మనమూరకయుండక రోయ నేటికిన్.

చ. చిఱుతతనంబు నాటగొలె జేతన పెంచిన ముద్దుచిల్క న
న్దొఱఁగి విపక్షవృత్తి వెసనూల్కొనిపోవ వనద్రుమాళిన
కల్ఫలభంగ కాంతుల మొగంబులఁ గ్రోధరసంబుఁ దాల్చి తా
మఱిమఱిఁ గుయ్యఁ గీరనివహంబెద నాయెడ మైత్రిఁ గోరునే.

వ. అని పలుకు శశిరేఖం గనుంగొని వయస్య లిట్లనిరి.

చ. కడుపునఁ గన్నవారి పయికన్నను బెంచినవారిమీఁద నె
క్కుడు బ్రియమండ్రు కావునఁ జకోరవిలోచన యూరకిమ్మెయిం
దడయఁగ నేల నీవనమునం బెరచిల్కలఁ గూడియుండునో
కడువడి నీదుచిల్క వెదకం దగు బోదమటంచుఁ బల్కుచున్.

గీ. వనజవదనఁ దోడికొని బోటికత్తియ, లచటుఁ బాసి మఱియు నాటతోటఁ
గలయఁ దిరుగు శుకనికాయంబులో ముద్దు, చిలుక గానఁబడమిఁ దలఁకి తలఁకి.

సీ. కృతకాద్రికూట నిర్గత నిర్మలాంభోఝరీ తీరమాకందబృంద మరసి
పరిపాకనిర్గళత్ఫలసమావృతదాడిమ మహీరుహ కదంబకముల వెదకి
మరుమచ్చల కేళి సరసీతట నమేరుఖర్జూర కదళికాగములఁ జూచి
జలయంత్రనికట నిస్తులసాంద్ర గోస్తనీ ఘనకాయమాన సంఘముల నెమకి
పొంచియెడనెడ జాజిపూఁబొదల మాధ, వీలతాదుల గొజ్జంగివిరులయిండ్లఁ
గలయ వీక్షించి యచ్చోటఁ గలికి చిలుక గానఁబడకున్కి నెమ్మదిఁ గలఁగి కలఁగి.

క. ఈమాటతోటలోపల, నేయెడఁ గనుపింపదయ్యె నీవనమునకుం
బోయెనొ చిలుకం జతగొని, యాయాచోటులను వెదకనగు రాఁజిలుకన్.

వ. అని బహువిధంబుల శుకాన్వేషణాయత్తచిత్తంబుల నమ్మత్తకాశిను లుండునంత
నక్కడ.

ఉ. అర్జుననందనుండు నిశితాంగజబాణవిషాదవేదనో
త్సర్జితధైర్యుఁడై చెలువదానుభజింపుచు నైందవోపల
స్ఫూర్జితవేదికం బొదలుచు న్మకరంద రసోపమోక్తులన్
గర్జిలు చిల్కఁ జూచె నుపకంఠ రసాలమహీజశాఖికన్.

క. కనుఁగొని యబ్బురపడి ది, గ్గన లేచి రసాలభూరుహాంతికమునకుం
జని తద్రూపరమాలో, కనజనిత నవానురాగ కలితాత్ముఁడై.

క. కీరములు లేవె జగతిన, పారమ్ములు దీనితో శుభశ్రీరేఖా
తారుణ్యలక్ష్మి నెయ్యది, గోరంత సమత్వమూనఁ గొనకొన దెచటన్.

క. బలకృష్ణులకిలఁ గల రా, జులు గానుకలుగ నొసఁగు శుకములు కేళీ
నిలయాంతర మణిపంజర, ములనలరఁగ వాని చెల్వములు గనుఁగొనమే.

సీ. దివిజాధిపతికూర్మి జవరాలి కేళిమందిరపాళి జక్కర దిండిపులుఁగు
ప్రసవకార్ముకశాలి భామినీమృదుపాణి సారసాగ్రవిహార కీరమొక్క

పంకేరుహాసన ప్రియదాసభాంగణ వరరత్నపంజరాంతరశుకంబొ
రజితభూధరరాజ రాజీవలోచన నిలయంబున మెలంగుజిలుకయొక్కొ-
గాని చో నిట్టిసకలలోకప్రశస్త, రూపశుభలక్షణ కళాకలాపమహిమ
మహిమ సలుదాని నండజకుండలమున, నవనిఁ గనుఁగొంటి మేదృగుత్సవము గాఁగ.

చ. అమఁగులు గెంపుఁజాఁ గిలుకుటందియ లందము బచ్చఁజా మెఱుం
గెడలఁగఁ దొప్పు ఱెక్కలపయి న్గలరంగు బలాశకోరకం
బనుగున దోఁప జాలిన ముఖారుణకాంతియుఁ జూచి నెమ్మది
న్గడుఁ బ్రియమావహిల్లఁ జిలుక న్వెసఁ బట్టుకొనం దలంచుచున్.

ఉ. ప్రాంచిరసాలభూరుహము ప్రాంత విని శ్చలదేహుఁడై కటా
క్షాంచలపాళి దానిపయి నాని కరాంబుజ మొయ్య సాచియ
ప్పంచశిలీముఖోపముఁ జుపట్టె సరోజమరంద మాధురీ
ప్రాంచితవాగ్విశేష సముదారముఁ గీరము సత్ప్రచారమున్.

క. పట్టుకొని గేలఁ గవ్వడి, పట్టి శుకము గరతలంబుపై నేరిచి యీ
చెట్టునకు వచ్చు కతమున, నిట్టిది రాచిలుకఁ దొరకె నేమన వచ్చున్.

చ. అనిమదిసంతసిల్లి చిలుకా యలికానకు నిన్ను నాకు సా
మ్మనిక నుఁగొందు నాకుఁ జెప్పుమా యిపుడెచ్చటనుండి వచ్చితి
వని కేటనుండు దాన వరివార్యకృప న్నినుఁ బ్రోచు వారలే
మనికి వసించియుండెదరు మానుగ నున్న తెఱంగెఱుంగఁగన్.

క. నావిని దూరితభయ సీ, డావిలపతి యనుచు నతని కనియెఁ జిలుక రా
జీవమరంద మధురవా, చావైచిత్రి విలాససంగతి సెలఁగన్.

గీ. వినుము నీ మేనమామకు నసుఁగు పట్టి, చెలువములపుట్టినిల్లు విశేషగుణ
వల్లికావాలము సతీమతల్లికయన, వరలు శశిరేఖ పేరు నీ వెఱిఁగినదియ,

క. యొన్నఁ దజాఁ జూచినయది యో, కన్నులకానందరసము గ్రమ్మఁగ నీరూ
పన్నులఁత వాటఁ గొలెఁ గూ, డున్నీరును మఱచి యెప్పుడును మదిఁ గుందున్.

గీ. అత్తెఱఁగెఱింగి చెలితాల్మి కత్తళంబుఁ, జిగురుబాకున నరనరజేసి మనసు
దూరి యాభిమానవిత్తంబుఁ జూరఁగొనియె, నేది మగటిమి వెడవింటిరాచకొడుకు

ఉ. అంతము లేనికూర్మి నిను నాత్మఁ దలంచుచు శయ్యఁ బాసి యిం
తింతనరాని కంతునిశితాశుగవేదనఁ బూనిరేబగల్

జింతలవంతలన్ జివికి చేడియ యొక్కతె కేళిమందిరో
పాంతవనస్థలిం దిరుగుఁ బల్మరు దైవముఁ దూరుచున్మదిన్.

చ. అలికులవేణి యిట్లు విరహార్తి వసీసుమకుంజవాటిలో
సొలయుచునుండు దాని వెతఁ జూడఁగనోడి మదాప్తకోటి ని
న్గలసి చరింపనీ యుపవనస్థలి కేనరుదేరఁ గాంచి కే
వలకృప నన్నుఁ బట్టుకొనవచ్చినఁ జిక్కితి నీదు చేతికిన్.

గీ. నలినలోచన చిన్నటనాటనుండి, కూరిమి దలిర్ప మధురోపహారములిడి
పెనుపఁ బెరిగినదాన నేపెంపుశుకంబు, గాను వినుమయ్య యొకమాట కరుణతోడ.

ఉ. చక్కరవింటివాని నెకసక్కెము సేయఁగఁ జాలునట్టి నీ
చక్కదనంబు జవ్వనము చందముఁ గన్గొని మోహమాత్మలో
నెక్కొని వేఁగుదానిఁ గరుణింపక లాఁతిగఁ జూతురయ్య లో
నక్కట నీవెఱుంగవె మనంగుము బేరజ మాట నెమ్మదిన్.

మ. అనవినిక్రీడిపట్టి హృదయాబ్జము ఝల్లనఁ గీరరాజముం
గనుగొని పల్కనావలనఁ గాదె మనోజనిశాతశస్త్ర వే
దన నలఁగోల దాలిచెఁ గదా యిక నేగతి సైఁచువాఁడ నం
చనుగత మోహ దాహ వివశాత్ముఁడై యతఁడంతకంతకున్.

గీ. కన్నుఁ గవ మోడ్చుఁ దలయూచుఁ గడలు జూచు, సారెకు సురనున వ్వసంచలన మొందు
గరముఁ జెక్కటగదిఖుంచు దురవగాహ, మానశరశాత శరమాయమానుఁడగుచు.

వ. ఇట్లు దురంతకంతుశర సంతానవేదనాక్రాంత స్వాంతుండై సుభద్రాప్రియానుండు
న్న సమయంబున.

గీ. నీరజదళేక్షణలు సుఖాన్వేషణాను, రాగతత్పరలయి సుమారామసరణి
వచ్చుచోఁ దమ మొప్రిల విప్వచ్చునను గుకొమరు కెంగేల రాజకీరమును గాంచి.

క. కంజదళేక్షణ తావక, పంజరకీరంబు గ్రిజిపట్టి కరమునన్
రంజిలుచున్నది యిఁక వెద, కంజనదీక్షింపు కౌతుకము దైవారన్.

గీ. అని యనతి దూర, మునఁ జకోరాక్షులొక్క గుజ్జుగొజ్జఁగిమాటున గొమిర నునిచి
మంజుభాషిణి యనునొక్కమచ్చెకంటి, నలసుభద్రాకుమారుఁడాయంగనను ప.

మ. చని యచ్చోటఁ గిరీటిపుత్త్రి దిజగత్సంస్తవ్య చారిత్రిఁ గ
న్గొని కేలెత్తిడిప్పి మరందబిందుమధురా నూనానులాపోపరం

జనమై పొల్చుభవత్కరాంబురుహ రాజత్కీర మానీశి నం
దనకేళీగృహ పంజరస్థమది యుద్దాత్రి జరాజిందగన్.

క. ఆశుకవి పరివరావన, కౌశలము వహించిదాని సైకొంటివిగా
నాశుకవిపరివరావన. కౌశలము వహింప నీకుఁగర్జమకాదే.

చ. నిరుపమకీర్తిధూత రజనీకర! నీకరసీమనీమనో
హర శుకమొప్పఁగాంచి మణిహాటక కాంచికలాప మానసాం
కురిత నిరూఢలజ్జ మెయి గొజ్జఁగిపూఁబొద పజ్జడాఁగివే
గిరపడుచుండు జాలిగొని కీరము నేగొనివచ్చునంతకున్.

ఉ. నావలభేదిపాత్రికుఁ డనాహతమోహత మోనిమగ్నుఁడై
తావలమయ్యె మాటుగొన దానికి నేమి నికుంజవాటిబో
టీ వెస నాదుచూడ్కికి ఘటింపగదే జగదేకమోహినిన్
బావలవంతదీరఁగ మనంబునఁ గోరికలూరఁ జూచెదన్.

చ. అనవినిమంజుభాషిణి నృపాత్మజ డెందము సీరికన్యకా
మనవఝరీనిమగ్నమని మానినిడాగిన తావుఁజూప న
ల్లన గనుసన్న నాతఁడు చలన్నిబిడేక్షణ చంచరీక పా
ళినిగుడజేసెఁ బైపయిని లేమముఖాబ్జరసాను భూతికిన్.

చ. మునుచికురాంధకారమున మూఁగి వధూముఖకాంతి నిర్ఝరిన్
మునిఁగికుచాద్రి లూతగొని ముత్తరుల న్గన దూర్మికాచయం
బు నెనసియూఁగియూఁగి నునుపాకలతామర దూరిక్రమ్మఱన్
గొనకొనవయ్యె నర్జుని గూరిమిఁబట్టి కటాక్షభృంగముల్.

చ. రమణికటాక్షవీక్షణ పరంపరలన్ ఝషపాళి యానృపో
త్తమపరిభాసితానన సుధాకరకాంతి సుధారసప్రవా
హమునకు నొయ్యనొయ్య నెదురై తదుదారకటాక్ష దృష్టిజా
లము గబంబుఁ గొన్న క్రమ్మరి చలత్వమునన్ మునిగెన్ త్రపాంబుధిన్.

చ. మఱియునఁనూనరాగ రసమగ్నత నవ్విజయాత్మజుండు ప
ల్మఱుఁ దనరూపకాంతి సుకుమారతలన్ దిలకింపఁగొంకుఁ చి
త్తరమును మోహము న్బెనఁగఁ దన్వికుచాంతర హారపాళికిన్
మెరయు బ్రియాంగవైభవసమీక్షకుఁ బొంగుఁ ద్రపానతాస్యయై.

మ. అవనీపాలసుతుండుఁ గామినియు నిట్లన్యోన్య సర్వాంగయు
క్తవయోరూపశుభాంక వైభవనిరీక్షారాగ సంజాతమా
రవికారప్రతిరుద్ధ మానసములన్ రంజిల్ల సౌభద్రుఁ డా
చి వధూటీమణి మంజుభాషిణి వచించెం జేరి ముదల్కొత్తఁగన్.

ఉ. రాజకులావతంస? యలరాజముఖీకుల రత్నమా కళా
రాజవతంస శాత్రవుఁ దిరస్కృతి సల్పుత్వదీయరూపమున్
దేజము మున్నువిన్నయది దీప్తకటాక్ష నిరీక్షణద్యుతి
క్రేఁ జెలువొందఁ గన్నయది చిత్తమున స్మరదమంకురింపఁగన్.

చ. చెలువకు నాటియున్నయది చిత్తము నీపయి నీయడుంగు గెం
దలిరులయాన దాని రసదాడిక మానుపజీరు కాకలన్
గళవళమొందనీక కుతుకంబున వేగఁబరిగ్రహింపు మా
త్మలమము బోఁట్లుసంతసముఁ దాల్పఁగఁగాలముఁ దోరియ కెంతయున్.

క. అనవిని తలయూఁచి కరం, బున మెలఁగెడు చిలుకఁజూచిపోయదవే పెం
చినచారికడకుఁ బొమ్మని, నును ఱెక్కలు గేలనిమిరి నూల్కొనుచేరిమన్.

గీ. ఇష్టమృష్టఫలాళిసంతృప్తిఁ దేల్చి, యంశుమదనూన మృదుగరుదంశుకంబు
నాశుకంబిదె కొమ్మనియతఁడు మంజు, భాషిణికరాగ్రమునఁ నిల్పెఁ బ్రమదమెసఁగ.

మ. చిలుకం గైకొనివేగ వీడ్కొని భవచ్చిత్తంబునం జేరిమ ని
ల్పు లతాతన్వి పయిన్ నృపాలయని యప్పూఁబోఁడి గొజ్జంగిప
జ్జలకేతెంచి త్రపానతాస్యసుషమా సౌభాగ్యవద్దివ్యమం
గళమూర్తిన్ శశిరేఖఁ గాంచి పలికెన్ గంభీరవాగాచితిన్.

ఉ. కన్నియ యీవు రూపజితకంతుఁడు పార్థునికూర్మిపట్టి యా
పన్నవదుర్గిమాంగణ విశాలనికుంజ కుటీరవాటిలో
వెన్నెల జేని మానికపువేదికల న్విహరింపుచున్న వా
రి న్నికటంబునన్ మనకు నెక్కుడు జా గొనరింపఁగూడ నే.

చ. అనిశశిరేఖఁ దోడుకొని యచ్చటుఁ బాసి లతాంగు లేగుచో
ననిమిషరాజపాత్రుని కటాక్షనిరీక్షణపాళి నెవ్వడిన్
వెనుకొనియెం బయోజముఖి వేణినిబద్ధసుమప్రకాండవా
సనలకు మూఁగుగేళివనసంగతభృంగకలాపమో యనన్.

శా. ఆరామామణి నీగతిం బ్రియవయస్యల్ దెల్చి యాత్మీయ కాం
తారాభ్యంతరకుంజవాటి సుమనస్తల్పంబునం జేర్చి చె
ల్వారం దారువసించి చెంతలఁ దదీయస్వాంత సంజాతదు
ర్వారానంగరుజోపశాంతి కరవాగ్వైచిత్రి వర్తిల్లఁగన్.

చ. అలఘుసదధ్వవర్తన సమాదర మౌని జగత్త్రయీనమః
కలన నినుండనం బొలిచి కాలగతిం దమిజన్మపద్మినిన్
గలసిన పాతకంబపరకంధిజల ప్రవిగాహనంబునన్
దలఁగఁగఁ జేయ వేగెడు విధంబున నేగె దినేంద్రుఁ డద్దెసన్,

సీ. సంధ్యానటద్గిరీశ విభూషణాయత ఫణిఫణారత్నగభస్తులనఁగఁ
జరమాంబునిధిజల స్నానార్థి మునిబద్ధ తీరదుకూలకాషాయదీప్తులనఁగఁ
గంధినాయక మదోత్కటసామజోపరి సలలితారుణ కుథచ్ఛాయలనఁగఁ
నధ్వగాహితజైత్ర యాత్రాసమారంభ రతిపశౌర్యానలద్యుతులనంగ
దృఢనియమతత్పరావనీదేవనికర, కరపుటీక్షిప్త విమలార్ఘ్యకశరనికాయ
దళితమందేహదేహరక్తరుచులనఁగ, జనము నుతిజేయ సంజకెంజాయలడరె.

చ. కనుఁగొన నేనుపద్మినుల కైవడి దవ్వులనుండ కెప్పుడిం
పొనరెడుకూర్మిఁ దన్నెడలకుండఁగఁ జెల్లునె వారుణీవధూ
జనితనవానురాగ వివశత్వము బూనె ఘనాధ్వవర్తి యా
నినున కటంచుఁ గ్రమ్మరఁ సహింపక నాయ విచారశీలయై.

సీ. వరసమాగమవేళ సరసి రేచాన చన్గవఁబూయుకస్తూరి కాంతులనఁగ
సాంధ్యనర్తనకేళి సవరించు మడిగాసుముల జేని కుతుకతళుకులనఁగఁ
గమలజాండవనంబుఁ గలయఁగఁ దిమ్మరు సమయసామజ తనుచ్ఛాయలనఁగ
నిజవిటసంకేత నిలయంబులకుఁ బోవు నభిసారికలవసనాంశులనఁగ
గొల్లయిల్లాండ్రు వయస్సల్లఁ గొల్లఁగొనిన, మాయగొల్లని మైజిగినాటుపఱచి
జారచోరులు మిక్కిలి సంతసిలఁగఁ, గలయనల్లడఁ గటికిచీకటులు బొదలె.

చ. సరసిజముల్ ముడింగె మునుసత్ప్రథవతళ్ళనుఁ డొయినుండు దాఁ
గరములగారవింప సిరిఁగాంచి ద్విజేశ్వరసానుబంధబం
ధురతల మించి యీకుముదినుల్ నగ నాథవియోగఖిన్నతల్
బొరసితిమంచు బద్మినులు మూర్చిలికన్నులు మూసెనోయనన్.

సీ. మందానిలవిధూత బృందారకాపగా విపులడిండీరఖండము లనంగ
వ్యోమేంద్రనీలహర్మ్యపరిస్థలదత్త సారహీరోపలచ్ఛవులనంగ
సముదగ్రతిమిరాఖ్య యమునాతరంగిణీ రసములో బెళుకుబేడిసలనంగ
నఖిలకందర్పక్రియాకాలవైద్య సంఘటితతరసౌషధీఘుటికలనఁగ
రాజరజనీ వివాహసంభ్రమసమగ్ర, సురవధూబృంద విరచిత శుక్తిజాత
రంగవల్లికలన నభోరంగమెల్ల, నాక్రమింపుచుఁ దారకలలరె నంత.

గీ. కువలయానంద సంధానకుశలతాభి. రాముఁడై వేగఁ జనుదెంచు రాజు విడియ
నమరులెత్తిన పటకుటీరమన వెల్ఫు, తూని దిక్కునఁదొలి తెల్పు గానవచ్చె.

చ. గురుతరమైమదిం బెనఁగు క్రోధగసంబు దయారుణద్యుతి
స్ఫురణమిషంబునన్ మెఱయ భూరితమఃకరిగర్వపాటనో
ద్ధురకిరణాఖ్య శాతనఖ ధూర్వహమై యుదయాద్రికూటభా
సురమగు మత్తకేసరికిశోరమనన్ శశిదోఁచె నత్తఱిన్.

ఉ. భూరప్రవంతనూఁది కవబాసె రథాంగచయంబు దీర్ఘికా
కైరవరాజి సౌరభవికస్వరమై వికసించెఁ జీకటుల్
బేరెము వాఱె పుష్పశర వీరుఁడు గార్ముక మెక్కుఁబెట్టెఁ జె
ల్వారె హరిన్ముఖాంతరస మాకలితంబులు బండువెన్నెలల్.

వ. ఆసమయంబున.

ఉ. క్రొన్ననవింటివాని విరిగోలలవాఁడికి నిండురిక్కరా
వెన్నెలవేఁడికిన్ గడఁగి వీచెడు వాసనగాలిదాఁడికిన్
జెన్నుదొలంగి సజ్జడిగి చేడియ చెంగటి కన్నెమావి నీ
డన్నివసింపఁ బోవ నచటన్ గలఁచెన్ శుకకోకిలధ్వనుల్.

ఉ. అచ్చట నిల్వకొక్క జలజాకరతీరము చేరితత్పయో
జోచ్చలమున్మధురాళిపృతనోజ్జ్వల గానరవంబు వీనులన్
జొచ్చిన నందుబాసి సుమనోగృహ మొక్కటిజాచియుండఁగా
వచ్చునె దీనిలోన మరువాలిక తూపులయిల్లుగాదొకో.

చ. అనివిరహవ్యథావివశమైనమతిన్ బవమానధూత నూ
తన సుమవల్లిఁబోలె వనితామణి దిమ్మరఁ గూర్మినెచ్చెలుల్
గనుగొని చేతులంబొదవి క్రమ్మఱఁ దెచ్చి ప్రసూనశయ్యపై
యునిచిన లేచి యిట్లనియె నుగ్మలులంగని గొందలంబునన్.

ఉ. ఏచిసుఖాప్తిఁ బాయక నిజేశులకౌగిళులందు నెప్పుడున్
జూచినతంగెడుల్ బలె విభూషణభూషిత దేహవల్లికా
రోచులఁ బోల్చు కన్యకలు రోయ స్మరార్తి గృశింప నింతగా
నోచితి మీరలూరక ననుం జాతలం దెరలింప నేటికిన్.

మ. తిలకింపం బ్రతిపక్షిరాచిలుక జాతిద్వేషి చైత్రుండు పూ
విలుచేదాల్పు సదామధువ్రత గుణాన్వీతుండు ప్రాణంబు దా
యలు గాడ్పుల్ శశియంకకాడు పికమయ్యయ్యో గళగ్రాహి యి
బ్బలవద్వేషులలోన నెట్లు విహరింపన్వచ్చు నాబోటికిన్.

చ. ఎదఁ జిగురాకుఁబాకు గదియించెద వెన్నెలచిచ్చుఁ జొచ్చెదన్
మృదుబిసతంతుజాలపుటురిన్ గళమూన్చెదఁ బుష్పనాళిభృం
గెద నతిసాహసాప్తి గమకించి తుషారవిషంబుఁ గ్రోలెదన్
బిదప ప్రసూనధన్వి శనబీరము నెవ్వ తెలియఁదఁ జాఁపునో.

మ. పలుమారున్నమసీధువాని జనితాభంగోన్మదోద్వృత్తి వ
ర్తిలుచండాలుల బల్లుణంబున బగల్ రేయిన్ జగంబంతటం
గలయంబర్వననంగభూతకృత సంతాపంబునుం బొంది తో
య్యలి నిల్పోపక హో యటంచు సుమశయ్యన్వ్రాలె మూర్ఛాదశన్

చ. అటీమటి గబ్బిగుబ్బగవ హారలతల్ కదలన్ మెఱుంగుముం
గురులళికంబు గ్రమ్మ నెఱిగొప్పవయంగ నిడూర్పు నేఁడి వా
తెఱనలయింప గ్రొంజెమట దేరఁగఁ జెక్కులఁ బూవుపాన్పుపై
యొఱగిన లేమఁ జూచి యడరూనిన డెందములన్ సఖీమణుల్.

క. స్మరపాణి సంభృతైకువ, శరాసనానిశ విముక్తసారశరాళీ
దురహోమూర్ఛితచేత, స్సరసీరుహ యయ్యె నకట సతియనిమతీయున్

చ. చివురులఁ బాదముల్ బొదవి చేతులు దమ్ముల నొత్తి కన్నులం
దొవలనమర్చి బాహువుల నూత్నమృణాలికలూన్చి గబ్బిచ
న్గవ విరిగుత్తులాని సిరిగంధము మేననలంది చెక్కులన్
దవిలిచి చంద్రిఖండములు దన్వికిఁ జల్వలు గూర్చిరంగనల్.

ఉ. ఆరమణి న్కుచాగ్రనవహారమణి స్నగశాసిదోగసి
కూరిమనోజబాణతతిఁ గూరినభారపువంత జల్వలం

గూర్చి కూర్మిచెల్వ లాకళాంతయడంచి సువర్ణరత్నశో
భారుచిరోన్నతాసనముపైఁ గదియించి వచించి రత్తఱిన్.

క. తరుణి మనము మెప్పింతము, మరుఁ జాపగుణీకృత భ్రమరు సుమనస్తో
మరులచ్చికోమరు మణిదా, మరుచిర నతిసుందరున్ సమర్చల ననుచున్.

చ. మలయమరుత్కిశోరహతి మవ్వఁపుఁ దేనియజాలువారు మం
జులసుమకాయమానమునఁ జొక్కఁపుఁగప్రపుఁ దిన్నెమీఁదస
ల్లలిత నవీనసారసదళంబిడి యందు మృగీమదంబునన్
వలపులవింటివాని చెలువంబు లిఖించి విచిత్రవైఖరిన్.

మ. వరసౌభాగ్యకళాభిరామ రతితద్వామాంకమం దావహిం
చియుతుసాన్వి సుధాంశులన్ సరస నాశీతానిలవ్యాళ భు
క్పరభృత్కీరమరాళ భృంగముల నొప్పన్ మ్రోలఁ జిత్రించి పం
కరుహాక్షీ సఖులిట్లు సమ్మదసమగ్రస్వాంతలై యంతటన్.

క. సముచితభక్తిశ్రద్ధల, సుమశరు నావాహనాది షోడశపూజా
పరిముదితుని జేసివారా, కడుమొగిన్ గుమిగూడి లేచి ఘటితాంజలులై.

చ. శరధిసుతాసుతాయ సుమచాపధరాయ రతీశ్వరాయ శం
బరమథనాయ గంధపవమానమదద్విరదాయ పాంథసం
హరణచణాయ లోకభయదాద్భుత విక్రమభాసురాయ సుం
దరతరమానితాయ మదనాయ నమోనమయందు మ్రొక్కుచున్.

చ. అగణితభూరికాంతుల శరాసమున న్విషజాతసంగతిం
దగుగుణమూన్చి యందు సుమనఃప్రియబాణము సంఘటించి ము
జ్జగమరుదందఁగా నిజభుజస్ఫుటశక్తిసమగ్రతన్ ఘనా
ధ్వగపురము ల్మర్దించు నిను వర్ణనఁ జేసెద మీశ గాస్మరా.

ఉ. ఏయెడ లేరె చాపధరు లిద్దర నాథులొంశు రెంటుగా
చేయుదు రెంత నేరుపది చెన్నగు గన్నులవింటఁ గమ్మపూ
సాయక మూని రెండొకటి సల్పఁగజాలిన నీదుకౌశలం
బాయజుఁడైన నెన్న నసమర్థుఁడు లోకులఁ జెప్పనేటికిన్.

క. అని బహువిధముల నాక్రో, న్నవింటి వజీరునిట్లు నయసముచితవా
క్యనిరూఢిఁ బొగడుమగువలఁ, గనుఁగొని శశిరేఖ పలికెఁ గనలుమనమునన్.

ఉ. ఏలిఁగుజన్మమైత్రియు మధూన్మదవృత్తియుఁ గాంచినట్టిచం
డాలులఁ బల్గుణంబుఁ గొనియక్కట తాను నిజైకధర్మమున్
జాలఁ గలంత చేసికొని చానల నేఁచ ననంగభావమున్
దాలిచియున్న వీనిఁ దగునా కొనియాడ మృదూచితోక్తులన్.

వ. అనియమ్మరు నుద్దేశించి.

చ. ఉరక మనోజ నీ వెదిరి యుగ్రిని దన్నిటలాంబకాగ్నిచేఁ
దొలఁగి శరీరము న్మఱల దోఁచితి పాంథజనాఘవృద్ధినో
మఱి రతిపుణ్యకర్మమహిమంబుననో యటుగాక యునిక్కఁగ్రి
మ్మఱ హరఫాలనేత్రశిఖ మ్రగ్గుజనుల్ బ్రతుకంగ నేర్తురే.

ఉ. ఆకమలాయతాక్షుఁ డఖిలావనుఁ డాతని నూతివోట నే
నీకు సహోదరిన్ దెలియ నేరక మార? కడంగి నన్ను నీ
లోకములోన మానినులలో నొకదానిగఁ జూచి యేఁచినన్
నీకరకార్ముకంబు చదినీరసమానటు నేశపింపనే.

క. కామిని పలుదెరగుల న, క్కాముని నిటు దూఱిదూఱి కమనీయకళా
స్తోముని సోముని సుగుణ, స్తోముని వీక్షించి పలికె సాలసినమదిలోన్.

మ. సుమనస్సంతతి బోవుచుం గువలయాస్తోకానుమోదంబు నెం
పమరం జేయుచు సత్పథాభిగమనవ్యాపారసర్వజ్ఞమూ
ళిమణిశ్వప్రభలన్ మదారిదళనాళీఢప్రభావంబునం
గొమరై రాజన చంద్ర? నీవబలలం గుందింపనర్హంబొకో.

సీ. నిన్నాదలధరించు నీలకంఠునకు హాలాహలజ్వాల గ్రాలుటెంత
నినుఁ గన్నగానొసర్చినభీమ దానవరిపునకుఁ గార్చిచ్చు మిఱ్ఱింగుటెంత
నినుగర్భమున వహించినపయోరాశికి బాడబజ్వాలనసంభరణమెంత
నినుదండఁ జేర్చిననీరజనీహృదయేశున కనలప్రవేశమెంత
మహివిషంబునకు విషంబవు దవంబు, నరుదవంబవు బాడబాగ్నికి నిబాడ
బానలమవగ్నికినగ్ని వజ్జమధన, చల్లదనమేల నీ మేనఁ బల్లసిల్లు.

చ. ఆనయమునన్ వియోగుల దయారహితాత్ముఁడవై మథింపఁ జెం
దినకలుషంబు చేర నతినిష్ఠురమైన మహామయంబునం
దినదినమున్ గృశింపుచును ధీరతదక్కి కళావిహీనతం
గొనకొనె దుర్విహింసకులకున్ దురవస్థలు రాకమానునే.

గీ. సరసిజారాతి దుస్సహవిరహభార, పరవశస్వాంతయై యిట్లు బహువిధముల
దూలనాఁడుసరోజాక్షి మోర్లనిలిచి, రమణుల త్రతతి నాబుతు రాజుగూర్చి

చ. అలసుమనోనువృత్తి మధుపావళికిన్ బలుగాకి మూకవ
ర్తిలిపొడవైనమూఁగకు శృతిప్రియవాగనుభూతి మానితా
త్యలఘుత చంచలాత్మునకు నందఁగఁ జేయుచు నిమ్మహావనీ
స్థలికి ప్రభుండవై తగువసంత? నెలంతల నేఁచుటొప్పునే.

గీ. చల్లదనముల కెల్ల నాస్పదమవీవు, ప్రాణబంధుండవఖిల ప్రపంచమునకు
మారగురుతల్పగుల గూడి మానవతులఁ, గొండలము వెట్టదగ దోరి మందపవన.

క. బాలికల నేఁచుపాతక, శీలుండవు నీవటంచుఁ జెందినకినుకన్
నాళీకభవుడు నిన్నొక, మూలన్ బడవైచె నురగముల కశనముగాన్.

మ. ప్రతిపక్షస్థితిఁ దాల్చి క్రోధముదలిర్ప న్మోమునన్ మాటమం
చితనంబింతయు లేక యీఘనతతుల్ జేకొన్న నానాఫల
ప్రతతిన్ భంగమొనర్పుచున్ దిరుగుకీరవ్రాతమా! యేటికీ
శతపత్రాయతనేత్రి సాంకవతనూ సౌరభ్యనర్దింపఁగన్.

క. ఓకలకంఠిక సతినీ వేక గ్రీవముగ మొలఁగి యేఁచఁగరానే
లా కన్నెఱఁ జేయుచుఁ బలు, గాకులజతగ నైనీకుఁ గాని గుణమొగిన్.

గీ. మానితాతనుమధుర ధర్మంబు గుఱుచ, పఱచి సుమనస్సమూహ సంపద హరించి
యెప్పుడుఁ గుజన్మమైత్రిచే నింపెసంగు, మధుపములకేల జెలిమీద మమతగలుగు.

చ. సరసిజగంధులిట్టులు వసంతమరుద్పికకోకిలాదులన్
బరువిడి దూఱిదూఱి విరిపాన్పుపయిన్ వెలయింపఁ జేసియు
న్నరసుతు సౌకుమార్యసుగుణప్రతిభా కథనానులాపవి
స్ఫురిత ముఖాంబుజాతలగుచున్ దనరార ననంతరంబునన్

గీ. రాజకరపీడచేఁ గుంది రహిఁ దొలంగు, పద్మినీసంతతికి నాత్మభర్తరాక
మునుఁ దెలియఁ జెప్పవచ్చినయినునిమాత, చొప్పునను పూర్వదిశ వేగుఁజుక్కవొడిచె.

గీ. జలజములువ్రాంగ గలువలచాయగ్రింగ, రాజబింబంబు చరమాంబురాశిఁ గ్రుంక
సింధురాజన్యరతిర్భయచ్ఛిన్నవార, ణీపయోధరహీర కలాపమనఁగ.

ఉ. శోకమువిందు బద్మములకుం బ్రియభర్త మురారిదక్షిణా
లోకము వేదసంపుటము లోకహితుండు విభాస్వదంబర
శ్రీకమనీయభూషణము చీకటికిన్ బగవాఁడు దోఁచె బం
ధూకసుమద్యుతిన్ దెగడు తోరపుకాంతినినుండు తూర్పునన్.

చ. మనసిజబాణసంచలితమానసయౌ శశిరేఖ నెచ్చెలుల్
వనమునఁ నుండనీక కొనివచ్చి విచిత్రమణీనికేతనం
బున విరిపాన్పుజేర్చి నరపుత్రికథారచనానులాపకా
లినులయికాలయాపనము లేమకు సల్పుచునుండి రంతటన్.

ఉ. భాసురమయ్యెఁ గేళివనపాళివిదూరితపాంథమానసో
ల్లాసము శీతలానిలవిలాసము జాతిలతావళీపరి
త్రాసముగోమలచ్ఛదశరగ్రథిత ప్రథితాంగజైక్షవే
ష్వాసము గేకినీరుతివిరాసము నౌ మధుమాస మెంతయున్.

మ. తలిరుంజాయల సంజకెంపొదవ మొత్తంబై పూమొగ్గదు
కర్కలడాల్ మించె మదాళిమండల గగుత్కాంతిచ్ఛటాధ్వాంత మ
గ్గలమయ్యెన్ శిశిరతుకభాస్కరుఁడు గ్రుంకన్ కమ్మపూఁదేనె
మం దలమెన్ గాపిలె పాంథచక్రిములు జైత్రాబ్జప్రబోధంబునన్.

మ. వనలక్ష్మీన్ వరియింపుచో ద్విజకులవ్యాహారమంత్రంబులన్
వనవేదిస్థలిపైఁ బలాశకలికావహ్నిం బ్రతిష్ఠించి నూ
తనమాధ్వీకృతధార మాధవుఁడు దాఁ దత్ప్రీతిఁ గావింపఁ జే
రెఁగనఁదోడ్తోదిశలావరించె మదవద్భ్రోలంబధూమచ్ఛటల్.

చ. శ్రుతిహితవాగ్విభూతి పరిశోభిమహావని మండలద్విజ
వ్రతతులనూనమాధవు కృపన్ సకలేష్టఫలాప్తిఁ గాంచనౌ
శ్రుతిహితవాగ్విభూతి పరిశోభిమహా వనిమండలద్విజ
వ్రతతులనూన మాధవుకృపన్ సకలేష్టఫలాప్తిఁ గాంచవే.

సీ. కప్పుపెన్నెఱులయ్యెఁ గండుతుమ్మెదబారు లారపుగల్గునసంటు లూరులయ్యె
సురుచిరాధరమయ్యె నరుణబింబఫలంబు నవకోరకంబులు నఖములయ్యె
గబ్బిపాలిండ్లయ్యెఁ గమ్మపూగుత్తులు వనరుహంబు మనోజ్ఞవదనమయ్యె
శుకపికారవములు సూక్తివైఖరులయ్యె మృగుపల్లవంబులు పదములయ్యె

బాహులయ్యెలతాతతుల్ బ్రసవరజము, గుసుకటీరనిబద్ధదుకూలమయ్యె
వాసనయయ్యెను సంపంగినవవనేంది, రాబ్జనేత్రిక వామనియావనమున.

మ. మునుఁ గూర్చెన్ సుమనస్సమూహమున కామోదంబు నత్యాదృతిం
దనిపెన్ మాధుకరావళిన్ బహురసద్రవ్యాప్తి శుభ్రోత్సవో
క్తి నిరూఢద్విజపాళి నీప్సితఫలాఢ్యంబుఁ జేసె న్మహా
వనివాల్లభ్యమునన్ వసంతుఁడు దయావర్ధిష్ణుభావంబునన్.

చ. కలితవనక్షమావలయగంధ నిరంతరరాగయుక్తిఁ జై
న్నలరెడు పల్లవాన్వితకరై యలగొమ్మలు పుష్పగుచ్ఛపా
త్రిలఁ గలకల్లుబోయ వెసఁ ద్రావి మదాప్తినుదాత్తగీతికా
కలననటింపుచుండు నళిగాయకకోటి మధుప్రియంబుగన్.

చ. అదృతిఁ దావులంటుచు రజోంశుకమూడ్చి మరందసాత్త్విక
స్వేదముగ్రమ్మఁగా మధుపవృత్తసితేతర రత్నదామక
శ్రీఁదగుదీవచేడియల చెన్నగుక్రొవ్విరిగుత్తిగుబ్బలన్
మోదమెలర్పసోలు విటముఖ్యులఁబోలె మరుత్కిశోరముల్.

చ. మలయజసమీరణాబ్జరిపుమాధవులున్ సహాయులై
కెలఁకులరా మరుండు పికకేకిగళస్వనకాహళార్భటుల్
వెలయ శుకాశ్వమెక్కి వెడలెన్ బథికాహితదృగ్భయానకో
జ్జ్వలసుమనశ్శరాసనసుసంఘటితామ్రదళాంకురాస్త్రుఁడై.

ఉ. హైమజలంబులన్ జలకమాడి కటీధృతధౌతచేలలీ
లామహనీయులై పరిమళద్రవమూని ప్రఫుల్లమల్లికా
స్తోమముకంఠదేశములఁ జొన్పి మనోహరభుక్తిదేలియా
రామములన్ సుఖింతురు పరస్పరవాంఛల భోగులత్తఱిన్

వ. ఇట్లఖిలజనానందసంధానకారణంబగు నక్కుసుమాకరంబున నొక్కనాఁడు.

మ. అసదృక్షద్వ్యాదరాతిభీమబల భీష్మాదిత్య పుత్రాద్యశే
షసుహృద్బంధుభటావళుల్ గొలువఁగా జంభద్విషత్పూర్ణభో
గసమృద్ధిం గొలువై సువర్ణరుచిరంగన్మంటపక్షోణిను
ల్లసిలం గౌరవరాజు కౌతుకవిలోలస్వాంతుఁడై యత్తఱిన్.

చ. సలలితఖడ్గశోభితుని సాంకవగంధ విభాసిగండమం
డలుని శిఖాధివాససుమనస్తుత గైరికసానురాగు న
త్యలఘువినూత్న రత్న కటకాంచిత పాదవిలాసు భూమిభృ
త్తిలకముఁ బోలి కౌతుకమతిన్ వనపాలురు గేలుమోడ్చుచున్.

చ. ధృతివిజితాసుహృద్వసుమతీ! సుమతీ! సితకీర్తిధూతరా
జతగిరిశంఖ! యేరికి వశంబగునే సుమనోధివాసభా
సితసురసాల విస్ఫురణఁ జెల్వగునిర్మలి నాప్సరస్తతిన్.
క్షితిఁ జెలువొందు నందనముఁ గేరెడు కేళివనిం గణింపఁగన్.

క. నాళీకనాళపారణ, పాళీకమనీయపక్షపవమానచల
న్నాళీకయుతమదాళీ, నాళీకలకేతికేళి నలరుం గొలఁకుల్.

కవిరాజవిరాజితము.

శ్రీరుచిరసారఘన సారకరవీర తరువారములు భూరితరసౌరభములం గా
సారసరసీజ సముదార మధుపూర మదగౌరవ వికారసువిహారిమధులిట్ప్రిం
దారవవినోదముల హారిహిమవారియుత సారఁబులతీరములఁజారుతరనానా
గారములచేరువలఁ దోరపుసమీరణకిశోరములఁ గేళివనధారుణి జెలంగున్.

ఉ. మృదులసరోరుహచ్ఛదహరిన్మణిభాజనరాజివాఁ పృష
త్సదమలమౌక్తికంబులిడి జక్కఁగఁ జెందొవచేతులూన్చి ష
ట్పదయువతీసుగీతికలపైఁ బయినారతులెత్తి గోరుచుం
డుదురనువాసరంబును నినుండని నీదు వనోర్వీఁ బద్మినుల్.

చ. పనిఁబడి నశ్వథంబెనసి భవ్యతరుల్ సుమనోభిరామతన్
గొనకొనియుండ వానియలఁ గొమ్మలనంటినపల్లవప్రజం
బునొగలఁ జేయుచున్ ఋతువిభుండనుపంగవనప్రియావళీ
ఘనభటసంఘముల్ వెలయుఁ గాచెనుహాకలనిస్వనార్భటిన్

మ. లలి లాలించి మరుద్విటుండురుశుకాలాపాలి గేళీ వనీ
నిలయాంతర్గతవల్లికానవపురంధ్రీజాతిగుచ్ఛస్తనా
వళిపైవ్రాలి నళీనఝుంకృతుల రవ్వంబెట్టి యూటాడుము
గ్ధలు ప్రౌఢాధిక భావసంగతులెఱుంగన్నేర్తురే యెచ్చటన్.

ఉ. భూపవరేణ్య కేళివనభూపవమానకిశోరసంచల
న్నీపవనీపరాగతతి నిర్మలధర్మలసత్సుధామయూ

ఖోపలవేదికన్ దొరసి యుండు వియోగులకంగజాతసం
తాపనివారకంబయి నితాంతసుఖంబిడుచంద్రికానిశన్.

ఉ. కూడి కెలంకులన్న సుచుకోయలబోయలమూకనాదువా
దోడుగ వాడికోల్విరులతూపులమొత్తము పచ్చవిల్లు చే
దోడుగఁ దానదృశ్యత గుదుర్కొని శంబరభంజనుండు వేఁ
టాడు వనోర్వి నధ్వగమృగాళులకున్ భయమావహిల్లఁగన్.

మ. తలిరుంజాయపసిండిపూతల సముద్యత్కోకిలవ్యూహకా
హలనాదార్భటిఁ గీరతోరణ సమూహవ్యాప్తి వాతోద్గళ
త్కలికామౌక్తికరంగవల్లికల హృద్యంబై వనీవీధిభూ
పలలామాఢ్య భవత్సభాభవన సౌభాగ్యంబుఁ దెల్పుం జుమీ.

క. ఇనధామభవత్కేళీ, వనధారుణిఁ బొగడు నేర్ప వరలదు గరళా
దనధాత్రీధులకైనవ, చనఘాటిన్ మమ్ము బోటిజనులకు వశమే.

క. అనివనవిభవము బొగడ న, వ నిరుపమానోక్తికలన వనపాలురుద
విని విని పటుసమిదవనీ, వినిహతరిపునృపుఁడు రాజవీరుండంతన్

క. ఆధోరణాగ్రణి నిజా, జ్ఞాధారణకుశలుఁడై లసజ్జగతీభా
రాధారసప్తకులగో, త్రాధరసమశక్తిబంధురము సింధురమున్.

ఉ. చెంగటఁ దెచ్చి నిల్పఁ బోలిచెంగట దానలుఠత్ప్రమత్త సా
రంగము బుష్కరాంబుకణరాజి నిరంతరరాజమాన సా
రంగ ముదగ్రశోణరుచి రాంకవదీప్తకుథాభిరామ సా
రంగ మనూనకౌతుక తరంగిత సర్వజనాంతరంగమై.

మ. ద్విరదోత్తంసము నెక్కి చెచ్చెర ధరిత్రీమండలాఖండలుం
డతుదెంచె న్గధరక్త రాంకవరుచిప్రాంచత్తటిత్కాంతి బం
ధురదానోదకవృష్టి ఫీంకృతిరవానూన స్ఫురద్గర్జఁ జూ
పరకాసింధురమభ్రవిభ్రమముఁ దెల్పం దాఘనాఘంబునన్.

చ. కరిచరణోద్ధతిం బుడమిగ్రిక్కిదల నిజకేళికావనీ
సరసిఁ జనంగ మ్రోలఁ దగెఁ జంపకపుష్పరజంబు గంధపుం
గకువలియవ్వనేందిర లగం దనుడాయఁగవచ్చు కేలికిన్
గరమనురక్తి మున్నుపథగాఁగనకాంశుకమంపెనోయనన్.

ఉ. ఆనరలోకలోకహితుఁ డాశ్రితచక్రిమనోనుమోద సం
ధానకరాత్మతేజ మహితక్షితి భృత్తమిరాపనోదనం
బై నవపద్మినీసముదయంబలరింపఁగఁ డాసెఁ గేళికో
ద్యానమనూనసూన నికరాసవమాద్యదళీనగానమున్.

ఉ. డాసిగజంబుడిగ్గి నికటద్రుమ హర్మ్యవిటంక సంగతో
ద్భాసిలతావధూజనము భవ్యతరద్విజలోకవాక్యపా
ళీసహితంబుగా మది దలిర్చెడు భావిఫలప్రదీపితో
ల్లాసముతోడఁ జల్ల విరుల న్నిజమౌళిఁ బ్రవాళపాణులన్.

క. ఆలోకనములు గేళివ, నాలోకన కౌతుకంబులై వెలయ ధరి
త్రీలోలాక్షీ రమణుం, డాలోవనిలోనికరుగ నపుడు బ్రియమునన్.

క. ఆరామపాలురందొకఁ, డారామాంగ భవమూర్తి కనియె నఖండ
శ్రీరామాధిరమణ గను, మా రామావనివిలాస మతిముదమొదవన్.

సీ. ఇవిమత్తరోలంబ మృదుగీతికాలంబ నవలతాంతకదంబ భవనపాళు
లివి రసాలపటీర హింతాలఖర్జూర కరవీరఘనసారతరువరంబు
లివి మానసమరాళ యువతీగరుల్లోలజలజోత్పలవిశాల సరసులతతు
లివి మాధవీకుంద మృదుమల్లికాబృంద నిరుపమానమరంద నిర్ఝరంబు
లివి సుధాకర కాంతాతిహృద్యవేది, కాసమావృత పరిమళా ఖండవకుళ
సుమరజఃపుంజములటంచు సూక్తికలన, నవనివిభునకుఁ దెల్పె నయ్యవసరమున.

మ. సరససమీరణాంకుర వశంబునఁ గంపితయై మరందశీ
కరనవఘర్మవారి దొలక న్విరిదావులఁ గొమ్మయోర్తు వి
స్ఫురదళినీ కటాక్షములఁ జూచుచు నూనపరాగచేలయై
సరసకురావిభుండలరెఁ జారుఫలస్తన భారనమ్రితన్.

మ. మహికాంతుం డిటులాత్మకేళి వనసీమావైభవాలోకనో
త్సహనుండై మృదుమల్లికాసుమలతా సౌరభ్యలక్ష్మీ వల
త్సహకారద్రుమవేదిపైనిలిచె శశ్వద్గంధవాతాంకురా
పహృతాధ్వశ్రముఁడౌచుఁ జెంగటవనీపాలుం దనుంగొల్వఁగన్.

వ. అంత.

సీ. అనువుగా మస్తకంబున జటాజూటంబు గురువింద మకుట విస్ఫురణఁ జూప
నిటలస్థసురధునీతట మృత్తికోర్ధ్వపుండ్రిలత చందనరేఖ చెలువుబూన

మైవన్నె దొరసి వక్షోవనమాలిక ల్నవతారహార గౌరవము దెల్పఁ
గటిమండలీబద్ధ ఘనతరైణేయంబు గురుచిత్రపరిధానగరిమ మెఱయ
నవిల మేళన సప్తస్వరానుగేయ, మానమృదుతంత్రి కానితమహతిఁ దాల్చి
నాకమునను౦డి నారదుండరుగుదెంచె, రాజసంబున గౌరవరాజుకడకు.

క. రాఁగని నారదముని యను, రాగనిమగ్నాత్ముఁడగుచుఁ బ్రవిమలమణిశో
భాగురుపీఠి నలమహా, భాగురుచిరమూర్తి నునిచి పార్థివుఁడంతన్.

క. సముపాత్తభక్తి మెయిన, ర్ఘ్యము బాద్యమొసంగి కుశలమారయుచు మహో
ద్యముఁ బారదరుచిముని స, త్తముఁ బాథోధిశయనాంఘ్రి తత్పరహృదయున్.

మ. లలితారూఢతపఃకళాసురుచిరాలంకార మౌనీశ్వరో
త్పలినీమిత్ర! దృగుత్పలోత్సుకతఁ గూర్పం జాలె నీరాకయొం
దులకుంబోవుచు నిందువచ్చితి మహాత్ముల్ దర్శనం బిచ్చుటన్
ఫలమత్యంతముఁ బొందెఁగాదె మముబోఁట్లన్ ధాత్రి నూహింపఁగన్.

చ. సమధికభోగభాగ్యములు సాగరజాధరజాధిపాధివా
సముల జవాసవాసవ నిశాంతము లాసురయక్షకిన్నర
ప్రముఖజగంబులున్ దిగధిరాజపురంబులు దావకాభిగ
మ్యములుగదా! గదాధరపదాంబురుహస్తుతిపూజనాదరా.

ఉ. ఆదరణీయవైభవ సమన్వితమైనది లోకమెద్దియో
నాదరహాసభాసివదనంబున నమ్మునిపల్కె విశ్వధా
త్రీదయితేంద్ర! యెల్లెడలఁ దిమ్మరి మానవలోకవీక్షణా
మోదరసంబు చిత్తమున మున్నుదయింపఁగ డిగ్గి యొకచోన్.

శా. శ్రీకాంతాధిప! గాంచితిం ద్రిభువనైకస్తుత్యసామ్రాజ్యము
ర్వీకంఠార్పితహారనాయకమణి శ్రీఁబోల్చు మాణిక్యశో
భాకీర్ణాలయగోపురావరణ హర్మ్యద్వారకన్ భక్తరా
జీకళ్యాణకరప్రదీప్తగుణ లక్ష్మీద్వారకన్ ద్వారకన్.

ఉ. కాపురమప్పయోధినినుకాన్పన కాపుర ముజ్వలన్మణీ
గోపురదీధిస్థగిత గోపురమున్ మదకాలకూటరే
ఖాపుర మర్ధిరాజదలకాపుర మాపరిపూర్తిఁ సాటిగా
నోపురహింగణింపఁగఁ దదున్నతిఁ బన్నగభర్తజాలునే.

ఉ. భాసురవజ్రకోటి రుచిభారధురంధరమై యసంఖ్యరం
భాసురసాలకానన సమంచితమై బహుదానరత్నరా
డ్వాసితమై నితాంతగురువర్గనిబోధిత నీతికాటప
స్థై సొబగొందు ద్వారవతి కాసురరాజపురంబు సాటియే.

ఊ. ఆనగరంబుసాటిముద మాన గరంబు జగంబునందు నే
గానఁగణించి శ్రీవిభునిగా నగధారి ముఖంబు దత్కథా
గానగరిష్ఠమై యలరఁగా నగభేదను వీటనుండి నే
గానఁగ నేఁగఁదా మనుపుఁగాన గణేయదయామయాత్ముఁడై.

క. డాయనరుదెంచి మునివరు, డా!యనఘ యటంచు నన్ను నర్చావిధులం
బాయనికుతూహలతనా, థా యని బద్ధాత్ముఁ జేయఁ దలకొని నేనున్.

సీ. మొగులుచాయలవాని బగడంబు జగడంబుఁ దెగడు కెమ్మోవి సోయగమువాని
వెడఁదవక్షమువాని వెలిదామరల నోమఁగల సోఁగకనుదోయి చెలువువానిఁ
బసిఁడిపుట్టమువాని బలురక్కసులపెంపు నలయింపువలయింపు టలుగువానిఁ
దళుకుచెక్కులవాని నెలసంచు నలయించు మురిపంపు లేనవ్వు మోమువాని
గొల్లయిల్లాండ్రయిండ్లలో గొల్లలుగను, జున్ను వెన్నలు మ్రుచ్చిలితిన్నవాని
గొలుచువారలతలపులో మెలఁగువానిఁ, బచ్చవిలుకానితండ్రి వాకుప్రిచ్చిపొగడి.

ఉ. కాంచితి శౌరిచెంత మణికాంచికలాపకనత్కటీతటీ
కుంచితవార్ధికాంచి నలికుంతలఁ గాంత లతాంతగుచ్ఛకో
దంచదురోజమండల దృగంచలచంచలతా ధరీభవ
చ్చంచలఁ బల్లవాధర రసాధర కాంచనగాత్రి నొక్కతెన్.

క, కనుఁగొని మునుఁకొనియాడుచు, దనుజవినిర్దళన! వనజదళనయన! ముకుం
ద నగోద్ధర యీకుందర, దన యేదంపతులకూర్మితనుజాతయొకో.

క. ఆవనజాక్షుఁడు మునికుల, పావన! యిది సీరికన్య భవ్యనయశ్రీ
లావణ్యధన్య సుగుణల, తావాల సతీమతల్లికాభరణమిలన్.

క. కుందరదన శశిశేఖయ,నం దనయు సుమా విధాతృనందన యనవా
నందమిరవొంద నానక, దుందుభినందనుని యాజ్ఞ దొరకొని నేనున్.

క. జలనిధివేలారశనా, వలయాధిప నిన్నుఁ జూడఁ దచ్చితి వినుమా
గలదొక హితోపదేశం, బలఘుతరా మోదమొసఁగు నది నీమదికిన్.

చ. వెలువుర యక్షకింపురుష పన్నగకిన్నర రాజకన్యల
న్లలితవయోవిలాస శుభలక్షణధన్యల నాకలోకకాం
తల నసితాలకాంతల సదా వసుధాధర! జూచినాఁడ నే
చెలువల సీరికన్య తులఁ. జెప్పగఁజూపఁగఁజాలనెయ్యెడన్.

క. జలజారిషోడశాధిక, కళయలకాధిపునవాధిక నిధానము బూ
విలుతుని యారవబాణము, జలతంగైకొనని మెఱుపుసకియదలంపన్.

ఉ. కుత్తుకబంటినీటఁ దమిఁగుంది వివర్ణతఁ బంకసంభవో
ద్వృత్తి సదా వినీతియ వహించుటఁ జేసి లతాంగివక్త్రసం
పత్తికి సాటివత్తునఁ బద్మము జాలదుగాని సౌరభా
యత్తము సంతతద్విజకులాస్పదము న్సరసంబుగాదొకో.

చ. కలికికచాళితోఁ బెనఁగికంధరము న్మఖవర్ణహీనమై
తొలఁగక గబ్బిగుబ్బగవతో నెదిరింపఁగ బల్మిసెత్తుకొం
చలవుఁ బోవఁగా నదిగళాంగకవైఖరిఁ దాల్పఁబూని చె
గ్గిలి యటవెన్కముస్నయి తగెన్లలనాముఖలక్ష్మిప్రాపునన్.

క. చెలితను జఘనోన్నతి స్మిత, ములు మోముమెఱుంగు మొత్తములువన్నెలతో
నిలతో గోయిలతోవె, న్నెలతో నెలతో దురంబు నెరపు న్బరపున్.

క. తమ్ములు వికాసలక్ష్మి, దమ్ములు నయనములు పాదిదమ్ములురుచిభే
దమ్ములలరు నెఱికురులు ప, దమ్ములు మృదులారుణ చ్ఛదమ్ములు చెలికిన్.

క. ధరమే దనుగవ ధారా, ధరమే నెఱిగొప్పు నవసుధాలహరీ బం
ధురమే వాతెఱ సిం, ధురమే యానంబు సొబగు తోయజముఖికిన్.

సీ. రజనీచరునకును ద్విజరాజత మధుపయులకు నతనుసుధర్మగుణత
చిరతరామోదలక్ష్మి ప్రసూనసంతతి కరులకుభువనహితానువృత్తి
జలజాతములకు శాశ్వతహంససంగతి చంచలాళికి ఘనాశ్రయవిభూతి
పల్లవతతికి భవ్యతరులతోఁ బొందు కుముదంబులకు రాజసుముఖతాప్తి
గొమ్మమోముతీవి కొమ్ముడిజిగిగొల్ల, సొగసు జన్నుదోయిసొబగు బదవి
కాసమంగదీప్తి గరతలరుచినేత్రి, కాంతిగరిమ బూనుకతనఁగలిగె.

క. కమలారిబింబసంపద, రమణీమణి వదనసుంద రత్వముఁ దెగడున్
గమలారిబింబసంపద, రమణీ నయన స్తనాధరంబులు దెగడున్.

మ. మునుపద్మాప్తతఁ గాంచు నెమ్మొగము సొంపుం జూడలేక చ్యుత
త్వనిరూఢి న్విలసిల్లఁగాఁ బృథుకుచద్వంద్వంబు జక్కిత్వ మొం
దెను దోడ్తో మెఱుఁగారు గైకొని మధుద్విడ్భావమొప్పంబు గాం
చెను దారాసితకేశపాళి సుమనస్సిద్ధత్వ మబ్జాక్షికిన్.

ఉ. కొంచె మదెట్టులోర్చునొకొ గొప్పచనుంగవ వ్రేఁగుఁ గాను దీ
వంచుఁ జేరనీవు నడకల్ చలదృష్టి బెడంగు మీలన
మిన్నంచు గలంచు దుమ్మెదల మేచకరోచులఁ గప్పుకొప్పు గ్రొ
మ్మిన్నంచు నతిక్రమించు జిగిమించు తనూలతసంచుబోటికిన్.

సీ. బహుళార్తిఁ గృశియించుఁ దుహినాంశుబింబంబు పంకాప్తిఁ దనరారుఁ బద్మపాళి
నిలఘనాఘనసంజ్ఞ నెలయు వారిధరంబు గవఁ బాసి తూలఁగు జక్కవలదోయి
విషసహోవిర్భూతి విలసిల్లు నమృతంబు వడిసుళ్లఁబడి కూతలిడు దరంబు
దుదలనీరసములై పొదలు పల్లవజాతి మెఱసి తోడనడంగు మించుదీవ
నెట్లు సరిఁ జెప్పవచ్చు మృగేక్షణాస్య దృక్కుచపయోధరాధరగ్రీవికాంఘ్రి
తనులతాకాంతి వైభవోదారతలకు, శతధృతికి నాఘనాధరపతికి నైన.

చ. చెలి శృంగారరసస్రవంతి యనఁగాఁ జెన్నొందు నాకానిచో
దళుకున్ వెన్నెలిసొంపుఁ జూపులు గుచద్వంద్వంబు నూగారు స
ల్లలితాంఘ్రుల్ నతనాభి ముత్తరులు నేలా తెల్పుఁ బల్మారు శై
వల వాశ్చార రథాంగ భృంగ జలజా వర్తోర్మికా స్ఫూర్తులన్.

మ. క్షితిపైకాళిమ గోస ముజ్జ్వలతయున్ శ్రీసొంపువేణీకటి
శ్రితులొందన్ ఘనకాదిధర్మగరిమన్ జూపట్ట బద్మాసన
స్థితి జెల్వొంద హరిత్వమూనఁ గుచలక్ష్మి చంచలాలోకనా
నృతమధ్యంబులు బోటిమే నమరె మూర్తిత్రయ్యనూనాకృతిన్.

ఉ. అంగనకొప్పు కందమున కందమొసంగు మెఱుంగురంగులన్
జంగునఁ జౌకళించు మెయిసందు గటీతటిలీల నేఁ నే
లంగల దూరుసౌరనటులన్ దరమున్ దరనూగళంబు జూ
పంగ జవాలు వాలుగల నారడిఁ బెట్టు నయారె సారెకున్.

సీ. తరళాక్షి వదనంబు సరసిజంబనరాదె తేఁబల్కులు మరందలీలఁ దేల్పఁ
గుసుమకోమలి బొమల్ గొనరి విండ్లనరాదె చూపులు బాణవిస్ఫూర్తిఁ జూపఁ

బూఁబోఁడి పొక్కిలి పుష్కరంబనరాదె వళులు దరంగల చెలువు నింప
వనిత బాహులు కల్పవల్లికలనరాదె గరములు కిసలయ స్ఫురణ నెరప
నతివ నెఱిగొప్పు గార్మొగులనఁగరాదె, యొడలిజిగి సందుకొఁ గ్రిమ్మించు టొరపుఁ బూనఁ
జెలువ చెలువంబుఁ బొగడ నీక్షింప శేషు, నకునగారికి గాక యేరికిఁ దరంబె.

సీ. మొగు లాకసంబుఁ సంపఁగిమొగ్గ దలిరులు గచమధ్య నాసికాకరతలములు
మీలు జాబిల్లి మేల్పసిఁడి వెన్నెల నయనాననాంగ మందస్మితములు
గొంప నంటులు రాజనంపుఁబొట్టలు జింద మధరోరు జంఘాగళాంగకములు
బుడమి తేనియ పొన్న పూఁబొంగరంబులు శ్రోణివాఙ్నాభి వక్షోరుహములు
మొల్లలర నెలవిండ్లు దొమ్మ్రదులు గొన్న, నలు మెఱుఁగుటద్దములు దరంగలు రదాళి
కభ్రుకుటికర్ణకరరుహ గండభాగ, వళులు వాక్రువ్వ భవ్య లావణ్యవతికి.

ఉ. శంపలసానబట్టి కరచాతురిఁ దద్రజమూని యందునై
లింపవిలాసినీ తనువిలీఢకళాతతి మేళవించి చ
ర్చింప సుధాకరామృతముజిల్కి యజుండు రచింపఁబోలు నీ
చంపకగంధిఁ గానియెడఁ జానలకిట్టివిలాసమబ్బునే.

ఉ. ఆశుభవాణి కాసతికి నాగుణలక్ష్మికి భర్తగాఁ బ్రజా
ధీశుఁడు రాజమౌళి యసదృక్ప్రబలారి దరాంకమూర్తి నా
యాశల గీర్తి జెన్నలరినట్టి పయోధపరీత విశ్వధా
త్రీశుఁడు జాలుగాని గణియింప నృపాలక మాత్రుఁడోపునే.

గీ. రాజరాజ కుమార రాజరాజ రాజ, దుశుతరసురూప ధృష్టమతి చిరయశోభి
రాము నకు నీదు పట్టి కారాజవదన, రమణఁ గూర్చుట శుభమగు రాజరాజ.

మ. సుమనోధర్మధురీణతామహిమ చక్షూరమ్యసౌభాగ్య ల
క్ష్మి మహోన్నతి గాంచుఁ నీతనయ రాజీవాస్త్రరాజప్రతి
ప్రమదాసన్నిభ శోభనాంగి సుగుణప్రాలంబనా పూర్ణచం
ద్రముఖిం గూర్చుట కాంచనంబునకు సౌరభ్యంబు చేకూర్చుటల్.

క. ప్రమద మొసఁగనే తత్కా, ర్యము వశ్యము జేయునది ధరాధిప సందే
హము వలదించుకయుఁ బ్రియ, త్నమునం దోడగుఁ దనంత దైవంబునుచున్.

ఉ. అంబురుహాసన ప్రభవుఁ డాతని కిక్కరణిన్ హితోపదే
శంబొనరించి వీడ్కొని భుజాపరిణీతవిపంచికానినా

దంబు రమాధిపస్తుతి సుధారసముల్ గురియంగ నాక లో
కంబున కేగెనంత మహికాంతుఁడు సంభ్రమితాంతరంగుఁడై.

ఉ. భూరివినీలశైలమునఁ బోల్పగుగాముల కోఁడు బోలె నా
పారసరోజరాగమణి సంయుతమౌళికిరీటహార కే
యూరపదాంగదద్యుతి సముజ్జ్వలుఁడై కరి నెక్కి సారెకున్
నూరెలవందిమాగధులు సూక్తులఁ బేర్కొనవచ్చె వీటికిన్.

ఉ. వచ్చి పురంబుఁ జొచ్చి మదవారణరాజము డిగ్గి పచ్చతో
రచ్చ వసించి బంధుబుధరాజిఁ గనుంగొని కౌరవేశ్వరుం
డొచ్చము లేనికూర్మి దనయొద్దకు డాసి విధాతృసూతి వా
క్రుచ్చిన చంద మెల్లరులకున్ వినిపించి మఱేమి నావుడున్.

క. గురుభీష్ములరాతిమనో, గురుభీష్ములు గురునృపాలకునకనిరి మరం
దరసోపమసరసోక్తుల, దొర సోదరులెల్ల వినఁగఁ దొడరెడు వేడ్కన్.

క. అవనీధవ యాదవ నీ, పవనీనవనీరధరుని పాలికి సుగుణా
ర్జవ నీతికుశల భావుల, నవనీదేవులను బనుపనగు సతినడుగన్.

చ. అనజనభర్త సానుజనతాభినుతాతతధీధురీణులన్
ఘనవసుధాసుధాశనశిఖామణుల ననిపెం గుతూహలం
బున హరినీలరత్నమయ భూషణపేటికి సానుమత్ప్రభే
దనపురరాజవైభవ లతావనవాటికిఁ గల్మివీటికిన్.

గీ. పనుపమానవేంద్రుఁడనుపమానవచో వి, శేషశేషఫణులు క్షితిలిలింప
మణులు సత్వరముగఁ మహీధరఘనదరీ, వనఝరీపదమునఁ జనుచుజనుచు.

సీ. గాంగేయగిరితుంగ శృంగసంపదఁ దెల్పు ఘనశివరాజమణివిభా రూఢి మెఱసి
సురపురిఁ దలపించు సుమనఃపరంపరాభినవరంభోద్యాన ఘనతఁ గాంచి
కైలాస శిఖరివైఖరిఁ జాటు ద్విజరాజ చూడాకలాప భాసురత మించి
పాథోధిరాజ సౌభాగ్యంబు సూచించు కమలోదయవిలాసగరిమ నెనసి
లసదనుపమాన మానసలక్ష్మిఁ జూపు, రాజహంసవిహారగౌరవముఁ నొంది
యౌరపన్నగతల్పపురాగ్రిగణ్య, మనుచు, బొగడుచుం గౌతుక మంకురింప.

ఉ. అన్నగరంబు భూతి పవిభృన్నగరీతులనఁ జెలంగు న
ప్పన్నగవైరి వాహపరిపాలితమైన పురంబులోని తు

ద్యన్నగరాజధీరమతు లవ్వసుధామరు లేగి యొక్కచో
నున్న గదాధరాగ్రజు సమున్నత సౌధముఁ గాంచి వేడుకన్.

క. తాలాంకు వినీలాశ్మవి, భాలాలితమైన మనికిపట్టిది కాదే
యేలా బాలారుణరుచి, జాలాంచద్ద్వారపాలజన మిటునుండన్.

క. అనియూహించి శరఘ్నన, ఘనతాభినుతాంచితాపఘను హలధరుఁ గాం
చి నితాంతార్చాకలనా, జనితాంతః కరణకుతుక సంరంభమునన్.

ఉ. ధీలతికాలవాల బలదేవ కురుక్షితిపాలమౌళి నీ
పాలికి నేడు బాలశశిఫాలఁ గుమారిక వేడఁ బంపె మ
మ్మాలసమాననూనవిశిఖానుపమాకృతి కాత్మసూతికిన్
హాళిదలిర్పఁగాఁ బరిణయంబొనరింపు తలంపు పెంపునన్.

గీ. అప్పుడమివేల్పులిటులాడ నప్పుడమిత, సమ్ముదముగ్రమ్మఁ దననెమ్మనమ్మునమ్మ
రాసురార్యగ్రిజుండు ధరాసురాగ్రి, గణ్యులకుఁ బల్కె వచననైపుణ్యమలర.

క. ధరణీజనజాతసమా, దరణీయైశ్వర్యధుర్యతా మహనీయుం
డురణవిరోధి జయశ్రీ, వరణసముత్సాహుఁడు గౌరవప్రభుఁ డరయన్.

మ. ధరణీభృన్మకుటాగ్రరత్నకిరణోదంచత్తులాకోటి సు
స్థిరదోర్దూరుదిత ప్రతాపవిజయ శ్రీమేటి విద్వన్మహీ
వరభూభృచ్ఛతకోటి యానృపతికెవ్వాఁడుర్విపై సాటి భూ
వరకోటింగొమిరం దదాత్మజునకీ వచ్చు న్మదిన్మెచ్చితిన్.

క. అసమానరూపయౌవన, లసమాన కుమారి మత్కులమణి సుగుణమా
నసమాననీయమదిసం తస మాన కురుక్షితీంద్రు తనయునకిత్తున్.

ఉ. రాజకులాగ్రిగణ్యుఁడట రాజదశేషధరిత్రికెల్ల రా
రాజఁట తత్కుమారునకు రామ నొసంగుట కల్లె మాకును
తేజితశోభనంబు గలదే యని వస్త్రవిభూషణాదులం
బూజఘటించి యాద్విజులఁ బుచ్చెఁ గురుక్షితిపాలు ప్రోలికిన్.

క. అనుప మహీసురపుంగవు, లనుపమకౌతుకతరంగితాత్మకులై దం
తినగరికరిగి జవోద్వృ, త్తి నగరిపువిభూతి గురుపతిం గనియంతన్.

క. రాజకులాంబుధిరాజ !ధ, రాజనపరిపాల వినయరాజన్మతి యా
రాజవదన నిచ్చెదనని, పూజలఁ దనియించి బలుఁడు పుత్తెంచె మమున్.

క. అని హాలాప్రియశుభదవ, చనలీలాగరిమ దెలుప శత్రువనహుతా
శనకీలాగ్రహ కౌరవ, జనపాలాగ్రణి కరంబు సంతస మొందెన్.

మ. తనుజాతన్ జనతాభినంద్య సుభగత్వ శ్రీసమన్విత నూ
తనరంభన్ హలి రాజరాజజున కుద్వాహంబు జేయన్ దలం
చిన చందంబు సుభద్ర దా విని మనశ్చింతాదురంతవ్యథా
వనతాస్యాంబుజయై మురాసురమదధ్వంసిన్ వెసన్ డాసినన్,

ఉ. కాదరిపుధ్వజుండు కనకాంశుకదీప్తలసచ్చతుర్భుజుం
డాదరి సోదరిం గని సమాదరణీయ మృదూక్తిఁ బల్కె శా
తోదరి! తావకాననపయోజ మయో జిగిఁదూలి యుంటగ
న్నోదరి లేనివంత బెనగొన్నది నీమది నిక్క మారయన్.

చ. అన మును సీరపాణితనయన్ పనయన్ శుభలక్షణోదయన్
మనసిజరూపమాన్య నభిమన్యు సమిజ్జయశోభిమన్యుఁ గూ
ర్తునని వచించె నిప్పుడు కురుక్షితిభృద్వరసూతి కీఁదలం
చెనఁట మనంబు లో వసట జెందదొకో వసుదేవనందనా.

చ. అననబోఁడి నూరడిలవాడి జనార్దనుఁడా ప్రలంబమ
ర్దనుకడకేగి నాకవనితా జనతాభినుతాభి రూప్యశా
లిని దనయన్ నయప్రణయలీలల మున్నభిమన్యు కేల గూ
ర్తునని వచించి తిప్పుడు కురుప్రభు సూనకీఁదలంచితే.

క. భువనాభినుతచరిత యా, దవనాయక నీతలంపు దానెఱిఁగి గుణా
ర్ణవ నాఁదగు సోదరిహృ, న్నవనాళీకమునఁ జింతనాటి కలంగున్.

గీ. మునుసుధీజనంబు నినుసుముఖత నెన్న, బలుకుసూక్తి నిలిపి ప్రబలశక్తి
మనసుభద్రసుతునకును సుతనొసఁగిన, మనసు భద్రమగుసుమా! హలాంక.

చ. అన హలపాణి పల్కెఁ జతురబ్ధిపరీత మహీల తాఁగి రె
వ్వని భుజపీఠి నిచ్చలు ప్రవర్తిలు నాతఁడు మేటి తత్తనూ
జునకుం గుమారి నిచ్చుటయె శోభన మంగనఁ గన్నవారికిన్
మనసహజాతపట్టి యభిమన్యుఁడు దాదృశుఁడే గణింపఁగన్

చ. అనవిని శౌరి సూరిజనతావనతా ఘనతాభిరాముడం
త నరుగుఁ డెంచి లోకవిదితా ముదితా సుదితాత్మఁ బూనితో

చినగతి విన్నవించితిని చిత్తము మెత్తవనంబు బొందద
య్యనఘునకీక నీదు తలపాహలపాణి ఘటింపఁ డారయన్.

క. అనుజాత వినుము యమ్మ, త్తనుజాతమణిన్ వరింపఁదగినవయశ్రీ
మనుజాతరూపగాత్రులు, మనుజాధిపసుతలు గలరు మహిలోఁ బెక్కుల్.

ఉ. మన్ననమాని రూపమహిమన్ ననవిల్తుని గేరు నీకుమా
రున్న గవైరిపౌత్రుని మరున్నగధీరుఁ బరాభవించెఁగా
యన్నయదూద్వహుండు దనయన్ నయశాలినొసంగ డంచుజిం
తన్నలి నేయకంగన యెడ న్నలినా దెస చైదిజూడుమా.

క. అనిదనుజాహితుఁ డనుజా, త నిజాభ్యంతరమణి సదనమున కనుపం
జని తామరసాక్షిమనో, జనితాకులతాతిపరవశత నటఁబొదలన్.

సీ. ఎదలసీధుమదంబు బొదలఁ గమ్మనిపూఁవుబొదలఁ దిమ్మరు తేటిరొదల కదరి
మొలకమామిడిఫలమ్ములకు మూఁగు శుకాళికలకలధ్వనికిఁ బెక్కలకఁబూని
దళముకొన్న మహీజదళములం బెడు పికదళము మ్రోతలకు గొందలముఁ దాల్చి
యతులపంకజనాళరతులమించు మరాళతతుల క్రేంకృతుల కుఁదద్దనడలి
యసమశరవీర ఘోరసాయకనికాయ, వేదనాస్పదహృదయుఁడై విజయతనయుఁ
డనుపమారామసీమా విహారమెడలి, కనకమణిమయ మందిరంబునకువచ్చి.

సీ. కీలుకాఁడెడ సేయఁ గెరలిన త్రనలీల బ్రతిసీరనంటిన ప్రతిమయనఁగ
సెరయుబర్వములసంధితమంబు గప్పిన కమనీయతరరాజకళయనంగ
దరలనిఘోరసంతమసాను గతతాపమున గాసిబడిన పద్మినియనంగ
ఘనతరమధుసమాగమ దర్శనవివర్ణ తావాప్తిగనుజాజితీవయనఁగ
దెలివుగోల్పడినిజమనోజలరుహాంత, రావృతనితాంత నిబిడచింతామయార్తి
నొగిలి చేష్టారహితయై వినూత్నరత్న, ధర్మమయపీఠి నున్నసుభద్రఁ గాంచి.

మ. తిలకింపన్సుమనోమనోహరకళాధిష్ఠానమై తారకా
లలితశ్రీనిధియై సదాకువలయోల్లాసంబుఁ గావించు నీ
విలసద్వక్త్రసుధాంశుమండల మనావిర్భూత శోభాసము
జ్జ్వలమై యున్నది యేమిహేతువిది యాశ్చర్యంబు డెందానకున్.

చ. ఉదతనయుండు ధర్మతనయుండు మహాబలజుండు విక్రమో
ద్యదురుభుజుండు సంయదభియాతి తులానిలచక్రి శక్రిదు

ర్మద రిపురాడ్భ్యముల్ రయము లరణ్యమహీ న్ముఖులమ్మ నీదు సౌ
మ్మది కిటువంటివంత పొడమంగ తమెయ్యది యమ్మ నావుసున్.
ఉ. మంథరధీర ! ఘోరరణమధ్య పరిక్షుభితార్య నీక? నీ
కుందరశాయతాక్షి నవకుందరద న్నరదబ్జసన్నిభా
స్యందనపట్టి నిత్తునని సద్విభులౌ సుగుణాంబుధుల్ ఖగ
స్యందనముఖ్యులెల్ల వినవా డెహలాంకుఁడు శైశవంబునన్.
ఉ. అతనిశుభప్రసంగమనఘా! మునుగొంగుపసిండివోలె నం
దతనయు నాన మానసమునం గడునమ్మనదాన నే ననా
రతమిపుడాత్మజం గురువరప్రభునూతికి నీఁదలంచి కొ
న్న తలఁపు నేనెఱింగి మదినాటిన వంతఁ గృశింతునావుఁడున్.
గీ. పాండురాజసుతులు పాండురాజసుతుల, కీర్తినిధులు గాన నార్తఁబొదల
జాలకఁజూచె మనల హాలపాణి దినికి, మదినివగవవలదు మానుమనిన.
ఉ. మనసిజరూపకాంతి మహిమ న్మహి మన్న సమస్తబంధుస
జ్జనమతిఁగన్న కూర్మియనుజా తనుజాగ్రణి కీక యన్న య
న్యుని సుతఁగూర్పఁజూచిన సహోదరి లోఁదరి లేని వంత నూ
లొకొను టిదియబ్రిమే జగములోఁగల కట్టడినా నతండనెన్.
ఉ. సిరికెడరై లతాంగి తనచెన్నుఁదొఱంగి హృదంతరవ్యథా
భరవివశాంగియై రవిగభస్తిఁ గుముద్వతిబోలె బుట్టినిల్
జొరఁదగదొక్కొ వేళ విధిచోదితయై చొరబారె నేని నె
వ్వరు బ్రియమాచరింపరులవంబిది లోకముపాడి మాడుమా.
క. హాలపాణికిఁదలఁపౌ కురు, కులపాలునిపట్టిపైఁ దగులొక్కొనఁగ నయో
కులపాలికవీవిందుల, నిలపాటిగఁ జూతురే యనింద్యచరిత్రా.
క. జననావాస సుఖశ్రీ, మనసౌస నొప్పరయ కింక మదిఁబాండుసుతా
ననవాలిక విలోకన, మనసాసక్తి న మెలంగుమా సుకృతనిధీ.
మ. ద్రుపదాధీశ తనూజభూజన నుతారూఢకుమావ ప్తి భ
ర్త్రుపదార్చాకలనాభిజాత చిరకీర్తిం గాంచ నెంతేయర
ణ్యపదాపత్తి సహించితాద్భశ యశఃఖ్యాతి న్బ్రకాశింపరా
డె పదార్వాస్నెపసిండి వజ్రమణితో దీపించినట్లీవిలన్.

క. అనికరిగమనసుభద్ర వ, దనచతురిమగరిమ దేల్చెశరహేతిశరా
సనకవచ ధురీణుండై, కనకవసను నగరివెడలఁగాఁ దలఁచిమదిన్.
ఉ. ధమ్మని తల్లి కోమల కరమ్మని వార్యగతిం దెమల్చి ఘో
రమ్మగు చిమ్మచీకటి దరమ్మణుమాత్రము లేక ధైర్యసా
రమ్ములర న్భయంకరశరమ్మరిపోసి కిరీటిపట్టి దూ
రమ్మతి భీమసత్వనికరమ్మగు కానకు నేగియుద్ధతిన్.
వ. చని చనిముందట.
సీ. సదమలాంభఃపూర సంసాలనోన్మత్త కరటిఘీంకరణ విస్ఫురితఘుషము
పరిపక్వకీచక తరుగళన్మౌక్తిక్త ముక్తారాశిధవళిత క్ష్మాతలంబు
దశదిక్చరత్ఫణాధరఫణాంతరభవ్య రత్నకాంతిచ్ఛటా భ్రాజితంబు
దవహుతాశనశిఖాగవ్యమానాశేష చందనాగరుధూపసంకులంబు
ఘోరకుధరాగ్ర నివసన్మయూరనికర, కృతరవాపాంగ సంగతోద్గీతశబర
నీలకబరీసుగీతికానిరుపమాన, మతిభయానక మొకయరణ్యంబుఁగనియె.
ఉ. గనుగొని భూనభోంతరము గ్రమ్మినసంతమసంబులో వినూ
తనజజనీ తనుద్యుతి వితానవిదర్శితకాననాధ్వుఁడై
ఘనతరశైలకూటకటకప్రకటాటన జంతుమండలీ
నినద విజృంభణంబునకు నెమ్మదిభీతిల కాతఁడేగుచున్.
మ. హరిపోతుండొక మత్తిఁగన్గొనియె నుద్యద్భూతభేతాళకా
తరభచ్ఛేదిత దేహికుక్షిగణితాంత్రశ్రేణిగా స్రుగ్ఝరీ
పరివిలిప్తచ్ఛదగుచ్ఛబంధుర మదభ్రప్రాం శుశాఖాచయాం
తరనీడస్థదివాంధగృధ్రముఖ నానాపక్షి సంరావమున్.
గీ. కనియటవసుంధరాజాని కరము వెఱఁగు, గొని వటవసుంధరాజంబు గొంతఁబోగడి
తతుకొటచ్ఛాయనాయమదనదుమేఁ, జిలుగుదువ్వల్వ పఱచి వసింపఁజేసె.
క. హలికొదవును పేశాహల, హలిక వసింపంగనయ్యోనర్థకశారా
డళికకుఁ బాండునృపతికో, డలికకటా! యీనిశిన్ వటదుమము నెడన్
క. జగదారాధితు హలధరు. దగదారడిఁబెట్ట విధికృతంబవిలంఘ్యం
బుగదా దీనికిమదినె, వ్వగఁదాల్పగఁజనదుధృతియవశ్యము వలయున్.
గీ. అనిసుభద్రపట్టి యని సుభద్రమగుభుజాశుగాసమార్వినాశుగాప్త
తులితవిశిఖమూన్చి బలితంపు ధృతి పెంపు బొదలవటము మొదలఁగదలకున్న

క. తరసాదనపులపతికా సరసాదిభుజాగ్రదండ చండబలుఁడు సం
గరసాహసుఁడు ఘటోత్కచు డురసాధరతుల్యదేహుఁడు వసించునటన్.

ఉ. ఆనిశవానిశాటుఁడు హితావళితో లలితోరువిక్రమ
శ్రీనెరయన్ నలుంగడఁ జెరింపుచుఁ గాననవాటి మేటివి
లాసినిసుభద్రపట్టిఁ బొడగాంచి వటక్షితిజాంతికంబునం
దీనడిరేయి నెవ్వఁడొకొ హీనరుఁడిటనున్న వాఁడొగిన్.

క. సవనాశనాళికిమది యవవావనిచాయడాయ నలవియె వీనిన్
భువనాప్తజుఁడు మహానస భవనాగత శశముగాఁ గృపన్ నాకొసఁగెన్.

గీ. పృథులదంష్ట్రాభినిహతి మేనెల్లవ్రచ్చి నల్లఁ ద్రావెద బలలఖండములు గడుపు
నిండ మెసవి చిత్రగతులఁ దాండవంబు సల్పెదనటంచు ననివార్యశౌర్యగరిమ.

మ. అసదృగ్దేహమలీమసద్యుతులతో సంభోదగర్జాసము
ల్లసదాభీలరవంబుతో శితకరాళస్ఫారదంష్ట్రాస్ఫులిం
గసమాకీర్ణభయంకరాననముతో గ్రవ్యాదనుండేగుదెం
చి సుభద్రాసుతుఁ జూచి పల్కె వికటాక్షీణాసలాపంబులన్.

క. ఓరీయెవ్వరు జేరగ లేరీవనవాటి ద్రాసలేశము గొనకీ
వీరీతిరే చెరించెదు పూరీకృతధీరతాసమముజ్జ్వలమతివై.

క. అనివేలుపుఁ బోరమనుమని గనుమని వెన్నురము ముష్టిఘాతమున వగ
ల్చిన వడి నపుడు కరచి యయ్యనఘాత్ముం డెరచిదిండి నరచేనడచెన్.

క. అరచేఁ జరచిన గడుని వ్వెరచే నుసురనుచు నుద్ధవిడి బలుమొనలం
గరచినర కర్కసుపైక న్నెరచే నరుపట్టి పలికె నెగసిన కినుకన్.

క పరిణాహశక్తినిఁక మల్లు ణాతిప్రౌఢినడచి లావనిచెద ని
న్నరుణాత్మజచరణార్చా, కరణాదరనైక హృదయ కంజాతునిగాన్.

వ. అనిమఱియు నవ్విధంబున నొండొరు లుద్దండ కోదండ దోర్దండ పాండిత్యంబులు మెఱయ సమీప తరుషండ శిలామండలంబు లన్యోన్యపదఘట్టనంబులఁ జూర్ణంబులుగా శరభము శరభము పుండరీకము పుండరీకము కరి కరి హరి హరి దొడరు తెఱంగున నుత్తమాంగంబున నుత్తమాంగంబును భుజంబున భుజంబును దగుల్చుచు బాహుదండంబులఁ బీడింపుచుఁ గూర్పరమ్ముల గ్రుమ్ముచు జానువులఁ బొడుచుచు నఖంబులం జీలుచు బదంబులఁ బదంబులు బెనిచి ధరణిఁ గొడ్డిగిలం ద్రోయుచు గడువడిఁ బిడికిళ్ళ నడచుచు బెడిదంపు టడపుల వెడలు రక్తంబులం దోఁగి పుష్పితప

లాశద్రుమంబులం బురణింపుచుఁ బెట్టలుకలుట్టిపడఁ బరస్పరజయేచ్ఛల ఖండనంబు సేయుచుండ నాసమయంబున.

మ. నిదురం గూడిన నీడఁ జాలక శకుంతీసంతతుల్ బెగ్గలెం
జెదలెన్ భూభరణాహివిస్ఫుటఫణీ శ్రేణీమణుల్ గోత్రముల్
గదలెన్ రాల్పడి యుర్వ్యా వన్యమృగసంఘాతంబు త్రాసాకుల
త్వదశన్ నల్గడఁ బాఱెఁ దత్పటుపదద్వంద్వాభిఘాతోద్ధతిన్.

క. నిదురదొఱంగి తనతనయు, నిదురంబున నోరసిబల్మి నెరయఁగఁ జలమా
నిదుర మొనర్పు నిశాటుఁగ, నిదురంతంబైన చింత నెలకొనియంతన్

క. అరిదరకరుసోదరి య, య్యరిఖరకరదోఃప్రతాప మడఁచి కరంబా
దరమూని మదాత్మజు భూ, వరమాన్యుని గావనట్టివాఁడొదవడొకో

చ. నలనలకూబరాకృతి రణక్షితవైరి విభీతికృన్మహా
బలబలశాలి నీకొమరుఁ బట్టనిగూర్పకుపేక్షఁ జేయఁగా
నలహాలపాణి కానలమహాపదకోర్చి వసింప దైవమీ
హాలహాలఘోరమూర్తి రుధిరాశనువాతికిఁ ద్రోచె నకటా.

ఉ. బాలుఁడితండు యుద్ధపరిపాటి నెఱుంగఁడొకింత దీనిను
ద్వేలబలోద్ధతి న్దనుజవీరుఁడు మాఱొకని యీనిశీధినీ
వేళ దురంబొనర్చెడు పవిప్రతిమానకఠోరమూర్తియై
వేలుపులార! భక్తిమెయి వేడెదఁ బ్రోవఁదగుం గుమారకున్.

గీ. అసురదారిసుతుని యసురక్షణమొనర్పఁ, డనుచు వేఁడుచుండె నచలభక్తి
నప్పు సుపార్థనారి ప్రార్థనాభాషల, వేల్పులను భక్తలోలుపులను.

మ. అభిమన్యుండు నిశాచరప్రవరుఁ డట్లన్యోన్యదోర్దోఃప్రభూ
తభ్రశప్రౌఢబలప్రకల్పిత సముద్యన్మల్లయుద్ధక్రియా
రభసోదగ్రతఁ జేర్చి యంతటమహోగ్రక్రోధుఁడై చాపరో
పభృతీన్మారొక నిరొండొరుల్ హుతవహప్రద్యోతమానాకృతిన్.

గీ. ఆనమద్ధరిత్రులై నిశాటార్జునజులు, భూరిశక్తి నాకర్షించినారులన స
మాంబకానూన కేళీవిహారకలనఁ, దవిలివర్తిల్లిరప్పుఁడు పల్లవులు బోలె.

క. వినుమా నను మారొకని గె, ల్వను మాధిపనాకలోకవరుల కలవిగా
దనుమాన ముడిగి చనుమా, దునుమాడెద నిల్చితేని దోర్బలలీలన్.

చ. అనుచు నభిమన్యుపల్కులకు నద్దనుజాగ్రణి పల్కె సేనన
ల్గిన మదిలో నిలింపు లదలింపులఁ బోయెదరుర్విన ల్పశ
క్తి నెరయు మానవాధములఁ గెల్చుట నాకదియెంత తాల్మినీ
వని మొనఁ బారిపోక నిలుమా బలుమానిసివౌటఁ జూచెదన్.

క. ప్రత్యర్థిదాన నిరతం, బత్యంతము నాదు ధర్మమునవరజుఁడనుం
బ్రత్యర్థిదాననిరతం, బత్యంతము నాదుధర్మ మభినుతిఁ జేయన్.

గీ. అనుచు రక్కసుపైయొక్క సునిశితాంబ, కంబు బఱపిన నదియలికంబు నాటఁ
గా ఱొనెత్తురు సీతనగాగ్రమునసుండి, ధరకుఁ దొరఁగెడు శోణాంబుఝరము పొంగ.

గీ. అంతకంతకుఁ గోపారుణాక్షుఁడగుచుఁ, దనుజుఁడనుజాని నొకపాటి మనుజుఁగాఁ ద
లంచి నిగుడింప నిశితభల్లములవాని, నఱకి నరకిశోర ము రమున నాటికొనఁగ.

క. నారసము లేయ వాలుగు, దోరసమపరాక్రమంబుతో వెసవానిన్
నీరసములుగాఁ జేయ న, పారకుమర్దనిశాట పతిబిట్టలుకన్.

క. నరనందన పర్జన్యం, బురుతరగుణటంక్రియా మహోగ్రాశనియై
వరధనురగ్బదమున నిరం, తరముగ శరవృష్టిగురిసె దనుజదవము పై.

గీ. కాండవృష్టిఁగురియఁ బాండుపౌత్రుఁడఖండ, కాండజాసనాండ కర్పరంబుఁ
బగులమిగుల నార్చి జగదేకశూరుఁడ, ద్దనుజకులవరుండు దానినడఁచె.

క. తరమాధరమానవులకుఁ, గరమాజి మొనర్ప భీతికరమా ద్వ్యగ్దు
ష్కరగమానుపాశనునితో, దరమానక యోరి మూర్ఖ తిరమానసుఁడా.

గీ. అనినవినిపార్థుపట్టి యిట్లనియె దాన, వాధమ ధరాధరం బెంత యశనియెంత
పురుషవరశూరశేయకాని పొడవులావు, నెన్నికకురాదు పరికింప నిదియ నిజము.

క. మాటలవెఱదునొకొత్రియా, మాట లసదసమపరాక్రమాహితకుల వ్యా
త్పాటన దక్షభుజాగ్గళ, పాటవుఁడిసుమంత రిత్త వదరకుమింకన్.

క. అని ఫణితల్పావరజాజని, కినుకన్ వేగఁబఱపు జటులానల్పా
శనికల్పాంబక నికరం, బనుపమ భయకరముఁ ద్రుంచె నసురకడంకన్.

క. అనలసమానస నిశ్చలు, లనలసమానప్రభానముగ్రులురయశో
ధనులసమానులజను లె, న్ననలసమారూఢ బలు లనర్గళశక్తిన్.

గీ. సంగరకళాభిరతి నిల్లెసంగ సంగ, రహితుఁడతిశాంతుఁడురుయశః పిహిత దశ
దిశాంతుఁ డఖిలార్థవేత్త మహానుభావు, డాదరాయత్త చిత్తుఁడై యతిముదమున.

క. వ్యాసముని కాయకాంతి వి, లాసము నిఖిలాశల క్వలయ వచ్చిసమి
ద్భాసురశక్తిమరుజ్జం, భాసురభిత్ప్రీతి మానసామోదముగాన్.

గీ. నిలిచితన్మధ్యమునసూక్తి బలికెమీరు, భీమవిజయాత్మభవులు సంగ్రామకేళి
జలుపజనునొకో భీమవిజయమహాను, రక్తి బెరవారలట్ల మిత్రితకుఁదొలఁగి

క. అనికృష్ణద్వైపాయను, డనిలజనరసుతుల భీషణాయోధనసం
జనితాగ్రహోపశమనం, బొనరిచి తనపేరుఁ జెప్పి యొగిచనియెనటన్,

శా. ఆకర్ణించి పరాశరాత్మజమనోజ్ఞాలాపముల్ సంగరో
త్సేకోద్రేకముమాని కార్ముకము ధాత్రిన్వైచి బాష్పోదక
వ్యాకీర్ణేక్షణుఁడై ఘటోత్కచుఁడు డాయంబార్థజుండంఘ్రినా
ళీకద్వంద్వనుతుండుగా నిజభుజాశ్లేషాదృతిం దేల్చుచున్

క. కటకటబడి యతఁడును ను, త్కటకటకతటాతిభీతిదంబగు గరిమా
యటవివటవిటపినడచీ, కటిని వెక్కటిజరింపఁగా మదిలోనన్.

క. అనుజ యొకహీనమనుజుఁడ, వనుజడిమన్ గడగివాడ నాహవమునకున్.
నిను జగదభినుత చరితుని, మనుజనకులాభిధానములు వేడకొగిన్.

క. కరుణానూన్నత శుచితా, భరణాదరహీనమతులు పాపవిధానా
చరణాను రక్తులురుధీ, వరణాంతఃకరణ దితిజవరులుధరిత్రిన్.

క. అని తాల్మిగదురబలుమరు, దనుదానుజుండు దూషితస్వాన్వయుడై
యనఘమతి మదపరాధము, మనమున సైరింపుమనుచు మఱియిట్లనియెన్.

చ. అసదృశచాపరోపభృతివై యతివైపినజంతుమండలీ
విస్ఫుమరనిమ్మహో గహనవీధివిరోధి వరూధినీతమో
విసరదినేంద్రసాంద్ర భుజవిక్రమలీలఁ జరింప నింతసా
హసము నకేమిహేతువో ప్రియంబున నాకెఱిఁగింపు నాప్రభున్.

క. అని దరిమిరిపులఁ బాండుజు, లనితరభుజశౌర్య సంపదధికతరయశో
ధనగరిమనయిందప్రి, స్థగరిమనఁ గురున్నృపాల తనయులనయులై.

క. మాయాద్యూతబలమున న, మాయాద్యూతోరు విక్రమయశోధనులన్
జాయాన్వితముగ వనవా, సాయాసంబొంద బనిచిర ఖిలము గొనుచున్.

మ. ఘనసిద్ధర పనుపన్ దోర్ఘూర్ణదీర్ఘప్రకటతర బలప్రాపితాశేషధాత్రీ
జనరాడ్రత్నోపధాభాస్వరమణి ఖచితస్థానులప్పాండుభూభృ

త్తనయుల్ కాంతారవాసాంతరగత దురవస్థాకృశీభూతులై క్రి
లనటన్ నేనున్ సుభద్రాలలనయు దురటిల్లన్ సదాచింతచేతన్.

సీ. నిసువయ్యు విసపుపాల్వోసగ్రోలిచేసి నచేతనఁబూతనా దూతవారి
నమరాగమిలకుఁ బ్రోఢిమ దెచ్చెబాలకై యాలకైలీలకై యచలమెత్తె
ననిగుఱ్ఱికొసుఁ బెల్లైనయించెఁ దద్వ్రధూనంద నాక్రందనా మందనాద
మలయించెనోకుమూఁకలనెల్ల నలగొల్లనవలాల నవలాలనమునఁ గలసె
నందగోపాంగనా పాంగనలినదళస, భాజనవిభాజనకపరిభ్రాజమాన
శుభతనుండయ్యెనే దయాసుస్థిరాత్ము, డక్రమలపత్ర లోచనుండొకనాడు.

స్రగ్ధ. సారంభోజాత రాగస్థగిత సురుచిర స్యందనారూఢుఁడై సం
సారారణ్యోగ్రదావజ్వలనదురుకథా సౌధగంగ్రాఝరీవా
ర్ధాగాధాతా ఘను షక్రూర్దుడు రణధరా దైత్యరాడ్దర్పముండిం
ద్రారాధ్యుండా పృథాపత్యవిహరణ వనప్రాంగణక్షోణి జేరెన్.

క. దళశాలజేరి రక్షకులకాసను, డరదముడిగి గురుధైర్యభుజా
బలకాలు ల నిలజార్జును లలకామని, యాజ్ఞచేఁ బ్రియత నెదురుకొనన్.

క. యమునాత్మభవున కెఱఁగబ్రి, యమునగరాజ్ఞముల నెత్తె యయ్యనఘుఁడు నె
య్యమునబలుకుఁ గురుపతి యన, యమున వనవాసఖేదము గతమయ్యెన్.

శా. నాలక్ష్మీధవుడిట్లుపల్కె నసమానప్రౌఢిశౌర్యానల
జ్వాలాదగ్ధవిరోధివంశతతులన్ సర్వంసహా మర్త్యర
త్నాలోలాత్ముల నిట్లుగానవనటన్ గాసిల్లఁగాఁజేసె మి
మ్మేలా యవ్విధి మారనేర్తునకటా యే నెట్లు సైరించెదన్.

క. అనిపలుమరు నల మరుగె, ల్చినసుకుమారతయు నొడలనెలువగు కుంతీ
తనయుల విఖ్యాతనయుల, దనస్వాంతనవాక్య మధుర తలఁదేర్చియటన్.

చ. దరికలుపాంబురాశితరిధర్మజునానతి బూనినన్ సహో
దరినసుహృత్క్రంబ దరదంబ రథంబుననిల్పి వీటికిం
గరమనురాగయుక్తిమము గైకొని తెచ్చి సువర్ణమందిరాం
తరమునఁ జేర్చె సౌఖ్యపరతంత్రులమై విలసిల్ల నచ్చటన్.

క. అలవాలి కరిజయలీలా, వాలవాళి శోకయనుగుగూఁతురలరు నతనుపూ
ములికి చికురఘాతమదవ,దళికిసలో, ష్ఠి యతల్లియుసజను లెన్నన్.

క. దాని గమనజితమదవ, ద్దానిఁ జిరుతనాడు దనకుదాఁ రుపమసం
ధానిధిహాలి బలికెన్ మదియం, దానిభవత్సుతునకిత్తు నని చెలియలతోన్.

క. కతిప నవాసరముల క, య్యతివవయోరూపలక్ష్మి నత్యద్భుతమై
నుతికందమినానాటికి, మతికిం దమి బొడమె నాకుమదనుండేఁచన్.

ఉ. బాలశశాంకఫాల నలబాలసురూప వయోరమాలతా
వాలబలారివైభవు డవారితభూరి తరప్రతాపలీ
లాలసమాను డక్రురకులప్రవరుం డొకనాడు నేలకే
కేలవాలాంతు వేసఁబనిచెం దనపుత్రునకున్ ఘటింపఁగన్.

క. యదులోకతరణిధరణీ, త్రిదశశుభాలాపమాధురికి మెచ్చిమదిన్
మదవతినిత్తుననియెఁదా, మొదలిటనూనృతమువదలి మూర్ఖతరుండై.

మ. బలరాముండిట నూనృతంబెడలి శుంభద్రూప లావణ్యధ
న్య లతాంగి కులమాన్య నాత్మసుత హాసాకృతిన్ గురుక్షోణిమం
డలనాథాగ్రణి పట్టికీదలప దానన్ గాఢచింతావ్యథా
విలచిత్తాంబుజ యాసుభద్ర మదియావిర్భూత రోషంబునన్

క. అమ్మనిట నేను దోడ్కొని, నెమ్మదిభీతిలక గాఢనిశ నెత్రనుర
స్త్రమ్ముల్మలుగొని భయదార, ణ్యమ్మున కరుదెంచినాడనా నతఁడనియెన్

క. అవరజశౌరవధాత్రిం, దవ్విరజకపటపుదురోదరముపాండుధరా
ధవపుత్రులకరిసైత్రులకు విగాత్రులకటవినివసనార్తిదమయ్యెన్

క. అకటా యీవికటాచలనిక, టాటవి వటముసీడ నివసించె నజాం
డకటాహకుక్షియగు నా, శకటాహితుసహజ కిట్టిసంకటమొదవెన్.

చ. అనిదరిసోదరింగదసి యంఘ్రులకుం బ్రణమిల్లి తల్లియుం
గనలమతల్లి యేసలబఁశప్రవిరోధిజుడన్ ఘటోత్కచుం
డనుమును మిమ్మెరుంగకకడం కదురంబోవరించి నాడనా
యనుజునితోడ నేరమిదియాత్మ సహించికృపం గనందగున్.

ఉ. అమ్మ కడిందియుమ్మలిక నానగ జేసెగదమ్మ నీవు దై
వమ్మ కటా మణీమయ నివాసమునందు నిశోచితైకకా
ర్యమ్మ కలంకవృత్తి ననయమ్ము ఘటింపఁ జెలుల్ ప్రియానత
ల్పమ్మ కరమ్ము సౌఖ్యదశలన్ గతియింప వసించు చానికిన్.

చ. అడవికి వచ్చునట్టి తెఱఁగంతయు నింతకుమున్న తమ్ముఁడే
ర్పడ నెఱిఁగింపుచో ప్రతినబట్టితి నబ్బలరాముపట్టినే
వడిఁగొని తెచ్చి వీనికి వివాహము జేయుదునందు నమ్మునీ
యతుగులయానతప్పిన మహాత్ముల దూరిన పాపమొందెదన్.

వ. అని పలికి ఘటోత్కచుండు సగౌరవంబుగా సుభద్రాభిమన్యుల నిజనివాసమ్మునకు దోడ్కొనిచని రే తద్వృత్తాంతంబు హిడింబకుం దెలిపిన విని సంతసిల్లి యదియుగారవింప వారలందుల సుఖంబుండిరనిన విని జనమేజయుండు పరమానంద కందళితహృదయారవిందుండై యప్పైలమునీంద్రు నవ్వలివృత్తాంతం బడుగుటయును

మ. క్షితికన్యాధిపపాదపద్మయుగళీ సేవాసదాచార ఘో
రతరామోఘనరంగరంగ దసిధారాకుట్టనీ యోజితా
యతనానావిమత క్షమారమణరాజ్య శ్రీపురంధ్రీ సమా
శ్రిత గేహాగ్గళ నిత్య సత్య వచనస్థేమాభిరామానఘా.

క. నిరతిశయదానధారా, పరివర్ధితబుధమహీజపటలార్పిత వి
స్ఫురదాశీరుక్తినిరం, తర సస్యోదయ సువర్ణనగధీరమతీ.

ఉత్సాహ. తపనజామరాగతులిత దానశౌండ వైరిరా
డ్విపుల నిజకరాంగనా సువృత్తకుచతటోపగూ
హా పృథుసౌఖ్యకారి బలసమగ్రబాహుదండ ని
ష్కపటభావ పుషిత సర్వకవిధరాసురావళీ.

గద్య—ఇతి శ్రీ భ్రమరీమల్లికార్జున కరుణాకటాక్ష వీక్షాలబ్ధ సరస
సాహితీధౌరేయ యాతేత్రియగోత్ర పవిత్ర మంగళగిరి నరస
యామాత్యపౌత్ర తిమ్మయామాత్యపుత్ర సుజనవిధేయ
ఆనందనామధేయ ప్రణీతంబైన విజయనందన
విలాసంబను మహాప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.

—o—

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

విజయనందనవిలాసము.

—:o:—

తృతీయాశ్వాసము.

శ్రీరుచిర సుందరాంబా చారునయన కుముదపూర్ణ చంద్రరుచియశో
గౌరవ వెంకటకృష్ణ జ్యారమణేంద్ర రిపువేవిహానవరేంద్రా.

వ. అవధరింపు మధికవిజ్ఞానసంపన్నాందుండగు నప్పైలమునీంద్రుండు జనమేజయ భూవల్లభునకిట్లనియె.

మ. వినుముర్వీశ సుభద్రఁ దోడ్కొని నిశావేళన్ భయభ్రాంతిఁ గై
కొనక వీరవరేణ్యుఁ డుద్ధతమృగక్రూరాటవీక్షోణికిం
జని యచ్చోట ఘటోత్కచాలయమునన్ సౌఖ్యాప్తిమై నుంట యా
త్మ నెఱింగెన్ హరి యంతటన్ హరి యమాత్యశ్రేణితో నిట్లనున్.

మ. హరియున్ సాత్యకియున్ బృథాసుతులయుం దాసక్తచిత్తాల్ నిరం
తర మస్మత్ప్రియకార్య నిర్వహణ తాత్పర్యంబు సంధిల్ల ది
ర్వ్వరకు న్నావున మీర లేమరక చేర్పన్ మీర వానామనో
హర వైవాహికవస్తుసంగ్రహణ దీక్షారూఢి నొప్పంగనున్.

మ. అనిన న్వారలనూనకుంకుమ హరిద్రా మూల్యమాణిక్యకాం
చనభూషా పరిధాన గంధఫలపుష్పద్రవ్య సంభారశో
భనసామగ్రి మనోజ్ఞసంభరిత శుంభత్కౌతుకావాప్తి నా
త్యునఁ గైసేసిరి కేశవాగ్రజ కృతాజ్ఞాసక్తి జాగ్రన్మతిన్.

సీ. ఘనబహిర్ద్వార సంఘటితశోభాచార గారుడాశ్మవిచిత్ర తోరణములఁ
గామినీరచిత ముక్తారంగవల్లికా పరిభాసిమందిర ప్రాంగణముల
ఘనసారమృగమదాగరుసంకుమదగంధ పరిలిప్తవేదికా భవనతతుల
రమణీయచిత్రితారాత్రికాపుత్రికోద్ధృతరత్నకోరక దీపశిఖల
మరకతస్తంభసంబంధపరిణతాచ్ఛ, ఫలసమాన్విత రుచిరరంభాతరుప్ర
కాండ విభ్రాజితోశీరకాయమాన, ములనలరెఁ బ్రోలు చూడ్కుల కలిమిబోడమ.

మ. లలితోద్యన్నిజ పుత్రికా పరిణయాలంకార సంకీర్ణమై
విలసద్రత్న విచిత్రకాంతిమయమై విద్వత్సుహృద్బాంధవా
కలితంబై బహుశంఖకాహళ మృదంగధ్వానసంధానమై
హాలభృన్మందిరమొప్పెనప్పుడు సురేంద్రాభోగభాగ్యోన్నతిన్.

ఉ. ఆహలికిన్ మనీషిజన మర్కముఖగ్రహతారయుక్తమై
వాహికసమ్మహోర్త శుభవాసర మొక్కటి తెల్పనాతఁడు
త్సాహములో సువర్ణలిఖితస్ఫుట శోభనహేమపత్రసం
దోహముఁ గౌరవావళికిఁ దోడన పంపెఁగ్రమక్రమంబునన్.

ఉ. ఆశుభలేఖలూని సరయంబున వచ్చినభూసురాళి కు
ర్వీశముఖుల్ విచిత్రమణిహేమవినిర్మిత భూషణావళీ
పేశలవస్త్రజాల సురభిప్రసవద్రవ చందనిప్త మృ
ష్టాశన వీటికాదిక సమగ్రసపర్యలఁ దేల్చిరాదృతిన్.

వ. తదనంతరంబ దుర్యోధనుండు దుశ్శాసనునితో నిట్లనియె.

చ. అమలగుణుండు లక్ష్మణుని కాహలిపుత్రి వయఃకళాభిరూ
ప్యమహితవిగ్రహం బరిణయంబొనరింపఁగ నిశ్చయించి సా
ర మని శుభార్ధపత్రికలు వ్రాసియశేష వసుంధరాధిప
ప్రముఖుల కీక్షణంబున పంపఁదగున్ దగువారిచేననన్.

ఉ. మానితసంభ్రమోద్యమ సమగ్రత నంత శుభార్థవర్ణసం
ధానసువర్ణపత్రములు దవ్వులనున్న మహీతలేశ సం
తానము గూర్చిపంపిన నతండ ఖిలక్షితి పాలకుల్ దదీ
యానుమతంబకోరి సచివాత్మజ బంధుసుహృత్సమేతులై.

మ. అనఘోద్యద్ధ్రువిమాననీయతపనీయామూల్య నానావిమా
నమాణిక్య విచిత్రితాభరణ వస్త్రవ్రాతమాల రూపయా

వనశోభాన్వితయోషి దున్మదగజాశ్వస్యందనచ్ఛత్రశో
భనవస్త్రాకరమూని వచ్చిరి మహీపాలుల్ ప్రహర్షంబునన్.

చ. అతులరథద్విపాశ్వముఖ యానములెక్కి చతుస్సముద్రము
ద్రితమహిఁ గల్గురాజు లరుదెంచినవారల రాజరాజునా
నతిఁ గురువింద రత్నసదనంబులఁ గాంచనచంద్రశాలికా
తతుల వసింపఁ జేసిరి పదంపడి భానుతనూజసౌబలుల్.

గీ. కరము సంతసమున గురురాజవరునను, మతిఁ బురోహితాప్తవితతి సరసి
జాస్త్రరూపశాలి నాలక్ష్మణకుమారు, హృద్యముగ నలంకరించె నంత.

సీ. భూరిమందర నగంబుల సమున్నతులు మెచ్చని భవ్యమణిమయస్యందనములఁ
గణుబంతశుండాలనికరంబులావు నుల్లసమాడువంతావళవ్రజములఁ
బద్మినీహితరథ ప్రథితరయ్యజవంబు నిరసించుకాశ్మీర తురగతతులఁ
బిసుగులమొత్తంబు కడిమి నెగ్గులుబల్క జాలెడు బహుభటజాలకముల
బటుగదాశూలకరవాల పరశుచక్ర, ముఖనిఖిల చండసాధనంబుల సమగ్ర
చాకచక్యమ్ములనశేషలోకపాల, రాజిబలమొప్పె నప్పుడా రాజధాని.

మ. ప్రణతాశేషమహీతలేశమకుటాగ్రస్వర్ణరత్నచ్ఛటా
ఘృణినీరాజితపాదపద్ముఁడు ధరిత్రీలోకరక్షాకళా
చణుఁడకౌరవరాజు భవ్యసుషమా సౌభాగ్యవన్మూర్తి ల
క్షణు నారోహితుఁజేసె నున్నతగజస్కంధంబున న్గారిమిన్.

మ. కరినెక్కించియు నిట్లు పెండ్లికొమరు న్గంగాత్మజద్రోణభా
స్కరపుత్రాద్యఖిలాప్తబంధుజనసంఘాతంబు మత్తద్విపా
శ్వరథారూఢిఁ జెలంగి తోడవఁ గాంచద్భుజంగధ్వజం
బు రథోత్తంసము నెక్కి ప్రోలువెడలె న్భూరిప్రమోదంబునన్.

శా. ఆదుర్యోధనుఁడీగతిన్ జనియె సైన్యాన్వితుండై రత్నశో
భాదీప్తోన్నత సౌధజాలక చగత్పద్మాక్షు లత్యుత్సవ
శ్రీదైవారఁగఁ జల్లఁగ్రత్తియము లాశీరక్షతల్ మార్గమ
ర్యాదాశాసనవేత్రభృన్నికర సంరావంబు శోభిల్లఁగన్.

వ. అయ్యవసరంబున.

సీ. తతవందిమాగధనుతుల పెల్లడగించె నభిరామశంఖకాహళరవంబు
లభిరామశంఖకాహళరవంబుల మీఱె జవనాశ్వనికర హేషారవంబు

జవనాశ్వనికరహేషారవంబులఁ జిమ్మె పృథుమదద్విపఘటాబృంహితములు
బృథుమదద్విపఘటా బృంహితంబెగనూదె భేరికాభూరిభాంకారరవము
శ్రోత్రవ్యదీర్ణ భేరికాభూరినినద, సహితసైనిక బిరుదపాఠాప్రసంగ
ఘోషముల్ సర్వదిక్తటీకుహరదళన, పాటవములయ్యెఁ గురుమహీపాలుసేన.

సీ. బహుసానుశృంగప్రపాతకందరదరీ పరిశోభితాఖర్వ పర్వతముల
రమణీయకమలకైరవసౌరభమిళద్వి నిర్మలాంభఃపూరనిర్ఝరముల
లలితలతాపుష్పఫలపల్లవపరాగ బంధురకాంతార పాదపముల
ధర్మనిర్మితఘన ప్రాసాదగోపుర భవనకుడ్యవిశాలపట్టణముల
భీషణారణ్యతలమృగాన్వేషణాను, రక్తపుల్కస శబరకిరాతవాస
ముల సరణిఁగన్గొనుచు మహీతలవిభుండు, సనియె నిజపుత్త్రి పరిణయోత్సాహలీల.

మ. అరుదై మీరు చమూసమూహ చరణవ్యాఘాతనీరంధ్రధా
త్రిరజోంధీకృత రోదసీకుహరుఁడై పృథ్వీభృదార్యాప్త సో
దరబంధూత్కరముల్ భజింప నిటులద్ధాత్రీతలస్వామి చె
చ్చెర నేతెంచు విధంబుఁ జారతతి వే సెప్పన్ముదంబొప్పఁగన్.

వ. ఆకర్ణించి యత్యంత సంతోషకారింతుండై ప్రలంబాంతకుం డాప్తపురోహితా
మాత్యజనంబులఁ బుత్తెంచిన వారలభిముఖంబుగాఁ బరతెంచి దుర్యోధన భీష్మ
ద్రోణ, కృపాశ్వత్థామ, బాహ్లిక, సోమదత్త, భూరిశ్రవ, శకుని, దుశ్శాసన, కర్ణ
ప్రభృతి సకలరాజలోకంబును సబహుమానంబుగా ద్వారకానగరంబునకుఁ దో
డ్కొనివచ్చి జాంబూనదమణిమయ ప్రాసాదశిరోగృహ వివిధభవనమంటపస
భాంగణ ప్రదేశంబుల విడియించి తత్తద్విధ సామజాశ్వ వీరభట పరిజనంబుల
నుచితప్రదేశంబుల నుండనియమించి వేరువేరనందఱ రుచిమదమృతాన్నాపూప ద
ధిమధుఘృత పలల నారికేళ కదళికాబదరీఖర్జూర జంబీరపనసాది నానావిశేషఫల
కుసుమాంగరాగ తాంబూల శయనాద్యుపచార బాహుళ్యంబునఁ బరిహృష్టచిత్తు
లం జేసి వారలుకొమ్మర సత్వరంబుగా నడపెంచి తారుసుయోధనాది రాజబంధు
జనంబుల సత్కరించిన తెఱంగు సవిస్తరంబుగా విన్నవించిన నుత్సహించి బలభ
ద్రుండు లగ్నావసరంబు నిరీక్షింపుచుండె నంత.

మ. అమితానంగ శతారశాతవిశిఖవ్యావిద్ధచిత్తాబ్జ య
క్కమలాక్షాగ్రజు కూర్మిపుత్త్రి శశిరేఖామానినీలోక ర

త్నము చింతాపరతన్ గిరీటితనయోద్యద్రూపలావణ్య వ
ద్రమణీయాంగ విభావిచిత్రఫలకభ్రాజత్కుచద్వంద్వయై.

మ. అలరుం దోఁటఁగరాబ్జసంభరిత ముక్త్యుత్కర మస్మత్సఖీ
కులరత్నంబున కిచ్చునాఁడు మదికోర్కుల్మీఱండి దైవారఁగా
సాలపుంజాపుల నీవు జూచిన మనోజుండిఁకఁ దినాళిగా
ర్పులనార్తి వహింపఁ జేయ నసమర్థుండంచు నూహించితిన్.

చ. నిరతిశయానురాగమున నీకుఁ బ్రియాచరణంబొనర్ప సు
స్థిరమతిఁ గోరుచుండు నను ద్రిమ్మరి మారుని బారిఁ ద్రోఁచి యే
కరణి సుభద్రఁ దోడుకొని కావక నేగితి వింత నిర్దయా
పరత వహించి తివ్విరహభారపయోనిధి నెట్లు దాఁటుదున్.

ఉ. ఇమ్మహిఁ గల్గు భూగమణ బృందమునందొకఁడైన నీకు రూ
పమ్మున విక్రమస్ఫురణ భవ్యకళా మహిమన్ సునీతి సా
మ్యమ్ము వహింపఁ జాలఁడని యంటిన ప్రేమ మదీయ చిత్తప
ద్మమ్మున నిన్నుఁ గోరితిగదా తగ దారడిఁ బెట్టనీ గతిన్.

ఉ. అంబురుహాస్త్ర యత్కుతనయాబ్జరిపు ప్రతిమానమాననీ
యంబు త్వదీయ రూపమహిమాతిశయంబు మదీయ మాన
సాబ్జంబున నాటియున్నది నిజంబుగఁ దానజనించు మోహతా
పంబు ప్రియాంతరస్పృహకుఁ బాల్పడనీదిఁక నేమి సేయుదున్

మ. శిశుపాలాది నృపాలురన్మనములోఁ జింతింపకా యక్కటీ
శశిబింబాస్య హరిన్వరించుకరణిన్సౌభాగ్య వదాన్యుఁ గుమా
ర శిఖారత్నము నిన్నుఁ గాని యొరుఁ జేరన్వారిదాంభస్స్పృహా
వశ సారంగము పల్వలోదకముఁ ద్రావంగోరునే నెమ్మదిన్.

చ. అనిమిషరాజవహ్నిశమనాంబుధిరాజుల మున్ను భైమి చే
కొనమరులూన కకుత్సుమకోమలి నైషధుఁ జెందెగాని యం
దునొకని దావరించె నె కనుంగొన సత్కులజాతయైన మా
నిని మునుగోరునట్టివరుని న్వరియింపక యన్యుఁ జెందునే.

చ. కటకట కంతుబాణశిఖి గ్రాఁగెడు నన్ననురాగయుక్తిఁ గౌఁ
గిటఁ గదియించి నావిరహఖేదముఁ బాపదలంప వేలరా

కటికిమనంబునం దిలువఁగా నొకమాటును మాఱుఁబల్కవే
మిటికిటులాతిగాఁగనుట మేరయె నీకు నృపాలనందనా.

ఉ. నామదిలోనఁ బాయ దొకనాటికి నీపయి మోహ మగ్గలం
బై మురగర్వభంజనుని యన్న తలంచిన యట్టి కౌరవ
క్ష్మామహిళేంద్రసూనుఁ డనఁగా నతఁ డెంతటివాఁ డటుండ ని
మ్మా మదనాద్రిభిత్సుతులనైనను నేఁగడకంటఁ జూతునే

ఉ. రాగరసంబుమై నను గరగ్రహణం బొనరించి యిష్టసం
భోగ సమృద్ధిసంపదలఁ బొల్పువహింపఁగఁ జేయవేని నే
నీగురుమిత్రబాంధవ సుహృజ్జనములెవ్వఱుఁ గందఁగాఁ దను
త్యాగము జేయుదాన సుఖినై విలసిల్లుదుగాక నీవిలన్.

ఉ. కప్పురగంధి చిత్రఫలకం బెదఁ జేర్చి మెఱుంగుసోఁగ క
న్రెప్పలబాష్పముల్ దొఱఁగ నిర్భరమోహవిషాదమాత్మలో
నుప్పతిల న్నృపాలసుతు నూరక సారెకు నిట్లు దూరన
య్యొప్పులకుప్పఁ గన్గొని ప్రియోక్తులఁ బల్కిరి బోటికత్తియల్.

మ. తలిరుంగైదువజోదుజోడగు తనూతారుణ్యలావణ్యలీ
లల ధన్యుండభిమన్యుఁ డట్టి సుగుణాలంకారునిం దోఁచి వెం
గలియై నిన్నొరుఁ గూర్పఁగా నిపుడు సంకల్పించె నీతండ్రి నా
గలి దాల్పు విధికృత్యమెట్టిదొ యెఱుంగ న్శక్యమె వ్వారికిన్.

ఉ. రాజకుమారులం దతనిరామలయందలి నిన్ను నూన వి
భ్రాజితరూపలక్షణధురంధరతా మహనీయవిగ్రహుల్
గాఁజని యొప్పఁ జేసి తగులాటముఁ జేయఁగఁ జూడ కిప్పుడీ
రాజసలీలచు నక్రమఁ యొనిన దూరదగుంగుమారికా.

చ. అతులితరూపలక్షణ సమన్విత విగ్రహుఁ డర్జునాత్మజుం
డతనిసకాని వేరొక నరాధిప పుత్రుఁ బరిగ్రహింప నం
చతినియమంబు జేయదగదమ్మ స్వతంత్రత గల్గ నేర దిం
దతివల కిద్ధరన్మొలఁగనా దలిదండ్రుల యాజ్ఞ చొప్పునన్.

ఉ. నిరతము పార్థనందనుఁడు నీవు బరస్పరమైత్రి నూనము
న్నురభితయట్లభేదగతి శోభిల నెన్నఁడుఁ జూచు లోచనాం

బురుహములు త్సుకత్వమునఁ బొంగు నొయాంచు దలందుచుండు మ
త్సురుచిరవాంఛితం బెడలఁ దోఁచె విధాత కఠోరచిత్తుఁడై.

చ. అనికలకంఠకంఠులు ప్రియంబున నమ్మృగరాజమధ్య న
క్కనగదియించి సోగకనుగోనల బాష్పములొత్తి పార్థనం
దన జనితానురాగ రసతత్పరవృత్తి దొలంగి నెమ్మది
న్గొనములపోక తండ్రిమది కోరికబూనఁ దగ న్ప్రియంబునన్.

క. అని చెలికత్తియ లివ్విధ, మున నాశ్వాసింప గనులముఖి గుండియ ఝ
ల్లున బాష్పంబులు జలజల, గనుదమ్ములఁ దొఱఁగ సఖులగని యిట్లనియెన్.

చ. ఒరులకు నాలకింపసమయోచిత సమ్మదసూచకమ్ములై
పరగు శరత్ప్రఫుల్ల శతపత్రవిలోచనలార యుక్తులై
ఖగులివి మస్మనోంబురుహ కౌతుక సంగ్రథనప్రభావ త
త్పరములుగా వుఁజుండు తలఁపన్వృతికోట రిసూచి కాగ్రముల్.

క. మున్నొకవరు రాగరసో, త్పన్నతఁ గామించి యతనిఁ బాసితుదిమది
స్సన్నుత శుభసౌశీల్యగు, ణోన్నత తానెలకోరు నొండొకనరునిన్.

ఉ. కాంతమనంబునందు మును గైకొనఁగోరినవాని వీడివి
భ్రాంతిఁ బ్రియాంతరస్పృహఁ బొల్పడి బంధుజనంబులోన నా
వంతయు లజ్జలేక వెలపానక సర్వజనాపవాద సం
క్రాంతికిభూమిలో మెలఁగుకంటెను మేను దొఱంగు టొప్పదే.

ఉ. వేఁకగేశవాది యదువీరులు మీరు వినంగ శైశవ
క్రీడ మెలంగునాడు శశిరేఖ దలంప సుభద్రపట్టికిని
జోడగు వీడదీనికి మనోధవుఁ డంచు ప్రలంబవైరి తా
నాఁడె నీతిమాలి యిపుడన్యునకిచ్చిన నే వరింతునే.

చ. అమరపతిప్రియాత్మజుని కాత్మసహోదరి యాసుభద్రకున్
గొమరుఁడు గంతుచైత్ర నలకూబరవిగ్రహ సన్నిభుం డరిం
దముఁడభిమన్యుఁ డట్టిగుణధాముని రోసి సుయోధనాత్మజున్
రమణునిఁ గాయఁజూచె బలరాముఁడు నా కవివేకిగాఁడొకో.

క. గురుడైననేమి సత్య, స్ఫురణ మెడలి చెనఁటిపథముఁ బోయిన నిహముం
బరము న్బాసియు దుర్భర, దురితాస్పదుఁడగుచు దూషితుఁడుగాఁడున్నే.

క. సకలాగమవేత్త యాఁడే, వకళంకుఁడు కాలనిసృతిపై ఖరి వినవో
ల్లక కురుపతిమట్టరికము, నకుఁబూనినబంటౌను చెనఁటివాఁదగఁడొకోఁ.

క. ఆర్యానకుం జనసమ్మత, కార్యావరకైకదీక్షుఁ గైకొనినయశో
ధుర్యున కరచేనుండున, వార్యసుగతి యుండుఁ బెలుచ వాదించు శ్రుతుల్.

మ. యదువంశంబునఁబుట్టి కంసముఖదైత్యధ్వంసనాటోపసం
పద శిష్టావనదీక్షఁ బెంపెసఁగు గోపాలుండు తమ్ముండుగాఁ
దిరిసైశ్వర్యమునం దనర్చు హలియీకీర్తిన్ మృషావాదిగా
నుదితంబీయపకీర్తి యెన్నటికిఁ బాయుం ధాత్రి నూహింపగన్.

క. నుతికాస్పదుఁడైతనకూ, నృతివచనము నిలుపఁగా హరిశ్చంద్ర మహీ
పతికిం దగెఁగాక గోపక, సుతునకు నలవడునె యంతసుకృతియె తలఁపన్.

చ. అకటమహోత్తరంబయిన యాదవవంశమునం జనించి ము
న్నొకనివరింపఁగోరి తుది నొక్కనిఁ గైకొని తండ్రిదుర్ణయం
బుకతన నంచు సెల్లొరులు మూకలుగట్టి యనేకభంగులం
బకపకనవ్వుచుండఁగఁ దప్పం దలవంచికొనంగ నోచితిన్.

చ. హరిపయినల్క నూల్కొని భయంపడ కర్ధనిశీథినిన్ వధూ
కులమణి తల్లిదోఁచుకొని ఘోరమృగాకులమైన కానన
స్థలికి నరాగ్రజుండరుగుజాడ సిరింగినదోడ నేగనే
జలరుహమిత్రుపాత్తెడలఁజాలక పోయెను ఛాయచాటుగన్.

సీ. హరినీలములకంటె నతిశయశ్రీగాంచి నెరిమించు వానిపెన్నెరుల సొబగు
శశిబింబమునకంటె జగజంపుజిగిబూని నలువొందు వానితేనగుమొగంబు
శతపత్రములకంటెఁ జాకచక్యముగల్గి వెలయు వానికటాక్షవీక్షణములు
మెఱుఁగుచేరువకంటె నొరపుకల్మివహించి దళుకొత్తువాని నిద్దంపువాణి
ఇందుబింబాస్యలార యీదృశమనోజ్ఞ, నవవయోరూపశుభలక్షణ ప్రదీప్త
మూర్తి శోభనుఁ గాక యీమోదగరిమ, నాది యేనేల ప్రమయ నన్యుని వరింతు.

ఉ. ఆననవింటిదంట కెనయైనతనూరమణీయరూపశో
భానిధి యంతరంగమున భావనిఁ గూర్మి బరిగ్రహించి సాం
ద్రానుభవానభోగ మహిమాతిశయంబున దెల్పదేని మ
న్మానితరూపలక్షణగుణంబులు నిష్ఫలముల్ దలంపగన్,

ఉ. ఎన్నడు జాడగల్గునో మృగేక్షణలార! నృపాలసూతివా
ల్గన్నులు ముద్దునెమ్మొగము లాలితయానము గప్పుపెన్నెరుల్
సన్నపుగౌను మున్నగభుజంబులు గోమలపాణియుగ్మమున్
గన్నులసమ్మదాశ్రువులుగ్రమ్మఁగ మైపులకింప సొంపునన్.

ఉ. కిన్నరయక్షకింపురుషఖేచరరాజకుమారకోటి కా
సన్నుతమూర్తి రూపగుణసాహసధైర్యకళావివేకముల్
జెన్నుగ నంచు మున్నొరులు సెప్పగ నాదరమంది వీనులన్
విన్నది లేదు వానికి భువింగలరాజులు సాటివత్తురే

ఉ. ఏటికి నీయమూల్యమణిహేమవిచిత్రవిభూషణవ్రజం
బేటికి నీయనంతివయు నేటికి నీఘనసారచందనం
బేటికి నీసుమోపవన మేటికి నీశుకశారికాకులం
బేటికి నానిగూఢరమియింపని చెల్వ మదేటికారయన్.

సీ. అనుపమామూల్యకళ్యాణనానాదివ్య మాణిక్యమయసౌధ మందిరముల
సురభిపానపల్లతా సుమపల్లవపరాగ రమణీయకేళికా రామసరణి
రాజీవకుముద సౌరభమాసనాకీర్ణ సురుచిరామృత ఝరీసరసిపాళి
తటరత్నకోరకోత్కటనీపికావళీ కమనీయకృతకాద్రి కందరముల
బ్రియవయస్యలార మృగలోచనామన్మథుని సుభద్రపట్టినేని నామ
నోరథంబులెల్ల నీరికలెత్తగా, విహరణంబుసలుప వేడ్కపడుదు

సీ. శ్రీవత్సకౌస్తుభాశ్రితము పెన్నురమెక్క హరిఁ బాయని రమాతరుణికరణి
సంతానతరువనచ్ఛాయ నగారాతితో మెలంగు శచీవధూటిమాడ్కి
సదమలాననపద్మ సదనాభిరామయై నలువపొత్తిడలని వాణికరణి
కలధౌతశిఖరిపై నెలదాల్పు వేల్పుతో సుఖమొందుగటుగా చూలికీతి
మానితశ్రీనిధిని సుధర్మానురాగ, సహితుజతురాస్యు సర్వజ్ఞు సవ్యసాచి
పుత్రుని వరించి యిచ్ఛానుభోగసరణి, వర్తిలుదుగాని వేరొకవరు సదలపు.

చ. అనవిని నెచ్చెలుల్ బలికి రత్తతి యీదృఢనిశ్చయంబు నీ
కనుచితమా ప్రలంబరిపునాత్మకు నెద్దిప్రియంబు తద్విధం
బున కొడఁబాటుగామి నినుభోజనమాడిక నొందఁజేయగా
నవలినలోచనా కురుజన ప్రభునూతి వరింపఁగాఁదగున్.

చ. సకలవసుంధరాగమణసాంద్రశిరోమకుటాగ్రరత్నకో
రకరుచిశోభితాంఘ్రి కురురాజు తదీయసుతుండు గ్రీడిప
ట్టికి తులయైనవాఁ డప్రికటీకృత రూపవయోవిలాసధై
ర్యకళల నట్లుగావున గరగ్రహణం బొనరింపు టొప్పు నే.

ఉ. నేర్పు ననిట్లు నెచ్చెలులనేకవిధంబుల బోధ సేయఁగా
దర్పకశాతబాణవితతక్షతికిన్ నిజమానసాంబుజం
బర్పణజేసి పార్థతనయానుగతాతిశయానురక్తిని
ట్టూర్పులుపుచ్చుచున్ బలుకకూరక యుగ్మలియుండె నత్తఱిన్.

ఉ. ఆజలజాతరాగమణిహర్మ్యతలంబున కేగుదెంచె వి
భ్రాజితదేహసంపద శరద్ఘనరాజికి వన్నెబెట్టవీ
ణాజనితస్వనంబు హరినామకథారచనాను గీతికా
శ్రీ జెలువొంద నారదఋషిప్రవరుండు మరుజ్జవంబునన్.

ఉ. వచ్చిన జూచి యంత చెలువల్ వెసలేచి నమస్కరించి లో
హెచ్చవభక్తి నొక్క మణిహేమవినిర్మితపీఠిఁ జిల్వపై
యచ్చుగ మాని బల్కి రనఘా మహనీయతపఃప్రభావనీ
విచ్చటికేగుదెంచుట నభీష్టము లింక ఫలించు నింతికిన్.

క. నావిని పరమమునీంద్రుం డావెలదుకకిట్టులనియె నంభోజమరం
దావిర్భూతమధురతా, శ్రీవిలసితవచనచాతురీ ఫణితిమెయిన్.

క. గానములపోలిక మనోహర, తనురూపవయోవిలాసధన్యయి దిమనం
బున వగగొని నేమి తం, బనియజ్ఞుఁడవోలె మరియు నాతం డనియెన్.

చ. హరిచతురంబురాశిరశనాధిపమౌళి సుతున్ జయంతకం
తులసితరూపలక్షణయుతున్ సమకూరిచి పెండ్లిఁ జేయఁగా
దలచుట గౌతుకాతిశయతత్పరతన్ దగువేళగాని తో
య్యాలియుడరూనునట్టి సమయంబిదిగాదు తలంచిచూడఁగన్.

మ. జగతిన్గన్నెలు రూపయౌవనకళాసామగ్రి నానాటరే
బగలాత్మప్రియసంగమోత్సవరసప్రాలంబులై కోరిక
ల్జిగురొత్తన్మణిభూషణాంబరసుమాలేపాంకులన్ బొల్పెసం
గగదానిట్లు మరంతఖేదభరసంగ్రస్తాత్మగా నేటికిన్.

చ. సొగసు మెఱుంగు మేల్ప్రవలసొమ్ములు వెట్టి కటీతటంబునన్
జిగిదఱుకొత్తగాఁ బసిడిచేలము దాల్చి యుదారసౌరభం
బగు కుసుమాంగరాగలసితాంగకయై చెలియొప్పగన్న సో
యగమునఁ గ్రొత్తఁ బెండ్లికొమరాలయి చెన్నలరారఁ బోలదే,

క. అనిసెరపుమానిసరసవ, చనరచనలకాత్మమెచ్చి శశిరేఖసఖీ
జనతతిఁ దగునొకపాత్రిధాం, గనకేల్గవమొగిచి కౌతుకంబునఁ బలికెన్.

గీ. హరికి మేనల్లుఁ డలసుభద్రార్జునుల క, నుంగుకొమరుఁడు నలజయంతాంగభవస
మానమానిత సుకుమారతానవద్య, హృద్యవిగ్రహుఁ డభిమన్యుఁ డెంచిచూడ.

ఉ. అమ్మహనీయరూప మహిమాయతికిన్ మృగరాజమధ్యభా
ల్యమ్మున నెమ్మి మైఁ బరిణయం బొనరించెదనంచు బంధులో
కమ్ము మురారియుం మొదలుగాఁగలవారు వినంగ నొక్క నా
డిమ్మెయిఁ బల్కె నాహరి మృగేక్షణ దావినునాఁడు నాటికిన్.

చ. దినములవెంబడిన్గళలదీప్తికిఁ బట్టగుచంద్రరేఖయో
యనశశిరేఖ రూపరుచియౌవనశాలినియౌట దన్మనం
బనురుచిరాలవాలమున నంకురితంబగు సవ్యసాచినం
దనజనితానురాగలత నాడభివృద్ధిని నొందెనొందుటన్.

ఉ. ఆభువనైకరూప రుచిరాంగుని దక్కఁగ నన్యుఁడైన ధా
త్రీభుజునిన్ గ్రహింపనని దీక్షవహించి యనంగశస్త్రసం
క్షోభితమానసాబ్జ యగుచున్నగనూలొక్కనియూతటిత్ప్రభా
శోభనగాత్రి కూర్మిచవిఁ జూపదు కన్గవఁగుఱ్ఱదింతయున్.

చ. విను మునిసార్వభౌమ గుణవిశ్రుతుఁడా హలపాణి యిప్పుడ
య్యనఘునకీక కౌరవనరాధిపసూతికి నీమహాద్ధి రూ
ప్యనిధిఁ బ్రియంబుతోఁ బరిణయం బొనరింపఁ దలంచినాఁడు నె
మ్మనమున నిట్టి నీతిఁ బలుమానసులందున నెంచఁగంటిమే.

గీ. అనుడు మునిపల్కె వరతంత్రిలజ్జముఖులు, ప్రియులుఁ దముఁ దామకోరి వరింపనగు నె
తల్లిఁదండ్రులుఁ గూర్చిన ధవుల నెనసి, యలరుదురుగాక యిష్టసుఖానుభూతి.

శా. ద్యూతక్రీడసమస్తసంపదల నాదుర్యోధనుం జేర్చి ని
ర్ధాతారాతిని బాండునందను లతిక్రూరాటవిం దాపస

ఖ్యాతిస్వర్తిలవారి బంధుతకు వేడ్కఁ బూనకాసీరి యే
రీతి త్వాను దలంచె నీక్రియకు హర్షింపందగుం బోటికిన్.

ఉ. కౌరవపాండవుల్ సములు గన్గొననిప్పు డఖండ రాజ్య ల
క్ష్మీరమణీయుఁడై ప్రబలకీర్తి వహించి చెలంగుచుండు న
క్కౌరవరాజు తత్సుతునిఁ గైకొనఁటొప్పిద మింతకంటె ధా
త్రీరమణవ్రజంబున వరింప ఘనుండిఁక లేఁడు బోటికిన్

చ. అనియత డిట్లుఁ బల్కుటయు నబ్బలనందనగుండెఝల్లనన్
గనలుమనంబుతో మునిశిఖామణి గన్గొని కేలు మోడ్చి యి
ట్లను వినరయ్య మీరలు మహామహనీయ తపఃప్రభావు లా
ర్యనుత సమస్తసద్గుణగణాకరు లిద్ధచరిత్రులారయన్.

చ. తరుచు వచింప నేల నిఁక తాపసముఖ్య జగత్త్రయంబునన్
వరలు నె మీ రెఱుంగనిది నా మనమున్నొకనిన్ హృదీశుగాఁ
దెరవమదిన్వరించియుఁ దుదిన్నయ లజ్జలు బాసి యాతనిన్
దొరఁగి ప్రియాంతర స్పృహకు మఱొకన దాని బురంధ్రి యందురే.

గీ. తగవు మాతండ్రి తన్నొరునకు నీద, లఁచినఁ దలఁచుగాక లలితమూర్తి
విజయసుతుఁడ నాకు విభుఁడని మఱి నేను, నిశ్చయించికొనిన నియమమిదియ.

ఉ. ఈనియమంబు మీమదికి నిష్టమయేని మదీప్సితార్థ సం
ధానసమర్థభవ్య వరదానముఁ జేయుఁడు మీరటంచు న
మ్మానవతీ లలామ పరమంబగు నిశ్చలభక్తి భావనా
నూనమృదూక్తులన్ మునికులోత్తముఁ బ్రార్థనసల్పి వేఁడినన్.

ఉ. ఆకలహాశనుండు దరహాస విభాసిముఖాబ్జుఁడై వధూ
లోకమణిన్ దయారసవిలోల మతిం గని యిట్లుఁ బల్కు వా
చాకుశలత్వ మేర్పడఁగ సారసలోచన నీదు కోర్కి యె
ట్లో కనుగొందమంచు మదిలో వివరింపుచు నిట్టులాడితిన్.

మ. భువనత్రయ్యభినంద్య నిర్మల గుణాంభోరాశి నీతండ్రి కౌ
రవరాట్పుత్రుని నీకు నీశునిగఁ గూర్పం జూచినం జూచుగా
క విధాతృండటుల న్మనంబునను సంకల్పింపఁడం చాత్మయం
దు విచారింపఁగఁ దోఁచుచున్నయది కన్గోఁబోలు దత్కృత్యముల్

ఉ. ధాతయటుండ నిమ్మతని తండ్రి చతుర్దశలోక రక్షణ
ఖ్యాత మహామహత్త్వనిధి కన్గొనద్వారవతి న్మనుష్యలీ
లాతనుఁడై జనించిన కళానిధి నీపినతండ్రియై యశో
దా తనయుండు గల్గ ముదితా మదికోర్కి ఫలించుటబ్రమే.

ఉ. లాలితభక్తిమై మదిఁ దలంచి భజించెడు వారియాపదల్
దోలి కృపం దదిష్టవరముండగు శౌరి ఫలింపఁజేయఁగాఁ
జాలఁడె నీదుకోర్కి హలసాధను బుద్ధిమరల్చి యారకీ
వేలయలందులన్ బిసరుహేక్షణ తాల్మివహింప కెంతయున్.

ఉ. నీదృఢనిశ్చయంబునకు నీగుణసంపద కాత్మ మెచ్చి శా
తోదరి సవ్యసాచితనయుండగు నమ్మహనీయమూర్తి ని
న్నాదర లీలఁ గైకొని సుఖైకరతి న్విలసిల్లునట్లుగా
నేదయనిచ్చితి న్వరమ నింద్యము నీకని వల్కి వేడుకన్.

ఉ. అంగనగాఢసమ్మద సమావృతయై చనఁ గృతప్రణామయై
నంగదణారసాన్విత మనంబున దీవనలిచ్చి మౌనిరా
ట్పుంగవుఁడేగె నందసుత పుణ్యకథారచనైక గీతికా
సంగవిపంచికానినదసంజనితాధిక కౌతుకంబునన్.

ఉ. బాలిక యంతనంత హలపాణియనుజ్ఞ నలంకరించియున్
లాలిత శయ్యఁ జేర్ప నతుల ప్రియమోహతమోనిమిలితా
లోల దృగబ్జయై చపలలోచన దూలుచునుండె దక్షిణా
శాలసమానమారుత వశప్రచలత్సుమవల్లి చాడ్పునన్.

వ. అయ్యవసరంబున,

ఉ. ఓలిసరోజనుల్ నిజవియోగవిగాఢ విషాద వేదనన్
జాలఁ గృశింపఁగాఁ గుముదసంఘములుబ్బఁగఁ బశ్చిమాంబుధిన్
వ్రాలె విభాకరుండు దిమిరంబున నద్దెసలావరించెఁ దా
రాళి వియత్ప్రధాంతరమునం దెసగెన్ సుమకందుకాకృతిన్.

వ. అంత.

మ. శశిరేఖాజనితాతిమోహ వివశస్వాంతంబనంగాస్త్రజా
తశరవ్యంబుగఁ జేసి రేబగలు సంతాపంబునం గుందుచు

నిశిదాశ్వప్రియపుత్రి నిర్మలజగద్విఖ్యాతచారిత్రి న
న్నిశిచారుండు ఘటోత్కచుండనియె సాంద్రీభూతహర్షంబునన్.

ఉ. వచ్చిననాఁటనుండి వనవాటిఁ జరింపఁగఁ బోవుతల్లులన్
మచ్చికతోడఁ డాసి యొకమాటునుబిల్వవు కూడుఁ గూరలీ
విచ్చభుజింపవొక్కతరి నించుక కన్గవఁ గూర్కవేలకో
యిచ్చను లేనికూరిమి సహోదర నాకెఱుఁగంగఁ జెప్పుమా.

చ. అనవభిమన్యుఁడిట్టులను నాహలపాణి యనాదరంబు మ
జ్జననికి నాకు నీదృశదశన్ సమకూర్చె నటందు నెమ్మనం
బునవగవన్ జగత్త్రితయ మోహనరూప కళావిలాస భా
సిని శశిరేఖపై బెలుచ జెందినవంతయు జాలిదూలెదన్.

ఉ. కన్నులఁ జూడఁగోరుదు జగన్నుతరూపవయోవిలాసల
క్ష్మీన్నలినేక్షణామణులఁ గెల్చినదాని మెఱుంగు మేనువా
ల్గన్నులు మందహాసరుచిలాలిత వక్త్రముగబ్బినిబ్బపుం
జన్నులలంతిగౌను మదసామజయానము దేటజెక్కులున్.

మ. అని కన్దమ్ములుమోడ్చి మానసమునం దబ్జాక్షి త్రైలోక్య మో
హనసౌభాగ్యవయోవిలాస భజనాత్యంతానురాగామృతాం
బునిధిం దేలియొకింతసేపునకు నూర్పుల్ గ్రమ్మ నంతంతహా
యని హైడింబునిఁ జూచి యిట్టులను దీనాలాపలోలాస్యుఁడై.

ఉ. ఆనలినాక్షిఁ గూడి కనకాలయగోపుర సౌధమందిరో
ద్యానసరోవరాంతికములందు నిరంతర మిష్టసౌఖ్య లీ
లానిరతిం జరింప కిటులన్మదనార్తిఁ గృశించు నస్మదీ
యానుపమానరూపరుచి యౌవనబాహు బలంబు లేటికిన్.

ఉ. భాసురతేజ ద్వారవతిఁ బాసి నిశాసమయంబునన్ సుభ
ద్రాసహితంబుగా వనధరాస్థలికిం జనుదెంచునప్పుడే
యాసరసీరుహేక్షణ బ్రియంబున దోకొని తేరనైతి న
య్యో యసుమధ్య యింత నెగులొందఁగఁ జేయునటంచెఱుంగమిన్.

క. ఆయరవిందానన యీ, రేయి సుయోధనసుతున్ వరించు హలధరుం
డాయనయన్నయు బంధుని, కాయములత్యంత కౌతుకము మదిఁ దాల్పన్.

క. ఈగతిఁ దప్పినసంభో, జాతేక్షణ నన్నుఁ గూర్ప శక్యముగాద
జ్ఞాతభవునకైనరిపు, వ్రాతభయానక భుజపరాక్రమునర్యా.

చ. అమితబలప్రదీప్తధనుర్ద్య కృపాదికభూసురక్షమా
రమణసమూహమధ్యమున రాజిలు జవ్వని దేగదుర్లభం
బమరగణాధినాయకునకైన నటన్ హరియుంటనీకు సా
ధ్యమని తదీయరూపవిభవాతిశయంబులు జెప్పవాపుడున్.

ఉ. ధీరతమున్నుఁ జేసినప్రతిజ్ఞఁ దొలంగుదునేల యింతయున్
భారవహుండఁ బాండవులపాలిటి దైవము శౌరిగల్గ న
చ్చోరధికుల్ సహస్రములు చొప్పడినన్ హరి ప్రేమవారలన్
బోరజయించి తెత్తు విరిఁబోఁడి మనంబున శంకయేటికిన్.

చ. కురునృపసైనికుల్ సమరకోవిదులట్టి మహాబలాఢ్యులన్
దురమున గెల్చి యొక్కరుడు తొయ్యలి దెచ్చుట కష్టమందులో
మెరమెర జెందకించుకయు మేకొని యిప్పనిఁ జేయనేని మ
ద్గురుతరదోఃప్రతాపమునకున్ ధరపైయపకీర్తిగాదొకో.

గీ. అని హిడంబానందనుఁ డవరజాంక పాళి యుతచిత్రఫలకాంతగాళదివ్య
మానమానితమానినీ మహితభావ లీలవీక్షించి సంభ్రమాలోలుఁ డగుచు.

క. తల్లులకు మ్రొక్కి రక్షోవల్లభుఁ డత్యుద్ధతిన్ దివంబున కెగసెన్
సల్లలిత సమీరణవేగోల్లసితుఁడగుచు ఘనసముత్కరమెడలన్.

ఉ. ద్వారవతీపురోత్తమము దవ్వులఁ గాంచి తదీయగోపుర
ద్వార వితర్దికావరణధామ శిరోగృహ సౌధకీలితో
దారమణీఘృణిస్ఫురణ కచ్చెరువొంది నగారి పట్టణ
శ్రీరహిదీనితోడ సరిసేయఁగఁ బోలదొకించుకేనియున్.

క. అని కొనియాడుచు నిట్లు, ద్దనుజ వరేణ్యుండు మధుమదన పురవిభవం
బును జేతఃపరితోషం, బున వీడం దంతడాయఁ బోవుదునొకచోన్.

సీ. సనకాదిసురమౌని జనమనస్సంతత ధ్యానగోచర పదద్వయమువాని
నిరుపమానాభీర వరవర్ణినీవయస్సామ్రాజ్య హరణకౌశలమువాని
వసుధాసుతాదిగర్వగ్రంధి పరిపంధిబలవినిర్దళనదోఃపటిమవాని
మహితసద్గుణరమామాన్య పాంచాలరాజన్యజామానరక్షణమువాని

హారకుండలకటకకేయూరమకుట, సురచిరామూల్య మణిఘృణిస్ఫురణవాని
హారిగయాశాలినిందొక యబ్జరాగ, సముదయాకీర్ణ సౌధ భాగమునఁగనియె.

చ. కనిమణిదీపికానికర కాంతివెలుంగ విదర్భరాజనం
దనయును సత్యయుం గడుముదంబునఁ బాదములొత్తఁ బూవుపా
న్పున శయనించియున్న పరిపూర్ణదయానిధి శౌరినెమ్మనం
బున భజియించి కన్నుఁగవమోడ్చి యొకింత ఘటోత్కచుండటన్.

చ. తనరుచిఁ బూని పొల్పెసఁగు దామరసాక్షు భజింపధాత్రికో
య్యనడిగు నీలమేఘమననాతఁడు నింగిదొలంగి తత్పురీ
ఘనతరరాజమార్గమునఁ గ్రిక్కిఱవాఱి కుక్షితీశయో
ధనికరదంతి ఘోటకపదాతి జనంబులు సంభవింపఁగన్.

మ. సమదానేకప ఘీంకృతిధ్వనుల నాజానేయ హేషార్భటిన్
సమదాటోపభటావళీ బిరుదవాచాస్ఫూర్తులం భేరిశం
ఖమృదంగాదికవాద్యఘోషముల దిగ్భాగంబు గంపింపఁజే
యుచు రారాతిపురీరమోన్నతికి దైత్యుండద్భుతంబొందుచున్.

చ. ఇరుదెసజాళువా మిసిమినింపగు గోడలు జాలుగొన్న సుందర
కురువిందరత్నరుచి దట్టపుదివ్వెల చాయనిద్దపున్
సరణినివింధ్యమాకిడిన చందమునం బ్రజసందడింపఁగా
దెరలఁగఁ గేలదోయుచు నదృశ్యతనుత్వముఁ దాల్చి యేగుచున్.

వ. కురంగట నిందిరాసంపత్సాంద్రంబగు నొక్క శోభనమందిరంబుఁ గనుంగొని.

గీ. ఇదియకాబోలు హలపాణిసదనమనుచు, రంజిలహరిన్మణికదంబరచితభవ్య
తోరణద్వారమశలీలదూరి సంభ్రమమున నమ్మేటి యభ్యంతరమునకరిగి.

సీ. పరిచారికావధూప్రకరానుబింబ సందీప్త మాణిక్య భిత్తికలు చూచి
పరిణయోచిత వస్తుభారసంభరితభాజనఘూర్ణాంగనాజనముఁ జూచి
మరకతస్తంభ సంబంధ రంభాఫలగ్రాహి పంజర శుకోత్కరముఁ జూచి
నికటనృత్యద్వారముకు రాననాచంచ దవయవరూపవైభవముఁ జూచి
బహుళ మణిపుత్రికాకర భ్రాజమాన, చామరానిలచలితాభి రామగంధ
తైల భవనప్రదీపికాతతులఁ జూచి, యబ్బురంబంది యంతంత నరిగియరిగి.

సీ. ఎలనవ్వు వెన్నెలల్ దొలకునెమ్మోములఁ గొమరారు మెఱుఁగు ముంగురులు బొదల
జిరుత బొమ్మలంచు వాతెఱలపై కర్పూరతాంబూల రుచిరరాగంబు మెఱయ
నిగనిగల్ గులుకు మానికపుసొమ్ములతోటి తళుకుచుల్ మెఱుఁగుముత్తెములుఁ గురియ
జిలుగు పయ్యెదలలో మెలఁగు గుబ్బలమీది కేపంబు గమగమ వలపులీన
విరులు దురిమిన జడలతో జరణలిప్త, యావకాంశులతో నూపురారవముల
తోఁ దలిరుపాణియములతో వధూమణులు తదీయగృహవాటిఁ గొందఱుదిరుగఁ జూచి

ఉ. ఆయరవింద గంధుల కచాననలోచన కర్ణనాసికా
భ్రూయుగబాహుమధ్య కుచభూరి విలాసనిరీక్షణోత్సవ
శ్రీయుతుఁడై యొకింత హలభృత్సుతమవ్వఁపు సోయగంబులేఁ
బ్రాయము దన్మహావయవరమ్యతలించుక యందులేమికిన్.

క. మదిమెచ్చక యాతఁడు దత్సదనాభ్యంతరమునందుఁ జనఁజన నాలో
ముదితామణులిరువురు దన, కెదురై యన్యోన్యమైత్రిమృదుతరఫణితిన్.

చ. హలికురురాజునందనున కర్మిలిఁ దన్నొసగందలంచె న
చ్చెలి నభిమన్యుఁ డక్క నొరుఁ జేకొనఁ నంచు ప్రతిజ్ఞఁబట్టి త
త్సలలిత మోహదాహవివశత్వమున న్విరిఁబాన్పుమీఁద న
గ్గలముగ వేఁగుచున్న యది కంజముఖకృత్యమదెట్టులున్నదో.

ఉ. ఏల మణీవిభూషణములేల దుకూలములేల గంధతాం
బూలములేల కేళివనభూమివిహారములేల జీవితం
బేల సువర్ణమందిరములేల భుజిక్రియలేల వైభవం
బాలసమానరూప కుసుమాస్త్రునిఁ గూడనినన్ను బోటికిన్.

క. అనిపలుమఱు నీచాట్పున, మనతో వాదించుచదాని మదినియమం బీ
తనిరూపమిట్టివనితా, జనతామణి గంటిమే యెచటలోకమునన్.

క. అనిపలుకుతద్వయస్యా, జనసరసాలాపములుఁ బ్రసమ్మదభరసూ
చనవరములగుట వీనుల, కనఘుండతఁ డచటఁ బాసి యవలం జనుచున్.

సీ. ఇరువంక నకలంక హేమపాత్రిలగంధ తైలప్రదీపికాతతులు వెలుఁగ
శృంగారభిత్తి చిత్రితరత్నపుత్రికావర్గంబు చేలవీవనలు విసరఁ
బట్టాంబరవితాన బద్ధసూనరజంబు లళిమండలము మేననలవరింప
సరసపంజరకీర శారికాపోతంబు లమృతవాచాలీల నాదరింప

నొక్కుమణిమందిరమున నిట్టూర్పులొలయఁ, గన్నులరమోడ్చికుసుమపత్రికాండకాండ
జనితపరితాపమున నూనశయ్యనొరగి, చేతలాడఁగఁగనుగూర్కుఁ జెలువఁగనియె.

వ. కనియనంతరంబున.

సీ. నెఱిజాఱుకప్పు పెన్నెరులంటి యొసివాఁడు వికచపత్రూన మాలికలదాని
నెదలోని పెనుకాక నెనసిబీటలువాయు కుచకుంభలిప్త కుంకుమముదానిఁ
జటులోష్ణసాంద్ర నిశ్వాసవాత్యాంకురార్తిఁ జలించు నాసముత్తియముదాని
మొగముగ్రొజ్జమటఁ జల్లిగఱఁగుగండస్థల న్యస్తమకరీదళములదాని
విజయనందన జనితాతివేలమోహ, భరతమోముద్రితేక్షణాబ్జములదాని
నవవయోరూప శుభలక్షణప్రదీప్త, తనులతా వైభవముదానిఁ దరుణిఁ డాసి.

గీ. సవ్యసాచికుమారాంక భవ్యచిత్ర, ఫలకలక్షితరూప సంపద్విశేష
మత్తలిరుబోఁడి మేననచ్చొత్తినటులఁ, గనుపడినఁజూచి కుతుకంబు గడలుకొనఁగ

ఉ. శ్రీయుతమూర్తియైన శశిరేఖయకాఁదగు నీసరోజప
త్రాయతనేత్ర కానియెడ నన్యపురంధ్రులకీ త్రివిష్టప
ధ్యేయశుభాంక రూపరుచులేటికిఁ జెల్వగునింత చక్కఁగా
నీయరవిందగంధి సృజియించు విరించినుతింపఁబోలదే.

ఉ. వన్నెపసిండిమిన్నగలువల్, మదవారణకుంభయుగ్మముం
బున్నమరేవెలుంగు ధరమున్ సుధయున్ దిమిరంబునద్దముం
జెన్నుగఁబూని వాక్పతి సృజించెనొకో సతిమేను గానవా
ల్గన్నులు జన్నులాస్యము గళంబధరంబు నెఱుల్ గపోలముల్.

ఆ. ఈలలననేత్రములు సామ్యమెట్లుబూను, బంకభవవృత్తిదమియుబ్బు బద్మసముద
యమునభంగగతుల బిసాహారమగుచు, గలగియవ్వలఁ బడిపోవు జలచరాళి.

ఉ. కంతులతాంత సాయకనికాయనిశాతములై శ్రవస్తటో
పాంతవిశాలవైభవములై పరిచిహ్నితకజ్జలప్రభా
కాంతములై సమానగతిఁ గాంచు నురెప్పల నాగవేని నీ
యింతికటాక్షదృష్టు లలయింపవె చిత్తము నైజవేదనన్.

క. ఈలలన రూపురేఖా, శ్రీలభినందింపఁగా నిరీక్షింపధరి
త్రీలోకచరులు జాలరు, వ్యాళకులాధీశ్వరుండు వచ్చియుదక్కన్.

ఉ. అని యతఁడిత్తెఱంగునఁ బలాత్మజరూప వయోవిలాసముల్
మనమున నెంచుచుం సురభిమంజుల పుష్పవిలీఢ శయ్యనొయ్య
ననిజమౌళి నెత్తుకొని యంబరవీధి మరుజ్జవంబునం
గొనిచనియెన్ బలాఢ్యునకుఁ గుంభినియెద్ది యసాధ్య మారయన్.

క. నిజమాయా బలమునఁ బంకజలోచన నిట్లదృశగతిఁ గొనిచనియా
రజనీచరుఁడు సుభద్రాత్మజు మ్రోలనిలిపె మహాద్భుతము దలుకొత్తన్

చ. నిలిపినఁ గ్రీడిపట్టి మదినిండిన కోర్కులుఁ బెగ్గలింపఁ దొ
య్యలి దనురూప యౌవ్వన శుభాంకరుచుల్ బరికించి చూచి
బ్బలసుత నిక్కజలజపత్రవిలోచన సందియంబు లో
వలువవటంచుఁ గన్నుల నవార్యము దశ్రుజలంబుఁ గ్రిమ్మగన్.

గీ. వలికె భీమాత్మజునితోడ బాష్పపట్టి యన్నత్రిభువన విఖ్యాతమైన బాహు
శక్తిగలవాఁడవగుట నీచానదెచ్చి తన్యులవు భారమిట్టి కార్యంబు సలుప.

ఉ. తావకబాహుశక్తియును దామి నేరుపుకల్మి దేవ దై
త్యావళికైనఁ గల్గునె మహాత్మ సమిద్భయదాయుధీ
య వర్గామృత మాహలాంక నిలయంబది నిర్భయ వృత్తిఁ జొచ్చిరా
నీవసుధన్ సమర్థుఁడగు నెవ్వఁడు నీవకరుండవే కదా.

చ. అన విని యాతఁడిట్టులను నంగన దెచ్చితి నాప్రతిజ్ఞ సె
ల్లినయదికౌరవాధిప హలప్రముఖాఖిల రాజబంధు స
జ్జనువిటమీఁద నెయ్యది విచారము జేయుదురో యెఱుంగ బో
లుననుచు నంత నుద్ధతబలుండు ఘటోత్కచుఁ డేఁగె ద్వారకన్.

గీ. అంతశశిరేఖ మదనమాయాంధకార, ముద్రితంబులులోచనములు దెఱచి యొ
కింతసేపున కల్లనవింతయగు సు, వర్ణమందిర నిష్కుటవాటిఁ జూచి.

మ. అరయన్ మామకరత్నసంఘటిత సౌధాగార నానామనో
హరభూజాతలతాఫలప్రసవ యుక్తారామముల్ గావు భీ
కర భూభృత్కటకానుషక్త విపినత్సన్మధ్య శృంగార మం
దిరదేశంబని దోఁచుచున్నయది చింతింప న్మనోవీధికిన్

మ. అనఘా మాల్యమణీమయాలయమునం దాళీజనానీత సూ
తనపుష్పాన్విత తల్పమధ్యమున నిద్రింగూరు నన్నెట్టు లి

వ్వనమధ్యంబున శేషమహామహుఁడు దుర్వారసవ్యదోశ్శక్తిఁ జె
శ్చుశోకో యంచతి విస్మితాత్మయయి రాజీవాక్షి నల్దిక్కులన్.

శ. అరయుచుఁ గ్రేవలం గనియె నంగజకాంతశిలీముఖవ్యథా
భరతరళీకృతాత్మ నిజభవ్యతనూ రుచిరత్వవీక్షణా
దరవికచేక్షణాంబుజానిఁ దామరసాప్తసమానతేజు శం
బరరిపురూపశాలి నభిమన్యు సుధీజనమాన్యు ధన్యునిన్.

చ. కనుఁగొని పాదనూపురయుగంబు కటీతటి రత్నమేఖలా
ఘనతరఘంటికల్ మెరయఁ గానసియాడఁగ గబ్బిగుబ్బ పై
గున పట లేచి మేనుమెఱుఁగుల్ గడలొత్తఁ దిపాథరానతా
ననయయి డాఁగె నొక్క తరుణక్రముకావనిజంబు మాటునన్.

చ. పొలతుక యిట్లు పోక పొడుబోదియ మాటున డాఁగి నెమ్మదిం
గలయను రాగ నూత్నలతికల్ నవలత్త నపాంగమాలికల్
బలరిపుపౌత్రి వాననము సైనొరయింపఁగఁ జూడ నొప్పె సు
జ్వలశశి మండలామృతము జాల్గొను వెన్నెలపుల్గులో యనన్.

ఉ. అత్తఱి నాహిడింబయు మహామహనీయ గుణాంబురాశి మే
నత్తఁ గిరీటిసాధ్వి గదియం జనుదెంచి లతాంగి మ్రొక్కఁ ద
ళ్కొత్తెడు భక్తి వారిరువు రొయ్యన బాహుల గ్రుచ్చి యెత్తి యా
జొత్తిలు ప్రేమఁ దేల్చి రతిశోభన వాక్యపరంపరాకృతిన్.

ఉ. నిండినప్రేమ నిట్టులను నీరజలోచన కాసుభద్ర యో
యండజయాన! తావకమనోభిమతంబు ఫలించు పుష్పకో
దండ శరార్తిచేఁ డరఁ దాల్పకుమమ్మ మదీయపుత్రుఁడా
ఖండల పౌత్రుఁడింక నినుఁగైకొను శీఘ్రమకారి సత్కృపన్.

చ. అని ప్రియపూర్వకోక్తుల బలాత్మజ నూరడఁబల్కి నెమ్మిఁ దో
డ్కొని దనుజాధివాసమునకుం జని యచ్చట వారు ముప్పరం
గనలు సుఖాప్తి నుండి రతిగాఢ మనోభవ వేదనా భరం
బున నరుపట్టి కేళివనభూమిఁ జరింపుచు నుండె నంతటన్,

చ. నిరుపమ రత్నకాంతి రమణీయము శౌరిపదాబ్జచిహ్నితం
బురుతర సర్వశోభనసముజ్జ్వలమున్ గురురాజముఖ్య భూ

వరనికరాన్వితంబు నగు ద్వారవతీ పురికేగి యన్నికా
వరకులసార్వభౌముఁడు ససంభ్రమలీల నదృశ్యదేహుఁడై.

శ. అలఘుమణిప్రదీప నికరావృతమార్య పురోహితోక్త మం
గళవచనాభిశోభితము కాహళశంఖ మృదంగవల్లకీ
కలకలనాద మేదురము కాంచనరత్న సమన్వితంబు నా
నాలిఖదనంబు లోనికిరయంబు మెయిన్ జనియాతఁడొక్కెడన్.

సీ. పృథుసైకతనితంబ బింబస్థలీ లంబికచభార రుచులు చీకటులుగ్రమ్మ
మృదులాధరోపరి స్మితచంద్రికాంకూర సుందరాననము పూర్ణేందుఁ దెగడ
శ్రవణాంతలలిత చంచదపాంగ మాలికల్ ఖంజరీటచ్ఛాయఁ గడకుఁద్రోయఁ
గూలంకషోత్తుంగ కుచకుంభయుగళంబు మకరధ్వాంగ విహంగమములనవ్వఁ
గరచరణమధ్య నాసికా గళకపోల, ములు సొబగు నీరజారుణోత్పల మృగేంద్ర
కనకదరదర్పణశ్రీలఁ గడలకొత్త, దనుజనాథుండు సుందరితనువుఁ దాల్చె.

మ. ప్రమదాలోకవతంసమై యతఁడు లేఁబ్రాయంపు నెమ్మేన భ
వ్యమణీ మండిత భూషణాంబర సుగంధా లేపనామ్లాన సూ
నముఖాలంకృతు లుల్లసిల్లఁగఁ దటిన్మాలాభిరామాకృతిన్.
సుమపర్యంకమునన్ వసించె నొక చో శుద్ధాంతమధ్యంబునన్.

వ. అయ్యవసరంబున దుర్యోధనుండు భీష్మద్రోణ కృపాశ్వత్థామ బాహ్లీకసోమదత్త
భూరిశ్రవశ్శకుని దుశ్శాసన కర్ణప్రభృతి నిఖిలరాజబంధు సుధీజనంబులతో నవ
వయోరూప శుభలక్షణలక్షితుండగు లక్షణకుమారు గంధగజేంద్ర స్కంధారూ
ఢుం గావించుకొని భేరీమృదంగ శంఖ కాహళాది మంగళ తూర్యారావంబులతో
రాజమార్గంబునం బరమోత్సాహంబునం జరతేర బలభద్రుండు తత్సమాన వైభవం
బున నెదుర్కొని వైవాహికమంట పాభ్యంతరంబునన్ విడియించిన.

శా. శౌరవ్యక్షితినాయక ప్రభృతిభూకాంతుల్ తత్క్రియాశాస్త్రవై
శారద్యంబున నిందుకోవిదులు గంసద్వేషి ముఖ్యాఖిలా
భీరోత్తంసులుఁ బెండ్లిపెద్దలు ముదావిష్టాభ్ర వైవాహికా
గారశ్రేణివహించి యుత్సవనిరీక్షా తత్పరస్వాంతులై.

మ. తరుణాత్త స్ప్రమదంబు శోభన ముహూర్తధ్యాతృ విద్వజ్జనం
బులయాజ్ఞం జని చెచ్చెలుల్ మణితుని ప్రోత్తుంగ సౌధంబునం

దలతుంబాన్పుపయి న్వసించి యస మాస్త్రానూన బాణవ్యథా
విలకీతిన్నెగులూను కృత్రిమబలా విఘ్నాతవీక్షింపుచున్.

గీ. పలికిరుత్పలాక్షి పరిణయసుముహూర్త, సమయమయ్యె పెండ్లి కొమిరవేగఁ
దోడితెండటంచుఁ గూడినపెద్దలు, సంపవచ్చినార మింపుమెఱసి.

ఉ. రమ్యవివాహవేదికి విరాజితరూపజితేందిరా కుమా
రుమ్రహి భృత్యకుమారునిఁ బురోహితబంధు సుహృజ్జనావళీ
సమ్మతిఁ బెండ్లియాడి పెలుచ న్సురలన్ హవిరన్నభుక్తి దృ
ప్తిమ్మదమొందఁ జేసియు నభీష్టసుఖంబులు గాంతువింకిటన్,

క. అనియుపలాలించి మృగా, క్షిని పర్యంకంబుడించి చెదరినపృథు ల
స్తనహారాంబర కైశిక, ఘనసుమమాల్యములు చక్కఁగావించుటయున్.

సీ. కొదమతుమ్మెదపిండు గదుము కొప్పిమ్ముడిజుట్టు నరవిరుల్ఘుమ్మని పరిమళింప
వెలిదమ్మిరేకుల వెలికెజిమ్మఁగఁజాలుఁ గనుగవ గజ్జల కాంతులీన
నెలతునకల బెడంగు నిరసించుచెక్కుల రవలకమ్మలనిగ్గు లవఘళింప
కసటులేనికడాని పసిఁడిమండలఁగేరు చనుదోయిము త్తెంపు సరులుమెఱయ
నరుణలాక్షారసాంక సుందరపదాబ్జ, యుగళకటకధ్వనులతో సముజ్వలాంగ
దీధితులతోఁ గటీతటీధృతసువర్ణ, వసనదీప్తులతో వచ్చె బిసరుహాక్షి.

గీ. వచ్చి మాయా బలాత్మజ వర్ణనీయ మణిమయ వివాహవేదికా మధ్యఘటిత
యవని కాభ్యంతరమున నధివసించె మిన్నుడిగి వచ్చు క్రొక్కారుమెఱుఁగుపోలె,

మ. అలవైవాహిక కార్యకర్తలు శుభ వ్యాసక్తతన్ ధారుణీ
తల నాథ ప్రియపుత్రిన్ యవని కాంతర్చా సమానాసితో
త్పల దృగ్వక్త్రముఁ జూడుమంచు తెరయెత్తనీ నిర్భరానందకం
దళిత స్వాంతమునన్ గనుంగొనఁగ నాతండంతలోఁ జూడ్కికిన్.

ఉ. మీరినమిట్టగ్రుడ్లు తెలిమీసల మొత్తమునిక్కి వీనులున్
గోరలు దీర్ఘవాలమునుగో ల్పులిచారలుగల్గి ధాత్రిబ
ల్మారును దువ్వఁజన్ బదతలంబున బావురుబిల్లిరూపుతో
వారుచు గోచరించె నదైత్యుఁడు కన్నియరూపుఁ బాయుచున్.

ఉ. త్మ్మవలయేశ నూతికిటుఁ గన్నియరూపు దొలంగి యాఖుభు
గ్భావముతో నిశాచరుఁడు గన్పడ నవ్వరఁ జెంది యిప్పుడీ

బావురుబిల్లి పెద్దమురిపంబున నాపెఁడఁ గట్టఁజూచి నా
రీ వివరంబు మాలిన సుహృజ్జన మంత్రి పురోహితాధికుల్.

క. అని మదిరోయుచు నలశోభన వేదికడగ్గి యవలఁ బరచు నతనిగ
న్గొని పల్కిరి బంధు సుహృజ్జనులరిగెద వెందులగ్న సమయంబయ్యెన్

చ. అనవుఁడు నాతఁడిట్టులను యాదవవంశజుఁడీప్రలంబమ
ర్దను డొకపిల్లి బెంచి ప్రేమదస్థితిఁ బెండిలిఁ జేయఁజూచుచో
మనమున నిచ్చగించిన సమర్థులు పెద్దలు బెండ్లిచాలుపొం
డనరుచిరస్మితాస్యులయి యాతనిపల్కిరివారు వెండియున్.

మ. జనలోక స్తవనీయ భవ్యసుషమాసౌభాగ్య భాగ్యాధివా
సినియై గన్పడు నీవిలాసినియెూ చింతింపకీవిత్తెఱం
గున మార్జాలికయందు శంకగొనఁ నీకున్ వెఱ్ఱియే యమ్మర
మ్మనికేలాని వివాహవేదికకు డాయం దెచ్చి చోనత్తఱిన్.

చ. ఇనుఁడు కరంబుసాచి కదియింపఁగఁ బద్మిని మోముదమ్మి గ్రి
మ్మనను సిగ్గుమంచెడలె మేదురరాగరసంబు బొంగెమో
హన కుచచక్రవాకము లుదారతమించెఁ దినంత మానసం
బునస్మర వేదనాదిమిర ముద్రి దొలంగె సరోజనేత్రికిన్.

సీ. విపులమోహవిదాహ ముపశమించుటకునో శ్యామాధరామృతంబానఁగోరు
వంగశాస్త్ర ప్రణీతౌషధంబనఁ జనో యింతి చన్గప్పురం బెనయదిపురు
దను తాపతిమిరము దరిదెరల్పనో సతీముఖచంద్ర చంద్రికల్ మొనయఁజూచు
సమధికశ్రమబిందు జాలకంబుడుపనో యువిదకమ్మనిటూర్పు లూలయఁదలఁచు
దరళహృదయాదురంత చింతాసిదాఘ, మపనయింపఁ దలఁపునో చపలనయన
చికుర నీల పయోదమాలిక స్పృశింప, నాసపడునప్పురందరజాత్మజుండు.

సీ. మొదల నేత్రసరోజములవసించి పరస్పరాలోకనంబున నచటబాసి
ముఖమండలమున నిమ్ముగఁ బాదుకొని సుధామధురోక్తి కలనసమ్మనికేఁ దొలగి
గబ్బిసిబ్బెపుగుబ్బగవనిండఁగొని నాథుఁడకుఁకఁ జేర్ప నయ్యెక్కవదలి
దృఢనీవిబంధసంస్థితి గాంచి యల్లనవరునికేలంట నయ్యెరవుఁ దొఱఁగి
యొందుడాఁగెనో మందాత్మ మెఱుఁగరాదు, పతియునవలనవలతాంగి నతులరాగ
ఘనరసప్లుతదంపుఁడగలుదలిర్ప, మదనసామ్రాజ్య సంభోగమహిమఁదనిపె.

గీ. నిరతమీరీతి రాజశేఖరుఁడు సతియు, నెడ తెగక కాంత యిష్టసుఖైకనిరతి
వరలసంపద వెలసిరి రాజశేఖ, రుఁడు సతియుఁ బోలె ధీరవర్యులు నుతింప.

మ. అనిమందారమరంద మంజులవచోవ్యాపారలీలన్ సుధా
శనరాట్పౌత్రి వివాహమంగళకథన్ సంప్రీతి నప్పైలస
న్మునివల్పన్ జనమేజయుండు విని సమ్మోదంబుతో నమ్మహా
త్ము నుతించెన్ గరముల్ మొగిడ్చి వినయాస్తోకానులాపంబులన్.

మ. తెరలోఁగ్రమ్మఱఁజూడఁ గన్పడినధాత్రీభృత్సుతేషాపరం
పరవన్ మర్కటపుండరీక మృగరాడ్భల్లూక ముఖ్యాతిభీ
కరజంతుప్రకరాకృతుల్ బొరసి రత్యుగ్రుం డెంతే భయం
బొరయన్ వేబరులైరి పెండ్లికొమరుం డుత్సాహహీనాత్ముఁడై.

ఉ. సారెఁ బసిండిముద్దులవచుంగులు కేళివల జారనంగక
స్థిరమకుటాంగదాది పరిచిహ్నితరత్నరుచుల్ వెలుంగఁ జె
ల్లారసినఁ బూవుదండ లెదమువ్యలలూఁగ గరంబు భీతిచే
బరుగిడనిట్లుఁ గౌరవనృపాలసుతుండటఁ గల్గుకోవిదుల్.

క. చేఁజనినృపాలవరకు, మారుని గేలాడసిపట్టి మరలించినలోఁ
గూర్చినభయమున వడకఁగ ధీరవరుల్ వెన్నుఁజరచ ధృతి దాల్చియటన్.

ఉ. నృపసుతుఁ డిట్లు పలుకఁ దెరయెత్తినమాత్రన యున్న పిల్లరూ
పపుఁగనంగనయ్యె నిపుడారయ వ్యాఘ్రమృగేంద్రభల్లుకా
ద్యపరిమితోగ్రజంతువికృతాకృతులొక్కట దోఁచుచుంటలోఁ
జపలతఁ జెందినాఁడనిది చానయె భూతముగాక నావుసున్.

ఉ. అద్భుతమచ్చకంటులకునైన వహింపఁగరానిపోటుగం
బిచ్చపలాశికింపెసఁగు నిట్టిది లేదు జగత్త్రయంబునం
దెచ్చటఁ దీనిభూతమని యేలవచించెదు నీకుఁబెట్టిలోఁ
గృచ్ఛకొనంగఁ బోలు నినురోయరె? యీకొరగామికెల్లరున్.

గీ. అనుచుఁ దోడ్కొనివచ్చి రాజాధిరాజ, సూనుఁ శోభనవేదికాసీను జేసి
పరిణయోచితకార్యసంభ్రమజనిత, హర్షమిగురొత్తనధికులింపలరుటయును.

మ. స్తనితాఖిలరవంబు బర్వతగుహాసంకాశనాసాపుటం
బును లంబోష్ఠము భీకరాస్యము చతుష్పాత్తుంగకాయంబును

ఘనిశ్వాసములను నిప్పుకల్ గురియ గోరల్గ్రక్కి ప్రాన్ద్రుమం
గనరూపంబు దాలంగి లోకభయదాకారంబునన్ దోఁచుచున్.

ఉ. చరణనఖప్రవారముల సారహిరణ్మయభద్రవేదికా
తరపరిణీతశోభన పదార్థముల న్వెలిజిమ్మ తోరణో
త్కరములు మ్రించి శక్తిజలితాననిర్మితరంగవల్లికల్
గెరలఁగఁదోఁచి యేఁచి పెరిగె న్దివికంట మహోగ్రమూర్తియై.

గీ. అపుడు నరకాంతకుండు సాత్యకినిఁ జూచి, వలికెనల్లన మధురసంభాషణములఁ
గడిమిగలభీమసేనసూనుఁడు ఘటోత్క, చాఖ్యుఁ డితఁడనిదరహాసితాస్యుఁ డగుచు.

ఉ. అంతఁ గురుక్షమాతలవరాభ్రమునీ తనయాది మేదినీ
కాంతులఁ జూచి యచ్చెరువుగైకొని బాణకృపాణి కాగడా
కుంతధనుర్ధరీణులయి ఘోరనిశాటుఁడు వీనిమ
ర్దింతమటంచుఁ జేరిరుదరీకృతరోషకషాయితాక్షులై.

మ. స్ఫురితజ్యారవభిన్నదిక్కుహరులై పుంఖానుపుంఖంబుగా
శరజాలంబులఁ గప్పఁజొచ్చిన తఁడలక్ష్యస్ఫూర్తి నంతంబరో
దరమార్గంబున కేగి ప్రేంఖదశనిధ్వానంబుతో దుశ్శిలా
తరుమేదోరుధిరాస్థిఖండము లుదాత్తప్రౌఢి వర్షింపగన్.

శా. మేదశ్శోణితమాంసశల్యపటలీమిశ్రంబులై సర్వధా
త్రీధారవ్రజము ల్సహస్రజ్వలదఘ్నిలసన్మహాశోభనా
పాదిశ్రీకరవస్తుజాలములు భీభత్సస్థితిం జెందినాలో
దుర్యోధనుఁ డర్కనూనుఁగని పల్కెన్విస్మితస్వాంతుఁడై.

మ. మొదలన్ భీష్ముఁడు కుంభజుండును ననుంబోధించి రీపెండ్లి సె
ల్లదు మానందగుపంచుఁ నప్పుడు తదాలాపంబు లాలింప నె
ట్టిదపున్నాలములయ్యె వీనులకు వింటే యిప్పుడీ యొక్కరుం
డిది వశారాతి జయింపనోపమని బుద్ధిం దోఁచె నూతాత్మజా.

చ. పరిణయకార్యభంగదశ పాటిలఁ బాటిలుగాని సర్వభూ
వరపరివేష్టితుండనయి వచ్చి యొకానొక దైత్యమాత్రుచేఁ
బరిభవమొందిపోయిన ప్రపంచమునందపకీర్తి గాదె నీ
గురుభుజశక్తి వీని ధరఁగూల్చి ప్రమోదముఁ బూన్పఁగాదగున్.

గీ. హరిసుభద్రఁ బట్టి కాత్మజునొసంగక, యిటులఁదలఁచెననుచుఁ గుటిలవృత్తిఁ
గృష్ణుఁడిట్టిమాయ సృజియించెఁగాబోలు, ననుచుఁదోచినదియ మనసులోన.

చ. అనుపనతంబు బల్కి మనుజాధ్యధనుర్మఖ సాధనావళుల్
గొని యెదిరించి కయ్యమునకుం గమకించినవానితోడ మా
రొగ్గనఁదగుగాక చూడ్కికల కగోచరుఁడై వినువీధినున్న దై
త్యునిఁబరిమార్ప నెంత బలయుక్తునకైన నసాధ్యమారయన్.

గీ. శిలలు బలుఁబురుధిరంబు జొట్టులెముక, లొక్కమొగిసైనికులమీఁదఁ బెక్కుగతులఁ
గురియుచుండఁగ మాన్ప నెవ్వరితరంబు, జిచ్చుపైరాగ నలవిరొ చేతగ్రిమ్మ.

ఉ. ఆసమయంబునం బరిణయాగతబంధుయదూద్వహుల్ బరి
శ్రాసవిషణ్ణులౌట నతిదారుణశల్య శిలాద్రిరక్తధా
రాసముదగ్రవృష్టి కిమురక్షణదాచరవైరి యొయ్యనన్
డాసి హలాయుధుండు ప్రకటప్రియ భాషలతోడనిట్లనున్.

ఉ. ఏతరిద్వారకన్ బొరయ విట్టిజనప్రళయాతి భీకరో
త్పాతములిప్పుడేమిటికతంబునఁబుట్టె వివాహసంభ్రమా
యాతజనాళికార్తిదములై మధుసూదనసర్వలోక వి
ఖ్యాతుఁడవీవెఱుంగనిది గల్గునె యెయ్యదినాకుఁజెప్పుమా.

చ. అనుటయు నాతఁడిట్టులను నగ్రజుతోడ ఘటోత్కచాఖ్యదై
త్యునిప్రబలంపు మాయల వితోయదగర్భగతుం
డనిమిషయక్షరాక్షసులకైన నజేయుఁడు వాఁడు కౌరవా
వనిపతిసైనికుల్ దొడరి వానిజయింపఁగఁజాల రెమ్మెయిన్.

మ. ప్రకటాత్యద్భుతమాయ నాయనిమిష ప్రత్యర్థియుష్మత్కుమా
రిక గొంచేగి తదీయ సుందరతను శ్రీధాల్చి కౌరవ్యసై
నికులన్ బెట్టలయించె దీనికి మదిం జింతింపఁగా నేల ధా
త్రికృత్యం బెట్లటుగాక వేరొక తెఱంగేకా విచారింపగన్.

క. నా విని యతఁ డిట్లను మనకీ విపులాపదదొలఁగు నెత్తెఱంగున రా
జీవాంబకయన నబ్బలదేవునకుంబల్కె దేవదేవుఁడు ప్రేమన్

ఉ. ధీవిశదాత్మ యస్మదుపదేశవిధానముపథ్యమైవినం
గావల తేఁకెఁ జెప్పెద జగద్భజనీయతనూవయఃకళా

భావజుఁడైన యర్జునుని పట్టికి నాత్మజనిత్తునన్ ప్రతి
జ్ఞా వచనంబు పల్కెమది సమ్మతి వానికి నాలకింపగన్.

గీ. దాన నుత్పాతములడంగుఁగాని శూర కులుల గురుసైనికాధ్యులబలిమికలిమి
సరకుగొనఁడే యుపాయంబు సాఁగ దిదియ తక్క నతఁడుగ్రబలశాలి నిక్కమనిన

క. మును నీ చెప్పినమాటలు విననొల్లని కతన నిట్టివింత లొదవె న
ర్జున సుతునకు సుతఁబరిణయ మొనరించెద నింక మాన్పు ముత్పాతములన్.

గీ. అనిన నెగ్గెత్తి కంసారి యనిలజాత్మ నందనునిగూర్చి పలుకు పురందరజకు
మారునకు సిరి ప్రతిసమ్మదమెలర్ప బరిణయ మొనర్చు నిక్కమిప్పలుకునమ్ము.

చ. అని యిటులం బయోధర మహాధ్వనిఁ బల్కెఁ దదీయవాక్యముల్
విని యవిశౌరిపల్కులని వేమరు సమ్మదితాంతరంగుఁడై
చనియెనిశాటుఁ డంత మహిజాత శిలాక్షతజాస్థి వృష్టియిం
కిన బ్రతు కాసలిక్కఁ గలిగెన్ మనకంచు నృపాల సైనికుల్.

వ. పెక్కువిధంబులఁ దలంచుచుండ దుర్యోధనుండు, భీష్మ, ద్రోణ, కృపాశ్వత్థామ ప్రభృతి యోధవర్గంబుఁ గూర్చికొని కరితురగాది చతురంగబలములతో విఫలమనో రథుండై లజ్జాభరంబునఁ గరినగరంబునకరిగె మఱియు హైడింబుండు నిజనివాసంబు నకుంజని తద్వృత్తాంతంబు హిడింబా సుభద్రలకునభిమన్యునకును సవిస్తరంబు గాఁ దెలిపిన వారలు సంతసిల్లి సుఖంబొందిరంత

ఉ. ఒకపలలాశియుద్ధతికినోడినదీసుతకుంభజాదిసై
నికతతితోడ విశ్వధరణీప్రభుఁడక్కురువంశమౌళి పౌ
రికిటుల పోయెఁగోరిక ఫలించునె దైవముతోడుగామిరే
రికినని క్రమ్మఱన్ బలుడరిందముఁ దమ్మునిడాసి యిట్లనున్.

గీ. కన్య సౌజన్యభువనైకమాన్యపాత్ర, తనయునకు ఖ్యాతనయునకు జనమువొగడఁ
బరిణయమొనర్పకితర సంబంధమునకు, నిచ్చగించిన మురహారయింతపుట్టె.

మ. ప్రతికూలించిన దైవ మెవ్వరికిఁ గార్యం బెట్లుసిద్ధించునా
దుతలంపట్టిదియయ్యె శోధనములొందుంగాదె యుష్మత్సమా
ర్జితసంకల్పమునన్ జగంబులకునిర్విఘ్నంబులై చిత్తవృ
త్తి తెఱంగెట్టిదొ యట్లొనర్పుమనఁ బ్రీతిన్ శౌరి దానిట్లనున్.

చ. తనకొమరున్ సురూపనిధి ధన్యవధూకులమాన్యఁ గన్యఁగూ
ర్పనొరునకిత్తునంచు బహుభంగుల నీవు వచించుచో శుభ

ద్రీనయపరోక్తి నీమదిమరల్ప సమర్థతశేమి గొందలం
బునతనయుండు దానుఁ జనఁబోలు ఘటోత్కచుఁడుండు కానకున్.

చ. జలధులలో సుధాంబునిధి చందమునన్ భువనప్రసిద్ధిచే
నిలయదువంశమింపెసఁగు నిట్టికులంబున సంభవించి దో
ర్బలచిరకీర్తి సంపదలఁ బ్రస్తుతిగాంచినవారమాట కే
వల ముచితంబు నీతిపథవర్తనమున్ మనకెన్ని భంగులన్.

ఉ. కావున జాగుసేయపనిగాదు హలాంకఘటోత్కచాఖ్య ర
క్షోవనవాటిఁ గష్టదశఁ గుందుచు శాకఫలోపహారదీ
క్షావిధినున్నవారి సరసంపు మృదూక్తులఁ గారవించి తో
డ్తేవలయున్ సుభద్రయువతీమణిఁ దత్తనయున్ శుభోదయున్.

చ. హరియిటులాడి కాంచనమయంబై మేరునగంబనామనో
హరకురువిందరత్న చపలాంశుధృతిన్ శరదంబనాఁగరం
బరదుఘటింపఁ జాలిన శతాంగమునన్ వసియించి వారలి
ర్వురుఁజని రన్నిశాచరవరుండు ఘటోత్కచుఁడుండు కానకున్.

మ. తపనీయద్యుతులాశలంబొరయ రత్నచ్ఛాయ లబ్జాప్తుతో
రపు కెంజాయల నావరింపఁ దురగగ్రైవేయ ఘంటానినా
ద పరిస్ఫూర్తి వనీమృగావళి భయోత్కంపంబునంబొంద వే
గపుయానంబునవచ్చు తేరుఁగని రక్షస్స్వామి దౌదవ్వులన్

చ. హరునకుఁ దొల్లి విల్లయి సురాసురులెన్న జయంబొసంగి త
ద్గురుకృపనాత్మ పాదములకున్ గమనక్షితిగల్గునట్లుగా
వరమువహించి నల్దెసల వర్తిలవచ్చిన కాంచనక్ష్మా
ధరమను శంకఁ బూని యలదైత్యుఁడు సారెకుఁ జూచుచు న్వెసన్.

మ. అలఘుశ్రీకరచేతనోజ్వలదవశ్యాయాసిత క్ష్మాధరం
బులపోలెం దగు రామకృష్ణులనగ ప్రోత్తుంగ నానావిని
ర్మలరత్నాంక శతాంగసీమఁ గని చేరంబోయి భక్తిం గృతాం
జలియై కన్గవసమ్మదాశ్రు సలిలాసారంబు తోరంబుగన్.

ఉ. అంతసగౌరవంబుగ నిశాటుఁడు దోడ్కొనిరాఁ దదీయసౌ
ధాంతికసీమఁ దేరుడిగి సాగ్రజుఁడై యతఁడున్న హేమపీ

ఠాంతరవాసియై కడుఁబ్రియంబు మెయిన్ విలసిల్లెవాదయా
స్వాంతుఁడు భక్తమానస నిశాంతుఁడు కంసకృతాంతుఁ డర్తిగన్.

గీ. అహ్నపూజావిధుల నాపదయాసుధాంబు, ధులహరి విధులనలరించి యలవరించి
గురునిగురుబిడసుకీర్తి శరదమూర్తి, గుశలమారసి మఱియు వాక్రుచ్చెనిట్లు.

ఉ. వీఁడొక దైత్యమాత్రుఁడని వేఱుగఁ జూడక కూర్మిపెంపునన్
మూఁడుజగంబులేలు శుభమూర్తి మదీయ గృహంబులోనికిన్
నేఁడరుదేర నీవు మదినిండినకోర్కె ఫలించె నాసిరుల్
పోడిమిఁ గాంచె శూరకులభూషణ నిన్నునుతింపనేర్తునే.

ఉ. చండబలోన్నతి న్మెఱసి సాధుజనాళికిఁ గీడొనర్చు ను
ద్దండ ఖలప్రకాండము మదంబుడపన్ శ్రితమండలాపదల్
ఖండనఖండ రూపరుచి లీలమెయి న్నృహరిఁ దోఁచు నాదివి
ష్ణుండవుగాక నీవు మనుజుండవె వృష్ణికులప్రదీపకా.

ఉ. ఎవ్వనిచే సృజింపఁబడు నీజగమంతయుఁ బెంపుగాంచుఁ దా
నెవ్వనిచే నశించుఁ దుది నెవ్వనిచే దృటికాలమాత్రలో
నెవ్వఁగఁ దీరు నెవ్వని యనింద్యకథల్ కరమానురక్తి వా
క్రువ్వనతండవీవ యదుకుంజర కంజదళాయతేక్షణా.

సీ. దురితదుస్తరరుజాహరణౌషధీలత శంకాకళంకభుజంగనకులి
జననజరామృత్యు సానుమచ్ఛతకోటి దారిద్ర్యవిటపి కుఠారధార
యమితసంతాప సంతమస ప్రదీపిక హృదయశోకదవాగ్ని వృష్టిధార
కామాదిరిపువిహంగమ వాగురాబంధ మజ్ఞానమాద్యద్ద్విపాంకుశంబు
దివ్యమానివితాన సంసేవ్యమాన, మాననీయ భవత్పద ధ్యాననిఘ్న
కంసవిధ్వంస నిఖిలలోకప్రశంస, దివిజచేతోరి రంసయాదవవతంస.

చ. శకటముఁ గూల్చి బాలకయి శైలమునెత్తితి కంసుజంపి తిం
తికొఱకు వేల్పుమ్రానిలకుఁ దెచ్చితి నెల్లనృపాలకోటిఁ బో
రికిఁ దొలగించి రుక్మిణి వరించితి వైపినవహ్ని మ్రింగితే
రికిఁ దరమిట్టిచెయ్వు లొనరింపఁగ నీకతగు న్మురాంతకా.

మ. శ్రుతిశాస్త్రోక్తుల నెన్నరానియవియై సొంపొందు నీలోక వి
శ్రుతకళ్యాణగుణంబులెన్న నసమర్థుల్ మాదృశుల్ చుమ్ము హా

ర్పితి జాంభశ్చరకాళీ ఘోరగఘణా రంగాంతరానర్తితాం
ఘ్రితులాకోటి ఝణంఝణం నినదసాంద్రీభూతహార్దోదయా.

గీ. ద్రిమదరసమొంద మందార కుసుమమరంద, మధురిమధురీణవచన సంభావనమునఁ
దేల్చి వసుదేవసుతుని సుధీజనాళి, సుతుని శౌర్యవైభవోన్నతినినిట్లు.

వ. మఱియు హిడింబానందనుండు మీరలిర్వురిచ్చోటికి విచ్చేసినకార్యంబెద్ది యాన
తిండని విన్నవించిన నమ్ముకుందుండిట్లనియె.

గీ. అనఁగుఁదోడు సుభద్ర భవ్యతరగుణ సముద్ర తత్కుమారుండు సంపూర్ణబలవి
జితకుమారుండు కాంతిరాజీవమిత్రుఁ డతులచారిత్రుఁ డభిమన్యుఁ డతిశయిల్లు.

గీ. ఆయసమబాణ తుల్యకళ్యాణమూర్తి, కాత్మతనూజాత రతిసమానాంగిఁ బెండ్లి
సేయఁగలవాఁడనని యాడెఁ జిరుతనాఁడ యురతరామోదమున సీరియొరులువినఁగ.

వ. అంత.

క. తనతనయునకుద్వాహం, బొనరించుతలంపునను సుయోధనుఁడు సుధీ
జన మనిచి కన్యనడిగిం, చిన హరియొడఁబడుట యెఱిఁగి చెందినవగతోన్.

క. అగ్రజుఁడాసి సుభద్రస, మగ్రామోదమున నీకుమారకునకుఁ బా
ణిగ్రహ మొనర్తుశోభన, విగ్రహ శశిరేఖననుమ విబుధులుమెచ్చన్.

చ. పలికితిగాదె మున్నిపుడు భావమునం దొరుఁగూర్పగాసుతం
దలఁచుటపాడిగాదెచట ధార్మికు లిప్పనికియ్యకొండ్రె యం
చలికులవేణి తా సవినయప్రియయోక్తుల కల్మిదూరినం
బెలుచ బలుండు మార్మొగముఁ బెట్టిన ఖిన్నతఁజెంది కుందుచున్

ఉ. అచ్చటనుండరోసి తనయాన్వితయై నడిరేయిఁగానకు
న్వచ్చిత్వదీయ మందిరమున న్వసియించిన చొప్పెఱింగియే
మచ్చపలాక్షి కోర్కెయెటు లట్టులచేయుతలంపుఁ బూనివే
వచ్చినవారమంచు మురవైరివచింప ఘటోత్కచుండటన్.

చ. తనజననీసమీపమునఁ దద్దయుఁ బుణ్యకథానులాప చిం
తనపరతం బ్రవర్తిలు సుధాకర బింబముఖి న్సుభద్ర ధ
ర్మనిరతు రూపమాన్యు నభిమన్యునిఁ దోడ్కొనివచ్చి సమ్మదం
బునబలరామకేశవుల మ్రోల వసింపఁగఁ జేయనత్తఱిన్.

చ. రణరిపురాడ్వితా నభిదురప్రతిమాన శిలీముఖావళిం
దృణకణలీలఁజూచు బలుదిట్ట పురందర పౌత్రుఁడజ్జమా

ర్గణసుమబాణ వేదనలఁగ్రాఁగి కృశించినవాఁడుఁ జూచితే
ప్రణుతబలాఢ్య ! యంచు బలరామున కమ్మురవైరి తెల్పినన్.

మ. దరహాసస్ఫురితాననాబ్జుఁడగుచుం దాలాంకుఁడు ద్వేలరా
గరసాప్తిన్ సహజాతనూజాతకలంక శ్రీవయస్సౌకుమా
ర్యరమానందనుఁ గేల్గవందిగిచి యంకాగ్రంబునం దేల్చి సా
దరసల్లాప కలాపలీలమెయిఁ జేతఃప్రీతిఁ గావించుచున్.

మ. జగతీస్తవ్యచరిత్ర భవ్యసుషమా సౌభాగ్య వన్మూర్తి భ
ద్రగుణోన్నద్ర సుభద్రఁ గాంచిపలికెన్ రాముండు నీవర్ధరా
త్రిఁగుమారుంగొని కాననక్షితికి నేతేరంగ నాయంబుగా
దిరుగుంబోఁడి యెఱుంగమిం జనువుచే నేమంటినో దానికై.

చ. నలినదళాక్షి నీమనమునంగల చందమెఱుంగగోరినిన్
జులకనిమాటలన్ మనసు నొవ్వఁగనాడితి నింతెకాని నీ
వలుకవహింపకమ్మ వినుమాత్మజ నీసుతుఁగూర్పకంత వెం
గలివోకా యన్యునిన్ వరునిగాఁదలఁపన్ బుధులీసడింపఁగన్.

చ. హరికిఁ బ్రియంబుగానిపని యయ్యజుఁడైన ఘటింపజాలఁడు
ర్వరనిదినిశ్చయంబు కురురాజకుమారిక వేఁడఁ బంప సో
దరి ! ప్రియశిష్యుఁడౌటతఁడు దానికొడంబడినాఁడ నింత క
ష్పరిణయకార్యసంపదకుఁ బాల్పడిరెం దుదిభంగమెంతయున్.

చ. అనిమతిసీరియిట్లనుఁ బ్రియంబున నాపలుకాలకించి ప
ద్మనయన ! కీర్తిధన్యుఁడభిమన్యుఁడు నీవును ద్వారకాపురం
బున కరుదేరఁగావలయుఁ బోదములెండనునంత కంసమ
ర్దనుఁడను నీమదింగనలు దక్కెయొడంబడుమమ్మ దీనికిన్.

ఉ. నావినియింతి యిట్లనుజనార్దన సంపదపోయి పుట్టినిల్
రావలదేమువచ్చుటయు లాఘవమౌపయిసీరి బంధుమి
త్రావళివింతనుండఁ గనవాదరభాషలఁ జుల్కసేయనే
నీవనికిన్ ఘటోత్కచుని యింటికివచ్చితి మేనుగావఁగన్.

ఉ. ద్రోవది యేపురమ్ ప్రబల దోర్బలశాలులనాత్మభర్తలం
గేవల భక్తిమైఁగొలిచి ఖేదముఁబ్రైచి వనోపహారతి

ష్టావిధిఁ గాలముం గడపఁ గాఁ జనియెన్నటు లుండ రాదె నా
కావెరవొప్ప దేకడుఁ బ్రియంబది నీదయ గల్గు నంతకున్.

ఉ. నీకొమరుండ కాని రమణీకలభూషణ మాత్మ పుత్త్రికిన్
లోకములోవరుండు ప్రబలుండిఁక లేఁడె యటన్న యన్నయ
స్తోకమనీష మామకనుతున్ వరుఁగా నతఁడెట్లు సేయునే
లాకమలాక్షి యీకపటలాలన భాషలు నాకుఁ బ్రీతియే.

చ. మనుపితృసోదరాది జనముల్ గనఁగాఁ గడువంచితాత్ములై
వనికరుదెంచి యే మగుడివచ్చిన యచ్చటి బంధులెల్ల మ
న్ననఁ గనుగొందురే ననుజనార్దన యెచ్చటనుండి యేమి శో
భనగుణశాలియైన బలభద్రుని యింతటికూర్మి చాలదే.

చ. అనుడు ముకుందుఁ డిట్లనియె నయ్యలివేణికి నీప్రలంబమ
ర్దనుఁడనఘాత్ముఁ డగ్రజుఁడు దైవసమానుఁడు తండ్రియట్లు కా
మనలకుఁ గావునంగనలు మాని ప్రశాంతివహింపు మానసం
బుననిఁక నీకు నెల్ల శుభముల్ సమకూడుఁ దదీయ సత్కృపన్.

మ. అనిపల్కన్ మురవైరికామిని యనుక్తాలాపయై యానతా
ననపంకేరుహయై కుచోపరితలన్యస్తాంశు కామృష్టలో
చనబాష్పోదకయై సమీరవిచలచ్చంచల్లతాభ్రాంతికృ
త్తనుయష్టి ప్రథమానయై యొనరఁగాఁ దాలాంకుఁ డత్యాదృతిన్.

ఉ. గద్దియడిగ్గి కేల చిబుకంబు గ్రహించి మదీయవాక్యసం
పద్దళనంబొనర్పకుము మానవతీమణి నీకు శౌరికిం
బెద్దనుకిన్క మార్గముపెట్టక యీయుపగాధమోర్చి నీ
ముద్దులపట్టి నల్లగరమున్ ననుఁజూడు కృపార్ద్రచిత్తవై.

గీ అనుచు సంప్రార్థనోక్తుల నసితవసనుఁ, డళిచికురఁ దేర్పఁగాఁ దదీయాననంబు
పొలిచె దరహాసలక్ష్మీసంపూర్ణపూర్ణి, మావిరాజితరాజబింబంబువోలె.

ఉ. కేశవుఁడంత హేమమణికీర్ణశతాంగతలంబునన్ సుభ
ద్రాశశిరేఖలన్ నిలిపి దానవమాళి ఘటోత్కచుండు పం
చాశుగరూపశాలి విజయాత్మజుఁడన్నయుఁ దాను మేరుసం
కాశరథంబునందు నెసకం బెసఁగన్ వసియించి వేడుకన్.

మ. ప్రకటభ్రూవిహారి చాపభూషణ తటిత్పాళి ప్రభాశ్రీలభ
వ్యకరాత్మాంగ విలాసలక్ష్మియుప కంఠాహార్య శృంగాగ్రబ
ర్హికలాపంబుల కంబుద భ్రమదగానే తెంచె వేవేగయా
లికి సమ్మోదమెలర్చు శూరకులవర్ధిష్ణుండు కృష్ణుండొగిన్.

మ. బలకృష్ణుల్ చని యాత్మసోదరిని సౌభద్రిం దటిద్దీప్తిని
ర్మలదేహన్ శశిరేఖఁ గాంచనమణి ప్రాంచద్రథాసీనతన్
వెలయంజేసి మరుజ్జవాప్తి నిదిగో విచ్చేయుచున్నారలు
జ్జ్వలులై యంచు వచించువేత్రిజనవాగ్వైచిత్రికిన్ మెచ్చుచున్.

శా. భాస్వత్కౌతుకలీలవృష్ణివిభుఁ డాప్తశ్రేణితో భూరితూ
ర్యస్వానంబులతో నెదుర్కొని శుభైకాయత్త విద్వద్వచ
శ్శ్రీస్వారాజ్యవిభూతి మందిరముఁ జేర్చె న్వారలన్ శూరవం
శస్వామిత్వరమాధురంధరుల నాశల్ ముట్టవందిస్తుతుల్.

వ. అనంతరంబ.

శా. అభ్రోత్తుంగ సువర్ణసౌధమున నధ్యాసీనులై శుభ్రకీ
ర్తిభ్రాజిష్ణులు రామకృష్ణులు వయశ్శ్రీరూపలావణ్యవ
త్సుభ్రూలోకమణిం గుమారి శుభవస్తుశ్రేణిఁ గైసేయఁ బ్రాం
తభ్రామ్యత్పరిచారికాంగనలకుద్యత్ప్రీతిమైఁ దెల్పఁగన్.

చ. వెలఁదులు రమ్మటంచు నళివేణిక కేల్ దమకేలఁ బూని చెం
తల నొక సారహీరమణిధామ సముజ్జ్వల పీఠిఁ జేర్చి మాం
గలిక సుగీతికాయుతముగా నుదుటం బ్రశుభారుణాక్షతం
బులిడి ముదంబున న్మెఱుఁగు ముత్తెపుటారతులెత్తి రత్తఱిన్.

క. సుమనస్స్నేహము గైకొని, సుమనస్స్నేహమున నొక్క సుదతి తలంటెన్
భ్రమరీతులకచకుచ సం, భ్రమరీతులఁ బాణికటకరవము సెలంగన్.

గీ. సారఘనసారకాశ్మీరసంకుమదప, టీరరసమున నలుఁగుఁ బెట్టిరి నెలంత
లకుటిలకుంతలకు మనోహర్షమునను, హేమమయవల్లికిని మెఱుంగిడినకరణి.

ఉ. చామరయొకర్తు నూత్ననఖజాలమున న్లతకూనవెంట్రుకల్
ప్రామినచూ నెరిగ్గు పయిపైసడలించి కరాబ్జమెత్తి గం
ధామలకంబుఁ బెట్టె నొకయంగన కేవల శాతకుంభకుం
భామలసౌరభోద్ధకములార్చె మదద్విపరాజయానకున్.

చ. ఒకయరవిందగంధి తడియొత్తెసెయిల్ లతకూనయొత్తు కం
చుకమలరించెఁ గజ్జలము సోఁగకనుంగవఁ దీర్చెనొర్తు బా
లికయలదెం బటీరమొకలేమ కటీతటిఁ బూసెఁ గొంచనాం
శుకమొకబోటి పూసరులుచుట్టెఁ గచాళినొకర్తు చెల్వకున్.

శా. ఆలోలేక్షణ పాల్పెసంగె మణిదీప్తామూల్య కళ్యాణభూ
షాలంకార సమేతయై కటితటిన్యాలంబి సౌవర్ణర
క్తేలపాత్రించితయై దృగుత్సవతర శ్రీకృత్తనూరూపరే
ఖాలావణ్యసమగ్రయై భవన సాక్షాల్లక్ష్మి యోనాఁగడున్.

సీ. కమనీయతపనీయకలశాన్వితము భవ్యగారుత్మత ద్వారతోరణంబు
ఘనగంధతైలభాజనదీపికావృతమురుతరాగరుధూప సురచిరంబు
యంత్రపాంచాలికావ్యజనానిలమనోజ్ఞమతిచిత్రపటవితానైకనభము
ఘనసారకదళికా కలితహీరస్తంభమలఘుగంధరజస్సమాహితంబు
శుక్తిభవరంగవల్లికాసురుచిరంబు, కుహితపరిఫుల్లమల్లికామాలికాని
కాయలా మజ్జికోన్నతకాయమాన, మునునగుచునొప్పె నప్పురిజనముపొగడ.

మ. ఘనపన్నీరకృతాభిషిక్తయును దృక్కౌతూహలాపాదినూ
తన చిత్రాంబరయున్సకుంకుమ హరిద్రాసాంక వామోదయుం
గనదమ్లానసుమస్రగన్వితయునై కన్పట్టెనానవ్యశో
భనగేహేందిర యప్పురందర పురీభాగ్యోన్నతిం గేరుచున్.

మ. తగవెన్నుండఖిలాప్తబంధుతతితో ధాత్రీసురశ్రేణియసీ
జగతీస్తవ్యశుభాంక గీతికలతో శంఖాదితూర్యప్రభే
దగభీరధ్వనితో యశోధను సుభద్రామానినీ సూనుగం
ధగజారూఢునిఁ జేసెఁ బెండ్లికొమరుంగావించి హర్షంబునన్,

వ. అంత.

చ. కరమనురాగయుక్తి మును గాదనఁ గూడిన పద్మినీపరం
పరలవియోగఖిన్నతకుఁ జాలొనరించి యనంతరంబునం
జరమదిగంగనావరణసంజనిత ప్రకటానురాగ భా
స్వరహృదయుండుబోలె దివసప్రభుఁడేఁగెద దంతికోరికిన్.

గీ. సమయహరిమాళి బర్హిపింఛప్రదీప్తు, ళన దిగంతరముల నిరులావరించె
గగనలక్ష్మీకుచాగ్రముక్తాకదంబ, కములనఁగ నింగినుడు సముత్కరము లెసఁగె.

ఉ. అలఘుదినేంద్రసాంద్రకిరణాళివిఘాతము లార్తి నింపగాఁ
గలఁగి దురంతవేదనలఁ గ్రాగెడు కైరవినీ చకోరమం
డలిహృదయాతితాప హరణప్రవణామల చంద్రికారసము
జ్జ్వలుఁడు విశుత్స్ఫటికపణశంఖమనన్ శశిదోఁచెఁ దూర్పునన్.

వ. అంతసార ఘనసారాగరు మృగమదసుగంధ వివిధకుసుమ నిసర కదళికా నారికే
ళ ఖర్జూరాదిఫల కుంకుమ హరిద్రాగంధరజస్తాంబూల జాంబూనదాభరణాదివ
స్తుభరిత భర్మభాజనంబులఁ గరతలంబులఁ బూని నూతనవివాహగీతికాద్యోతమాన ము
ఖాంభోజాతమగు పుణ్యపురంధ్రీజాతంబిరుకెలంకులనడవ శంఖకాహళవంశ వీణా
మృదంగ భేరీప్రముఖహృద్య నానావిధతూర్యవాద్యఘోషంబు హరిదంతిదంతి
శ్రవణపుటపాటనంబుగావింప నెడనెడ వందిమాగధపాఠక పరిపఠిత వంశపారం
పరంబులం బురశ్రీనలంకరింప నభంగమృదంగ ధిమిధిమిధ్వానంబులతోఁ బురోభా
గంబున విచిత్రలాస్య కళావిలాసంబులు జూపు వారకమలాస్యల వయోరూపలావ
ణ్యంబు లచ్చెరలకు మెచ్చుఁ బుట్టింప నందంద నభినందించు విద్వత్కవి గాయక
యాచక వ్రాతంబునకు మణిభూషావితాన పరిధానంబులొసంగు సామంతనృపుల
యౌదార్యంబునకు సుపర్వాగంబ మందమందాక్షంబు దాల్ప నంతంత యంత్రపాం
చాలికా కరతలదోధూయమాన విశాలవ్యజనాల సమరుత్పోతంబులు సకలజనత
నూద్గతఘర్మజలలవంబులపనయింప నిరుదెసలంగుల మార్గమర్యాదానుశాసనో
ద్దండధరహుంకారంబు పరిణయసంభ్రమ నిరీక్షణాయాత పౌరజనంబులకు సంక్షో
చంబొనరింపఁ గరదీపికాసహస్రంబులు వెలుంగ ననన్యసామాన్యవైభవంబున రా
జమార్గంబునఁ జనుదెంచుసమయంబున హలధరుండు యదువృష్ణిభోజాంధకాది బం
ధుజన సమన్వితుండై తత్సమానసంపద నెదుర్కొనుటయు.

మ. హరియీరీతిని నాప్తబంధువులతో సాభీరకన్యాజనం
బులతో మంగళతూర్యరావములతో భూషావిశేషాంబరా
దులతో నప్పుడెదుర్కొనం నృపసుధాంధోరాజ సూనుండు త
న్నిలయద్వారమునన్ గజంబుడిగి వందిశ్రేణి గీర్తింపఁగన్.

ఉ. పలుమరుచూరెలందొలఁగు చాయుమటందు సువర్ణవేత్రిమం
డలమదలింప నంతికజనంబుల రత్నకిరీటహారకుం
డలకటకద్యుతుల్ నలుగడం బ్రసరింప నతండు వచ్చెను
త్కలిక వివాహమంగళపదార్థ పరిష్కరణైకవేదికిన్.

గీ. అంతట సువర్ణసూత్ర రత్నాంకపీఠి, మధుమథను నాజ్ఞ వశిమున్యుఁ డధివసించె
నపుడు బొలుపొందెఁ గనుపండువగుచు జాత, రూపగిరిశృంగసంగతదుర్వుఁడుఁబోలె

మ. అనఘామూల్య సువర్ణకుంభకుచయై పారించన్నిజాగ్రిజ్జలో
చనయై మౌక్తికరంగవల్లి సముదంచద్దామయై సౌరభో
ద్ఘనకాలాగరుధూప ధూమకచబంధస్ఫీతయై యవ్విను
తవైవాహికవేది తెల్పె గృహపద్మాక్షీల నమ్మేటికిన్.

గీ. మానితాతనురుచిరమా మహితమూర్తి, మామహితమూఁది పెండ్లికొమరునకు నభి
రామతనురూపజిత పుష్పతోమరునకు, భవ్యదధియుక్త మధుమధుపర్కమొసఁగె.

మ. ననవిలుకాఁడు మదిన్వసించి బొమవింటన్ జక్కఁగా నెక్కొన
ర్చి నిశాతాంబకపాళి నాచపలదృష్టుల్ పర్వఁగూలంకష
స్తనభారమ్మునఁ గౌనుఁదీవఁ దలఁక న్దన్వీలలామంబు వ
చ్చెనిజాంఘ్రి స్థగితాబ్జరాగమణి మంజీరారవంబొప్పఁగన్.

చ. అనుపమశక్రనీలనిచయద్యుతి మద్గ్రహరాజినుండి జీ
వనధరవర్గము న్వెడలి వచ్చినశంపయవోలె వచ్చి యి
ట్లనఘసతీకరోన్నమితయై శశిరేఖ తదుత్సవావలో
కనజనలోచనోత్పల వికాసరమాప్రద యయ్యెనయ్యెడన్.

ఉ. కీరసువాణి నెన్నడుము కేసరి కేసరియౌనువిస్ఫుర
న్నీరజపత్రముల్ వెలఁది నేత్రములంగన మైమెఱుంగు క్రొ
క్కారుమెఱుంగు పైదలి నిగారఁపుఁజూపులు మారుదూపులౌ
రౌర! యటంచుఁ బెండ్లికొమరాలి నుతించిరి తత్సభాసదుల్

చ. అకలుషమానసార్య రచితానుమతిం బరమానురక్తి మ
చ్చకితమృగేక్షణా తిలకజాలకముల్ తెరయెత్తి యమ్మహీ
పకుల శిరోవిభూషణము పైదలి డాయఁగఁ దెచ్చె నంతసా
యకమణిమాననీయ నవహారలతన్ గడియించుచాడ్పునన్.

చ. ఇనకరయుక్తి బంకజదళేక్షణపాణిసరోజమొప్పఁ జ
క్రినిభపయోధర ద్వితయరమ్య కరాంబురుహానుషక్తి న
య్యనకరి పెంపెసంగ ఘటియించెఁ గురుండు సమంత్రకంబుగా
మనమతికౌతుకం బెనయ మాంగలికాంక ముదుత్కరద్వయిన్.

క. అలఘుతరభేరికా కా, హళము రజపరిభృతి జయజయధ్వను లెసఁగన్
నలుగడ మెలఁగు బుధజనం, బులు సుముహూర్తంబటంచుఁ బొరిఁబొరిఁ దెల్పన్.

మ. వనజశ్రీముఖపాణిపాదములతో వర్ధిష్ణు సంపద్విలా
సినియై పొల్పగు నాత్మకన్య సుమనస్స్నేహానుకూల ప్రవ
ర్తనుగా భూతనయ ప్రవర్ధనునిగాఁ దానాత్మనూహించి సాం
పునన మ్మేటికి ధారవోసె సుగుణాంభోరాశి రాముండొగిన్.

చ. సదమలచిత్తభూ విజయశంఖమునన్బరదూల్చినట్టుల
మ్మదవతికంఠదేశమున మంగసూత్రము గట్టె వేడ్కన
త్రిదశవరేణ్యపౌత్రుఁ డురరీకృత పుణ్యపురంధ్రికావళీ
మృదులవివాహమంగళి పరిస్ఫుటగా నరమాతిలోలుఁడై.

మ. చకితైణేక్షణ చేనియౌదలను సేసల్ జల్లుచో భూమిభృ
న్మకుటోద్యన్మణిబింబసంభమునఁ గన్యారత్నమాత్మేశు మ
స్తకమెక్కన్గనుఁగొంటిరే యన జగత్సంస్తుత్య మయ్యీశు మ
స్తకమెక్కన్నశిరేఖ కొప్పునని కాంతల్పల్కిరత్యాదృతిన్.

ఉ. చెక్కునఁబోయ యంజలిపుటిన్ జిగిముత్తెఁపు సేసజల్ల ప
మ్యక్కురువంశవర్ధనుని యౌదలినాతఁడు నట్లనింపఁగ నా
చొక్కపు ముత్తెముల్ దెలిపె సుందరిపాణికచప్రదీప్తులన్
నెక్కొనిపద్మరాగ హరినీల మణిద్యుతి వైభవోన్నతిన్

ఉ. ఇంతియు నవ్విభుండు వెలయింపఁగ లాజచయంబుతో బుధా
క్రాంతవివాహవేది యభిరమ్యమనూక్తవిధిప్రయుక్తి శ్రు
త్యంతవచోభినందితుఁడు హవ్యవహుండు బ్రహృష్టచిత్తుఁడై
యంతటనవ్వధూవరుల కారతులెత్తె శిఖాపరంపరన్.

ఉ. వెండియునాహుతిక్రియల వేమరుఁదృప్తిఘటింపనమ్మహా
త్ముండు శిఖాపరంపర సముజ్వలుఁడౌతఁటి ధూమజాలమొం
డొండ రథాంగవర్తుల పయోధరపైఁ బ్రసరించెఁ దత్తనూ
దండమిషంబునం బొదలు దాడిమవల్లికి దోహదంబనన్.

మ. అనఘోత్తుంగమహీధరోద్ధర పితృవ్యాంకస్థలీవాసవా
సనవోఁబంధుర రత్నహారపటలీ సంసక్తినోగ్రావయో

జనమోహకైన్ గోమరాలటంచు బుధులెంచఁ బార్థసత్పుత్రుఁడౌ
య్యానఁ జేఁబూనినిజప్రియాంఘ్రి సనెకల్ హత్తించె హర్షంబునన్.

చ. తమతలపుల్ ఫలింప నలదలిపతులంత వసిష్ఠమౌనిలో
కమణి కులాంగనన్ గనక కన్నియ శేల్ గవమోడ్చి మ్రొక్కను
త్తమగుణధన్య పుణ్యవనితామణి నన్ గరుణింపుమంచు లో
కమునఁ బొగడ్తగాంచి చిరకాలము నైదువనై సుఖింపఁగన్.

సీ. కరముభక్తిహవాదిక క్రియాపరిదత్తచరుసార భుక్తనిర్జరగణంబు
నభినవస్త్రక్చందనాది యథాహసత్కృతి కల్మినానామునీశ్వరాళి
నిరుపమమణిగణాభరణాంబర ప్రభృత్యుపచార కలనసార్వోత్కరంబు
నభినందనీయమనోభీష్ట మృష్టాన్నసంతృప్తి బంధుప్రజాచయంబు
దనిపిసమ్మోదవశతఁ దత్తత్ప్రశస్త, దీపితాశీర్వచస్సార దీయమాన
సురమహీజసూన సమ్మిళశోభనాత్ము, తములు దాల్చిరి మాళిఁ దత్పతియు సతియు.

చ. అరుదుగ హేమరత్న రుచిరాంగద హారకిరీట మండలా
ద్యురుతరవస్తుజాలము గుణోదధికిన్ నలరాజరాజభూ
స్మరసమరూపశాలి కభిమన్యున కప్పను భీమదానవ
ద్విరదమృగేంద్రుఁడంత చదివించె సముంచిత కౌతుకంబునన్.

మ. జలజామిత్రుఁడు చంద్రికానవసుధాసారంబునం దిక్తటం
బుల నాలేపమొనర్చి స్వాన్వయ సముద్భూతాంచ దుర్వాహమం
గళకార్యంబునకై జనప్రజము వక్కాణింప నస్తాద్రిడా
సెలస త్తేజముతో విభాకరుఁడు దోచెం బూర్వ గోత్రంబునన్.

చ. చతురహముల్ వివాహమఘసంభ్రమ మీక్రియఁ జెల్లినన్ శత
క్రతుతనయాత్మజన్ముఁ డవుఁ గామినికబ్బలుఁ డబ్బురంబుగా
వితతనవీన రత్నరుచివిస్ఫురితో భరణాంశుకచ్చటల్
గుతుకముతో నొసంగె మదిలోఁ గలకోరిక లీరికెత్తఁగన్.

సీ. ఘనరత్నపుత్రికా కరగంధ తైలభాజన దీపికాప్రకాశంబు గాంచి
పుంజీకృతసువర్ణపంజరాంతరకీర జల్పితస్మరశాస్త్ర చర్చ జదివి

చీనాంబరవితాన చిహ్నితప్రతిమా విశేషైకబంధ వైచిత్రి మెఱసి
జగతిప్రశస్తనిస్తంద్ర సామ్రాణికాగరు ధూపపరిమళస్ఫురణ నెనసి
వరలు కాంచన కేళినివాసమున ల, తాంతసంతాన విరచిత హంసతూలి
కామృదులశయ్య నాతనూకామనీయ, కాభిరాముఁడు జెందె చిత్తాబ్జమలర.

సీ. కర్ణతాటంక సంకీర్ణవజ్రప్రభల్ మృదుహాసచంద్రికా శ్రీల నెనయ
కుచకుంభ హరినీల రుచిరహారద్యుతుల్ నెఱిగొప్పుకప్పువన్నియలఁ బెనఁగఁ
గరకంకణనిషక్త కురువింద రుచిబృంద మధరారుణచ్ఛాయ నాశ్రయింప
దురము గూరిన నవ్య దూర్వాంకురాంశువుల్ గాంచి గారుడరత్న కాంతిగడియ
లలితనృపసూతి సామ్రాజ్యలక్ష్మి వోలెఁ, జెలువ దోతేగవచ్చె నచ్చెలువపతికి
మున్న తనరాక నిజపదాంభోజఘటిత, రత్నకటకఝుణం ఝుణారవము దెలుప.

చ. వెలదులు దోడితేర నరవిందముఖీమణి వచ్చి లజ్జలో
నిరువుకొనంగ నంగజసమిద్ధశిలీముఖ పీడితాత్ముఁడై
నిలయము జొచ్చె యందు హరినీలపురామొగరంబు మాటునం
బొలి చెఁ బయోధరాంత రసముద్యదిరమ్మద మాలికాకృతిని.

క. లలనామణులొకరొకర. య్యేలనాగఁ దోడంగి వెనక్కేగిరి కార్యా
కలనాదంభంబున వా, త్మలనాటిన కౌతుకంబు తైవారంగన్.

శా. కేళీమందిరభిత్తికా విరచితాక్షీణాబ్జరాగస్ఫురీ
లాలావణ్యవిభూతి గాంచి యలబాలారత్న మాత్మాళికా
పాళీశంకఁ ద్రపానతాస్యయయి కన్పట్టె న్మనఃపంకజా
తాళీధాంగజశాతసాయక నికాయ ప్రేరణన్ సైపుదున్.

మ. పరిదూతార్థిజనాకనాకతటినీపాత్రీభవత్సైలేంద్ర భా
స్వరసుశ్లోక కవిపాకశాక దమనాంచద్వైభవామోద ని
ర్భరమిత్రప్రియ విలోకలోక భయకృత్ప్రత్యర్థి భూపాలకో
త్కరవేశ్యా సదభీక భీకవిత మర్త్యత్రాణదీక్షాచణా.

చతుర్విధ. శ్రీరమ్యకీర్తి ఖండన, శూరావరమదవిదార సుస్థిరకరుణా
శ్రీరామనామకథనా, చారానిరవద్యసుగుణ జాలాభరణా.

స్రగ్విణి. సురాపారకీర్తి వచోవ్యక్తిదూతా
హీరాజారణక్ష్మాసుహృజ్జాల శిక్షా
కరాళీ రమాపుత్రిక శ్రీస్వరూపా
స్థిరాభూరికారుణ్య దృక్పోషితోర్వీ.

గద్య—ఇతి శ్రీశైలభ్రమరీమల్లిఖార్జున కరుణాకటాక్ష దీక్షాలబ్ధ సరస
సాహితీధౌరేయ యాత్రియగోత్ర పవిత్ర మంగళగిరి నరస
యామాత్యపౌత్ర తిమ్మయామాత్యపుత్ర సుజనవిధేయ
ఆనంద నామధేయ ప్రణీతంబైన విజయనందన
విలాసంబను మహాప్రబంధంబు నందు
తృతీయాశ్వాసము.

సంపూర్ణము.

END OF
TITLE